ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

13-10-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 253, పేజీలు : 12 వెల : 6.50



ఆయిల్ కంపెనీలకు రూ. 22వేల కోట్ల ప్యాకేజీ

శాశ్వత అధ్యక్ష పదవికోసం జిన్‌పింగ్ కలలు 9లో


# విద్యుత్ కొరత రానివ్వం

● ఇంధన శాఖపై సిఎం జగన్ సమీక్ష ● రూ. 95 వేల కోట్ల పెట్టుబడులతో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు ● విశాఖ, కాకినాడ పోర్టుల వద్ద రూ. 20వేల కోట్లతో 'గ్రీన్' ఎనర్జీ ● విజయవాడ విటిపిఎస్ త్వరలో ప్రారంభం ● అప్పర్ సీలేరులో ప్రాజెక్టుల డిపిఆర్ పూర్తి



**విజయవాడ,అక్టోబరు 12,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్తుకు కొరత తలెత్తకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఇందుకు అనుగుణంగా బొగ్గు నిల్వలకు ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఆ దిశలో అధికారులకు ఆదేశాలు జారీ చేసామని తెలిపారు. విదేశీ బొగ్గు ధరలు మండిపోతున్న దృష్ట్యా దేశీయంగానే వీటిని సమకూర్చేకునేలా తగిన ప్రయత్నాలు అధికారులు చేయాలన్నారు. వేసవిలో విద్యుత్తు కోత సమస్య తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్తు పంపిణీ అత్యంత పారదర్శకంగా, నాణ్యంగా, రైతులకు మేలుచేసేదిగా ఉండే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు పెట్టెందుకు కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు. ఇప్పటికే రూ.20వేల కోట్లుకుపైగా వ్యయంతో ప్రాజెక్టులు పెట్టేందుకు కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు.

గ్రీన్ హైడ్రోజన్,గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు పెడతామని రెన్యూ కంపెనీ ప్రతిపాదనలు పంపిందన్నారు. విశాఖ పోర్టుల సమీపంలో ఈ ప్రాజెక్టల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. ఇంధన శాఖపై సిఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో ఉన్నత స్థాయి అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సమీక్షలో సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా తీసుకున్న నిర్ణయాల అమలు ప్రగతిని అధికారులు ఆయనకు వివరించారు. విద్యుత్ డిమాండ్, కొనుగోళ్లు, మార్కెట్లో అందుబాటులో ఉన్న విద్యుత్తు వాటి ధరలు తదితర అంశాలపై డేటా అనలిటిక్స్ ఎస్ఎల్‌డీసీలో ఏర్పాటు చేసామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. విద్యుత్తు కొనుగోలు ఖర్చు తగ్గించుకునేందుకు ఇది చాలా ఉపయోగపడుతుందని అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. కచ్చితమైన డిమాండ్‌ను తెలిపేందుకు ఆర్టిఫిషియల్ ఇంటిలి

≫2



బుధవారం తణుకులో అమరావతి అనుకూలవాదులు జరిపిన మహాప్రదర్శన దృశ్యం

# తణుకు ఉద్రిక్తం

## అమరావతి మహాపాదయాత్రకు అనూహ్య స్పందన

## మరోవైపు 3రాజధానులు ముద్దు అంటూ వైఎస్సార్సీ శ్రేణుల భారీ ఫ్లెక్సీలు

## అమరావతి అనుకూల, వ్యతిరేక నినాదాల హోరు

**తణుకు, అక్టోబరు 12, ప్రభాతవార్త:** రాజధాని రైతులు మహాపాదయాత్ర మొక్కవోని దీక్షతో సాగుతోంది.. అమరావతిని ఏకైక రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రైతులుచేపట్టిన మహాపాదయాత్ర బుదవారం 31వ రోజు తణుకు మండలం వేల్పూరు నుంచి ప్రారంభమైంది.. కాగా తణుకు నరేంద్ర కూడలికి చేరుకున్న పాదయాత్రకు స్థానికులు ఘనస్వాగతం పలికారు.. ఇదిలా ఉండా మరోవైపు వైఎస్సార్సీ నేతలు అమరావతి రైతుల పాదయాత్రను అడ్డుకునేందుకు విఫలయత్నంచేశారు. నరేంద్ర కూడలిలో

≫2

# జలదిగ్బంధంలో 'అనంత'

## వర్షాల నేపథ్యంలో తాత్కాలిక పునరావాస కేంద్రాలు

## కాలనీల్లోని ప్రజలందరూ పునరావాస కేంద్రాల్లోకి చేరుకోవాలి

## రానున్న రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం



**అనంతపురం, అక్టోబరు 12 ప్రభాతవార్త బ్యూరో:** జిల్లా కేంద్రం అయిన అనంతపురం వరద గుప్పిట్లో చిక్కుకుంది. అనంతపురం శివారు కాలనీల ప్రజలు జల దిగ్బంధంలో ఉండిపోయారు. నగరం నడిబొడ్డున ఉన్న మరువ వంక ఉదృతంగా ప్రవహిస్తోంది. మరువ వంక నిలువునా ఆక్రమనణలకి గురవటంతో వంక నీరు సరీగా వెళ్లకకు వంకకు అటు ఇటు ఉన్న రుద్రం పేట, చంద్రబాబు కొట్టాలు, రజకనగర్, 5, 6 వ రోడ్డు, రాజీవ్ కాలనీ తదితర కాలనీలు వరద గుప్పిట్లో చిక్కుకున్నాయి. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి సహాయక చర్యలు చేపట్టేందుకు ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు శ్రీకారం చుట్టారు. కాగా.. భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో తాత్కాలిక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, కాలనీలోని ప్రజలందరూ పునరావాస కేంద్రాలలోకి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి హెచ్చరిక చేశారు. బుధవారం ఉదయం అనంతపురం రూరల్ మండలం, కక్కలపల్లి కాలనీ గ్రామ పంచాయితీలోని ఆదర్శనగర్, అనంతపురంపట్టణం, 47వ డివిజన్, రంగస్వామినగర్‌లో జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు నీట మునిగిన ప్రాంతాలను, చేపడుతున్న సహాయక చర్యలను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్యలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో ఇటీవల వర్షాలు భాగా కురిసిన నేపథ్యంలో ప్రత్యేకించి వంక ఆనుకుని ఉన్న కాలనీకి వర్షపు నీరుచేరి ఇళ్లల్లో ఐదు అడుగులపైకి నీరు చేరడం జరిగిందన్నారు. నిన్నటి అర్ధరాత్రి ఒంటిగంట నుంచి పోలీసు, అగ్నిమాపక సిబ్బంది సహాయక బృందాలు, స్థానిక పంచాయితీ, రెవెన్యూ బృందాలు అందరూ కలిసి ముందుగా కాలనీలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడం జరిగిందన్నారు.

జాకీర్ కొట్టాల, ఆదర్శ కాలనీ రూరల్, పట్టణ ప్రాంతాల్లో కాలువ నీరు ఇళ్లల్లోకి రావడం జరిగిందన్నారు. రానున్న రెండు, మూడు రోజుల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి సంబంధిత అధికారుల ద్వారా పాఠశాలల్లో, ఉన్నత పాఠశాలల్లో, ఫంక్షన్ హాళ్లలో తాత్కాలిక పురావాస కేంద్రాలలోకి చేరుకోవాలన్నారు. అక్కడ వారికి భోజన వసతి, బస చేసేందుకు వసతి ఏర్పాట్లు అన్నింటినీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ మండల జడ్పిటిసి చంద్రకుమార్; ఎంపిపి వరలక్ష్మి, స్థానిక సర్పంచు తేజశ్విని, ఆర్డిఓ మధుసూధన్, మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి, తహశీల్దారు శ్రీధర్‌మూర్తి, ఫైర్, పోలీస్, రెవెన్యూ అధికారులు, ఎన్డీఆర్ ఎఫ్ బృందాలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**వర్షంలోనే కొనసాగిన పరిటాల సునీత, శ్రీరామ్‌ల పరామర్శ**

ఇష్టానుసారంగా వంకలు ఆక్రమించడం..వాటిపై ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడం వల్లనే అనంతపురం రూరల్ పరిధిలోని పలు కాలనీలు నీట మునిగాయని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రుద్రంపేట వంక పొంగిపొర్లడంతో రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని సుందరయ్య

≫2



# వికేంద్రీకరణతోనే ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధి

## న్యాయపరమైన చిక్కులు తొలగిన వెంటనే విశాఖ నుంచి పాలన

## అమరావతి రైతుల అభివృద్ధిని కోరుకుంటున్నాం

## విశాఖ గర్జనకు మా పూర్తి మద్దతు

## ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్సీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి

**విశాఖపట్నం, అక్టోబరు 12, ప్రభాతవార్త:** వికేంద్రీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందని ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టిటిడి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్పష్టంచేశారు. వికేంద్రీకరణపై న్యాయపరమైన చిక్కులు తొలిగిన తక్షణం విశాఖ నుంచి పరిపాలనను ప్రారంభిస్తామని ఆయన వివరించారు. బుధవారం సాయంత్రం ప్రభుత్వ అతిథి గృహంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు. విశాఖపట్నం, కర్నూల్‌తో పాటు అమరావతిని కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెస్తామని పేర్కొన్నారు. విశాఖ రాజధానిగా ఉండకూడదని, ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందకూడదన్న ఉద్దేశంతో ఈ ప్రాంతానికి దండయాత్రగా వస్తున్న రైతులకు శాంతియుత నిరసన తెలియజేయాలని ఈ ప్రాంత వాసులకు సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. అమరావతి శాసన రాజధానిగా వుంటుందని ఆ ప్రాంతాన్ని కూడా పూర్తిగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. వికేంద్రీకరణకుమద్దతుగా నాన్‌పొలిటికల్ జెఎసిచేపడుతున్న కార్యక్రమాలకు తాము మద్దతు తెలియజేస్తు

≫2








## ఎమ్మెల్సీ అనంతబాబుకు

# హైకోర్టులో చుక్కెదురు

**విజయవాడ,అక్టోబరు 12, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి శాసనమండలి సభ్యుడు అనంతబాబుకు బుధవారం హైకోర్టులో చుక్కెదురైంది.తన వ్యక్తిగత డ్రైవరుగా పని చేసిన సుబ్రహ్మణం హత్యలో అనంతబాబు కీలక నిందితునిగా ఉన్నారు.ప్రస్తుతం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఆయన తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ హైకోర్టును ఆశ్రయించారు.అనంతబాబు అభ్యర్ధనను ఏపీ హైకోర్టు తిరస్కరించింది.తన కేసులో పోలీసులు నిబంధనలను అనుసరించి నిర్ణీత వ్యవధిలోగా చార్జిషీట్ పిటిషన్ వేయలేదని అనంతబాబు న్యాయవాది ద్వారా వాదించారు. పోలీసులు ఈ కేసులో అనంతబాబుపై చార్జిషీటు దాఖలను తగిన సమయంలోనే సమర్పించామని,అయితే సాంకేతిక కారణాలతో చార్జీషీటు తిప్పి పంపారని న్యాయస్ధానానికి వివరించారు.ఇరు పక్షాల వాదనలు విన్న తరువాత హైకోర్టు అనంతబాబు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

## ఉత్తరాంధ్రకు 'బాబు'

# చేసిందేమీ లేదు..

## విశాఖ ఉద్యమానికి అడ్డుపడొద్దు: మంత్రి గుడివాడ అమర్నాథ్

**విశాఖపట్నం(అల్లిపురం), అక్టోబరు 12, ప్రభాత వార్త:** ఉత్తరాంధ్ర ప్రాంతప్రజలు బాబుకు ఉపయోగపడ్డారు తప్ప, ఈ ప్రాంత ప్రజలకు చంద్రబాబు నాయుడు చేసిందేమీ లేదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శించారు. స్థానిక సర్క్యూట్ హౌస్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలు విశాఖను రాజధానిగా కోరుకోవడం లేదని పచ్చపార్టీ నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఎంత బాధ వచ్చినా బయటకు చెప్పుకోరని తమకు ఫలానాదికావలని కూడా కోరుకోరని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇక్కడ ప్రజల దుస్థితిని గమనించి ఉత్తరాంధ్ర అభివృద్ధికి బాటలు వేయడానికి విశాక పరిపాలన రాజధానిగా చేస్తున్నారని ఆయన అన్నారు. 14ఏళ్లపాటు ముఖ్యమంత్రి గా పనిచేసిన చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర అభివృద్ధి మీద ఎప్పుడైనా దృష్టి సారించరా విద్యార్థులు ఉద్యోగాలు, మహిళలు తదితర వర్గాలు ఉద్యమస్ఫూర్తితో విశాఖ గర్జనకు మద్దతు తెలుపుతూ ఉంటే దాన్ని చూసి భయపడి ఉద్యమాన్ని పక్కదోవ పట్టించేందుకు చంద్రబాబునాయుడు తన అనుకూల మీడియాతో అబద్ధపు వార్తలు వండి వడ్డిస్తున్నారని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. ఆయన దినప్రతిక ప్రస్థానం విశాఖ నుంచి ప్రారంభమైందని అదే పత్రిక ఇప్పుడు విశాఖ అభివృద్ధి పై విషం కక్కుతోందని ఆయన అన్నారు. దీనితో పాటు మరికొన్ని పత్రికలు కూడా ఉత్తరాంధ్ర ప్రగతికి మోకాలడ్డుతున్నాయని, దయచేసి ఈ పత్రికకులు ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలను దెబ్బ తీయవద్దని అమర్నాథ్ చేతులు జోడించి అభ్యర్థించారు. 14ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్ర బాబు ఉత్తరాంధ్రకు ఏం చేశారో చెప్పట్లేదు కానీ అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలలో ఏంచేశారని మమ్మల్ని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని అమర్‌నాథ్ అన్నారు. గడిచిన ఎన్నికల్లో విశాఖ ప్రజలు టిడిపికి మద్దతు తెలిపారని, ఆవిశ్వాసం కూడా లేకుండా ఆప్రాంత ప్రజల ఆకాంక్షలు దెబ్బ తీసేవిధంగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. దయ చేసి ఉత్తరాంధ్ర ప్రజల సెంటిమెంట్లను హేళన చేయొద్దని చంద్రబాబుకి మంత్రి అమర్నాథ్ హితవు పలికారు. విశాఖ రాజధానిగా చేసే అంశంపై మా వాదనలు వినిపిస్తున్నాం మీ వాదనలు కూడా వినిడానికిసిద్ధంగా ఉన్నామని అమర్నాథ్ అన్నారు.





బుధవారం సీఎం జగన్‌తో భేటీ అయిన యుఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్

## సిఎం జగన్‌తో యుఎస్ కాన్సుల్ జనరల్ భేటీ

**విజయవాడ,అక్టోబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** యుఎస్ కాన్సుల్ జనరల్(హైదరాబాద్)గా ఇటీవల బాధ్యతలను చేపట్టిన జెన్నిఫర్‌లార్సన్ బుధవారం రాష్ట్రంలో పర్యటించారు.ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఆయన కార్యాలయంలో జెన్నిఫర్‌లార్సన్ కలుసుకున్నారు.ఏపీలో అమెరికన్ కార్నర్ పనితీరు బాపుందని ముఖ్యమంత్రి జగన్‌తో జెన్నిఫర్‌లార్సన్ వ్యాఖ్యానించారు.కొత్త రాష్ట్రమైనా ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కోవిడ్ మేనేజ్‌మెంట్ బాగా చేశారని ముఖ్యమంత్రి జగన్‌ను అభినందించారు. జిడిపి గ్రోత్‌రేట్‌లో నెంబర్‌వన్‌గా ఏపి నిలవడం హర్షణీయం అన్నారు. విద్య, వైద్య, వ్యవసాయరంగాలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని సిఎం జగన్ జెన్నిఫర్‌కు తెలిపారు.పెట్టుబడులకు ఏపీని వేదికగా వాడుకోవాలని సీఎం జగన్ జెన్నిఫర్‌కు తెలిపారు.

# విద్యుత్ కొరత రానివ్వం

≫ జెన్కో విధానాన్ని ఉపయోగించుకుంటున్నామని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.గతంలో ఎంపిడిఈ 4 నుంచి 5శాతం అంటే ఇప్పుడు రెండు శాతానికి తగ్గిందన్నారు.సీఎం జగన్ ఆదేశాల మేరకు ట్రాన్స్‌ఫార్మర్ పాడైన 24గంటల్లోపే ట్రాన్స్‌ఫార్మర్ పెడుతున్నామన్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.గడిచిన 90 రోజుల్లో 99.5శాతం ట్రాన్స్‌ఫార్మర్లను 24గంటల్లోపు రీప్లేస్ చేసామని అధికారు తెలిపారు.అధికారులు అందించిన వివరాలతో సంతృప్తిని వ్యక్తం చేసిన సిఎం జగన్ ఇది నూటికి నూరుశాతం జరగాలన్నారు.సులియారీ,మహానది కోల్‌బాక్స్ నుంచి పూర్తి స్థాయిలో ప్రయోజనాలను పొందే దిశలో ఆలోచనలు చేయాలన్నారు.వ్యవసాయరంగంలో పంపు సెట్లకు మీటర్లను పెట్టుకునేందుకు ఇప్పటికే 16,63,705 మంది రైతులు అంగీకరించారని అధికారులు సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నందున వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. రైతులకు మీటర్లపై అధికారులు నిరంతర అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సిఎం జగన్ వ్యాఖ్యానించారు,దీని వలన కలుగుతున్న ప్రయోజనాలపై ఎప్పటికప్పుడు రైతులకు వివరాలను అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. రైతులకు ఒక్క పైసా కూడా ఖర్చు కాకుండా విద్యుత్ పంపిణీ సంస్థలే మీటర్లను బిగిస్తాయన్నారు. వినియోగించుకున్న విద్యుత్తుకు అయ్యే ఖర్చును కూడా నేరుగా రైతుల ఖాతాల్లోకే పంపుతారన్నారు, దీని వల్ల విద్యుత్ సంస్థలు జవాబుదారీతనంతో వ్యవహరించడానికి వీలు చిక్కుతుందన్నారు. రాష్ట్రంలో జగనన్న కాలనీలు పూర్తయ్యే లోపుగానే విద్యుత్, మంచినీరు,డ్రైనేజ్ సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రాజెక్టులకు భూములు ఇచ్చిన వారికి,అసైన్డ్ భూములున్న వారికి కూడా ఏడాదికి ఎకరానికి రూ.30వేలు ప్రయోజనం కల్పించాలన్నారు. ప్రతి రెండేళ్లకు ఒక పర్యాయం 5శాతం పెంచి రైతులకు ప్రయోజనం కల్పిస్తామన్నారు. ఎన్టీపీసీ నుంచి కూడా గ్రీన్ ప్రాజెక్టు ఏర్పాట్లకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. విశాఖ ఫూడిమడక సమీపంలో గ్రీన్ హైడ్రోజన్, ఇ-మెథనాల్, గ్రీన్ అమ్మోనియా, ఆఫ్‌షోర్ విండ్ పవర్, హైడ్రోజన్ ఆధారిత విద్యుత్కేంద్రాలపై రూ.95వేల కోట్లు పెట్టుబడులు పెడతామన్న ప్రతిపాదనలు వచ్చాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.పోలవరం విద్యుత్తు ప్రాజెక్టుకు సంబంధించి సీఎం జగన్ అధికారులు పురోగతి నివేదికలు ఇచ్చారు. పవర్ హౌస్‌లో కాంక్రీటు పనులు ముందుకు సాగుతున్నాయన్నారు. అప్పర్ సీలేరులో 1350 మెగా వాట్ల ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్ పూర్తయ్యిందన్నారు.ఈ సమావేశంలో ఇంధనశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ,ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్,ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎస్ రావత్,ఏపీ జెన్‌కో ఎండీ బి,శ్రీధర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



బుధవారం గవర్నర్ హరిచందన్‌తో భేటీ అయిన యుఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్

## గవర్నర్‌తో భేటీ అయిన యుఎస్ కాన్సుల్ జనరల్

**విజయవాడ,అక్టోబరు 12,ప్రభాతవార్త ప్రతినిధి:** అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ బుధవారం గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్‌తో భేటీ అయ్యారు. విజయవాడ రాజభవన్‌కు చేరుకున్న కాన్సులేట్ జనరల్ బృందానికి గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా స్వాగతం పలికారు. రాజ్ భవన్ దర్బార్ హాలులో దాదాపు అరగంటకు పైగా ఈ మర్యాద పూర్వక భేటీ జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ హరిచందన్ ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకతలు,రాష్ట్ర సాంఘిక,సామాజిక,రాజకీయ పరిస్థితులను వివరించారు. పర్యాటక రంగ పరంగా ఆంధ్రప్రదేశ్ పలు ఆకర్షణీయ ప్రదేశాలకు వేదికగా ఉందని, వాటిని సందర్శించాలని సూచించారు. అమరావతిలోని ఉండవల్లి గుహలను వివిధ దేవాలయాలను గవర్నర్ ప్రత్యేకంగా ప్రస్తావిం చారు. నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి గురించి వివరించారు. భారతీయ విద్యార్థులు, యువత విద్యార్జన,ఉద్యోగ,వ్యాపార అవకాశాల కోసం అమెరికా వీసాల జారీ ప్రక్రియను సరళతరం చేసిందని ఈ సందర్భంగా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ గవర్నర్‌కు తెలిపారు. వీరి భేటీ నేపథ్యంలో అమెరికాను సందర్శంచాల్సిందిగా జెన్నిఫర్ గవర్నర్‌ను ఆహ్వానించారు.

# స్వచ్ఛాంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

### స్వచ్ఛ నగరాల కోసం అధికారులు అంకిత భావంతో పనిచేయాలి: మంత్రి ఆదిమూలపు



**అమరావతి, అక్టోబర్ 12, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దటమే లక్ష్యంగా మనందరం పనిచేయాలని, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్వచ్ఛ నగరాల అభ్యున్నతిలో మన రాష్ట్రం మరింత ఖ్యాతి గడించేలా అధికారయంత్రాంగం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.. పురపాలక మరియు పట్టణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వ్యర్థాల నిర్వహణ-జాతీయ హరిత ట్రిబ్యునల్ దిశలపై రాష్ట్రంలోని అన్ని నగరపాలక సంస్థల కమిషన్లు, ఉన్నతాధికారులతో క్షేత్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి సురేష్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్)' కార్యక్రమం ప్రారంభించిన్నప్పటి నుంచి పురపాలక శాఖ వ్యర్థాల నిర్వహణతో కొత్త సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా లోకల్ బాడీలను ఏర్పాటు చేసి 2,253 చెత్త సేకరణ వాహనాలతో తడి,పొడి చెత్తను నిత్యం సేకరించటం జరుగుతుందన్నారు.. ప్రతి ఇంటికీ తడి, పొడి చెత్తను నిపేందుకు బుట్టలను పంపిణీ చేసి వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాన్ని తీసుకురాగలిగామ న్నారు.. డోర్ టు డోర్ చెత్త సేకరణలో నూరుశాతం లక్ష్యాలను చేరుకోవటం జరిగిందన్నారు.. తడి,పొడి చెత్తను వేరుచేయటంలో సఫలీకృతం కాగలిగామన్నారు.. వ్యర్థాలనిర్వహణలో జాతీయస్థాయిలో ఎపికి ప్రత్యేక గుర్తంపు తీసుకొచ్చిన ఘనత ఎపి పురపాలక శాఖ దక్కించుకుందన్నారు.. నగరాలు, పట్టణాల్లో పారి శుధ్య నిర్వహణపై ఎప్పటికపుడు దృశ్య మాద్యమాల ద్వారా పర్యవేక్షణ జరుగుతోందన్నారు.. వాహనం చెత్త సేకరించినతదుపరి అది డంపింగ్ యార్డుకు చేరువరకు జిపిఎస్‌ద్వారా క్షేత్రస్థాయి పర్యవేక్షణద్వారా స్వచ్ఛ లక్ష్యాన్ని సాధించగలుగు తున్నామన్నారు. జాతీయస్థాయిలో రాష్ట్రానికి గుర్తింపు దక్కేలా అధికారులు మరింత కృషి చేయాలన్నారు.

# తణుకు ఉద్రిక్తం

≫ రైతుల పాదయాత్రకు వ్యతిరేకంగా 3 రాజధానుల పేరుతో భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అంతటితో ఆగకుండా సభ ఏర్పాటు చేసి నిరసన తెలుపుతూ గాల్లోకి నల్లబెల్లూరు ఎగురవేశారు. అమరావతి వద్దు.. 3 రాజధానులు ముద్దు. జైజగన్ అంటూ వైఎస్సార్సీ శ్రేణులు రోడ్డుకు ఒకవైపు నిల్చొని నినాదాలు చేశారు.

అంతేకాకుండా అమరావతి రైతులను రెచ్చగొట్టేలా కొందరు మహిళలు నిదానాలు చేశారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది.. పోలీసులు రక్షణ వలయంగా ఏర్పడి రోప్ సాయంతో వైకాపా శ్రేణులను నిలువరించారు.. నిరసనల మధ్య రైతుల పాదయాత్ర ఉండ్రాజవరం వైపు సాగింది.. పాదయాత్రకు సంఘీ భావంగా వివిధ గ్రామాల నుంచి పెద్దఎత్తున రైతులు , ప్రజలు తరలిరాటంతో తణుకు పట్టణం ఒకింత జనసంద్రంగా మారింది.. దీంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఒక దశలో అమరావతి మద్దతుదారులను పోలీసులు అడుకున్నారు.. పోలీసులు, మద్దతుదారులకు మధ్య స్వల్ప తోపులాట చోటు చేసుకుంది..

ఇదిలా ఉండగా అమరావతి రైతుల మహాపాదయాత్ర టిడిపి, జనసేన, వామపక్షాలు, బిజెపి,కులసంఘాలు, రైతు సంఘాలు, వ్యాపారులు, ఉద్యోగుల నినాదాలతో సాగింది.. మండపాక గ్రామం మీదుగా నడిచి పైడిపర్రులో మధ్యాహ్నం భోజన విరామం తీసుకున్నారు.. అనంతరం తణుకు పట్టణంలో ప్రవేశించగానే అమరావతి రైతులకు అపూర్వ స్వాగతం లభించింది. భారీ అలంకరణలతో ర్యాలీలో మహిళలు నినాదాలతో హోరెత్తించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా పలువురు రైతుల మహాపాదయాత్రకు సంఘీభావం తెలిపారు. తణుకు మాజీ ఎమ్మెల్యే ఆర్మీల రాధాకృష్ణ మాట్లాడుతూ, ప్రస్తుతం ఈ పాదయాత్రకు ఎన్నో రకాల అవాంతరాలు కల్పించాలని అధికార పార్టీ నాయకులు ఎన్నో రకాల కుటిల ప్రయత్నాలు చేశారని అన్నారు.. ప్రజాభిమానం ముందు వన్నీ చిన్నబోయాయని అన్నారు. పాదయాత్ర చేసుకోవటానికి కోర్టు అనుమతించినా వ్యవస్థలపై గౌరవం లేని అధికార పార్టీకి అవేవీ పట్టవని, అందుకే పార్టీ శ్రేణులు మాత్రమే పాల్గొని గోబ్యాక్ అంటే నినాదాలు చేస్తున్నారని అన్నారు.

వారి వెనుక ప్రజలు లేరనే విషయం నిరసనలో పాల్గొన్నవారిని చూస్తే అర్థమవుతోందన్నారు. ఒక పక్క వైకాపా శ్రేణులు, గోబ్యాక్ అంటూ నినాదాలతో నల్లబెలూన్లతో అమరావతి పాదయాత్ర చేస్తున్న మహిళలకు నిరసన తెలుపుతూ నిలబడగా, వారి నినాదాలు ఏ మాత్రం పట్టించుకోకుండా అమరావతి మహా పాదయాత్ర మహిళలు జై అమరావతి అంటూ దగ్గరగా నినాదాలు చేయటంతో నరేంద్ర సెంటర్ ప్రాంగణం కేకలతో మార్మోగి పోయింది.. ఆరుమిల్లి వర్గీయులు జై అరుమిల్లి అని నినాదాలు చేస్తుంటే మాజీ ఎమ్మెలేయ రాధాకృష్ణ వారితో మాట్లాడుతూ, ప్రస్తుతం మనం విజయ యాత్ర చేసుకోవటం లేదని, అమరావతి మహిళలు ఎంతో బాధతోచేస్తున్న యాత్ర ఇది అన్నారు. మన విజయోత్సవాలు చేసుకునే రోజులు ముందున్నాయని అన్నారు. పాదయాత్రకు అడుగడుగునా నీరాజనాలతో ఆదరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు అని అన్నారు. పాదయాత్రలో తెదేపా నేతలు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, కెఎస్ జవహర్, నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరగుపల్లి శేషారావు తదితరులు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

13-10-2022 గురువారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
చవితి రా.02-04; కృత్తిక సా.06-56
వర్జ్యం ఉ.06-18 ల 07-59
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

### వార్తాఫలం

**మేషం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**వృషభం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ధన లాభ సూచనలున్నాయి.

**కర్కాటకం:** చిరు వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. ప్రయాణ సూచన.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయం అమలు. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

**కన్య:** ధార్మిక చింతన అలవడుతుంది. ప్రారంభించిన పనులు వాయిదా పడతాయి.

**తుల:** ధర్మ రక్షణకై పాటుపడతారు. దేశాంతర ప్రయాణం చేస్తారు. గృహ ప్రాప్తి.

**వృశ్చికం:** వృత్తి వ్యాపారస్తులకు సామాన్యం. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**ధనుస్సు:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మకరం:** విద్యార్థులకు విదేశీ ప్రయాణ సూచనలున్నాయి. పనివత్తిడి అధికం.

**కుంభం:** వృథా ఖర్చులను నియంత్రిస్తారు. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**మీనం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:12/10/22

DAY - SINGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 883994
2nd Prize Rs.7000/- 39609
3rd Prize Rs.3500/-
05600 07406 10395 37649 52587
63822 91517 91694 94308 96345
4th Prize Rs.200/-
0482 0584 1825 1896 2718 4777 5463
6089 7678 9954
5th Prize Rs.100/-
0783 2414 5017 6205 6238 6443 6552
7525 7777 9450
6th Prize Rs.50/-
0110 1731 3520 4717 5865 7608 8873
0393 1783 3680 4750 5885 7709 9170
0485 1991 3793 4757 6053 7744 9207
0524 2191 3799 4859 6116 7798 9239
0550 2308 3812 4946 6356 7822 9529
0663 2380 3873 5027 6438 7930 9634
0700 2466 3970 5106 6597 7962 9644
0714 2648 3973 5136 6630 8206 9657
0917 2687 4070 5213 6640 8249 9770
1000 2729 4228 5247 6944 8254 9917
1102 2739 4280 5250 7018 8395
1155 3128 4309 5510 7180 8398
1323 3143 4322 5740 7309 8496
1334 3237 4498 5762 7441 8663
1542 3397 4636 5814 7467 8822

DAY - KUIL SERIES Dr No:156
1st Prize Rs.100000/- 327325
2nd Prize Rs.7000/- 27243
3rd Prize Rs.3500/-
21595 21744 24361 37808 53486
56733 61277 67480 68339 85635
4th Prize Rs.200/-
0262 0835 1043 2427 4002 4837 5673
6689 7339 8890
5th Prize Rs.100/-
1445 1553 2690 2878 3391 6779 8261
8475 9321 9895
6th Prize Rs.50/-
0100 2561 3747 5209 6978 8169 9309
0960 2697 3751 5300 7104 8294 9318
1003 3104 3780 5402 7132 8341 9444
1205 3113 3936 5476 7292 8450 9489
1251 3122 4208 5480 7302 8477 9659
1369 3130 4213 5651 7470 8606 9713
1429 3169 4276 5759 7510 8621 9762
1596 3182 4573 6168 7606 8635 9801
2021 3256 4594 6305 7643 8704 9848
2253 3287 4683 6520 7654 8832 9872
2419 3356 4756 6578 7712 8842
2420 3440 4915 6627 7747 8996
2456 3455 4975 6812 7856 9052
2473 3587 5039 6903 7931 9084
2537 3680 5144 6943 8083 9197

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:12/10/22

DAY - ROSA SERIES Dr No:156
1st Prize Rs.100000/- 732988
2nd Prize Rs.7000/- 53907
3rd Prize Rs.3500/-
00930 07189 21021 22602 31938
36046 39442 41396 65263 67399
4th Prize Rs.200/-
0310 1574 2267 2460 4338 5030 5878
6014 7685 8514
5th Prize Rs.100/-
0389 0878 5628 6030 7331 7334 8376
8700 8836 9801
6th Prize Rs.50/-
0358 1425 2880 4939 6131 7300 8823
0414 1494 2958 4972 6187 7309 9115
0424 1515 3249 4984 6257 7318 9138
0427 1561 3455 5072 6274 7320 9499
0553 1665 3486 5119 6307 7426 9686
0605 1791 3494 5235 6466 7523 9699
0722 1827 3521 5399 6684 7593 9707
0808 2046 3559 5417 6701 7890 9765
0849 2055 3815 5495 6762 7937 9767
0906 2114 3872 5513 6818 7953 9969
0914 2402 3896 5618 6856 8001
0982 2406 3918 5756 6914 8035
1032 2437 4358 6045 6998 8261
1190 2676 4517 6075 7009 8471
1206 2740 4638 6130 7025 8556

DAY - DEER SERIES Dr No:156
1st Prize Rs.100000/- 615187
2nd Prize Rs.7000/- 77668
3rd Prize Rs.3500/-
01515 05799 21538 22859 28298
29414 31729 33818 54902 84340
4th Prize Rs.200/-
1827 2382 2535 2608 2668 3050 5487
6904 8977 9163
5th Prize Rs.100/-
1765 2700 3623 3821 5744 6249 6999
7607 8008 9866
6th Prize Rs.50/-
0096 1668 2903 4222 5492 7255 8628
0256 1748 2974 4316 5588 7275 8686
0299 1810 3018 4382 5613 7406 8904
0351 1887 3112 4418 5668 7544 8998
0377 1927 3116 4567 5809 7606 9190
0414 2015 3155 4575 6158 7667 9212
0422 2032 3219 4637 6222 7710 9555
0736 2281 3289 4718 6376 7727 9600
0777 2499 3373 4964 6432 7728 9769
0909 2569 3417 5145 6469 7870 9860
0980 2642 3579 5172 6561 7904
1119 2685 3605 5199 6856 8014
1164 2767 3921 5230 7000 8213
1274 2780 3985 5422 7134 8257
1327 2890 4005 5474 7248 8360

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:12/10/22

DAY - THANGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 186249
2nd Prize Rs.7000/- 87441
3rd Prize Rs.3500/-
02084 09960 34268 48181 48586
53009 63188 77214 87326 91272
4th Prize Rs.200/-
2400 3392 3652 5377 5522 6369 7218
7580 8352 8447
5th Prize Rs.100/-
1446 2826 2878 5305 6274 6896 7292
8578 9036 9262
6th Prize Rs.50/-
0242 1506 2527 4499 5668 7380 8379
0267 1638 2679 4559 5673 7458 8796
0268 1731 2777 4592 5687 7515 8960
0341 1772 2873 4652 5711 7717 9043
0713 1895 3221 4816 6228 7747 9082
0803 1936 3400 4859 6340 7870 9329
0841 1943 3472 4883 6371 7925 9470
0852 1973 3481 4975 6384 7975 9635
0883 2035 3556 5025 6708 8040 9719
0948 2069 3609 5150 6822 8056 9825
1041 2079 3681 5225 6901 8104
1051 2203 4077 5355 7000 8122
1090 2375 4081 5562 7018 8154
1254 2388 4296 5647 7161 8182
1268 2476 4470 5650 7217 8370

DAY - VAIRAM SERIES Dr No:15
1st Prize Rs.50000/- 465316
2nd Prize Rs.7000/- 83600
3rd Prize Rs.3500/-
14609 17161 23023 24726 26953
53544 62254 67285 72216 94270
4th Prize Rs.200/-
1798 2022 4060 4268 4426 4897 5667
6793 8116 8162
5th Prize Rs.100/-
0230 1889 3699 3714 3984 4252 4476
5488 7815 7995
6th Prize Rs.50/-
0169 2007 3251 5579 6950 8660 9391
0195 2028 3254 5602 6988 8662 9413
0327 2106 3352 5750 7086 8672 9453
0413 2161 3663 5874 7102 8915 9461
0730 2294 3766 5938 7226 8916 9623
0735 2304 3788 5953 7402 8974 9726
0742 2498 3808 5983 7494 9029 9797
0827 2822 4208 6573 7526 9123 9807
1051 2864 4421 6581 7529 9184 9858
1184 2926 4568 6644 7713 9230 9966
1298 2986 4577 6716 7820 9232
1392 3022 5231 6739 7871 9301
1450 3051 5357 6751 8159 9331
1882 3076 5430 6810 8429 9337
1953 3179 5506 6900 8601 9343

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:12/10/22

DAY - NALLANERAM SERIES Dr No:156
1st Prize Rs.50000/- 842213
2nd Prize Rs.7000/- 55909
3rd Prize Rs.3500/-
03875 06801 12862 20912 27321
29404 67808 89296 94930 95495
4th Prize Rs.200/-
0178 0193 1462 4281 5318 5703 6487
7245 7271 7443
5th Prize Rs.100/-
0676 0722 0826 4182 6053 6491 7661
8442 9051 9753
6th Prize Rs.50/-
0000 2040 3421 4636 6709 8034 9505
0111 2132 3546 4778 7013 8108 9645
0277 2181 3563 5133 7077 8180 9654
0479 2182 3564 5344 7273 8181 9666
0510 2220 3656 5354 7337 8331 9691
0543 2260 3763 5391 7461 8391 9694
0894 2417 3783 5748 7463 8434 9708
0927 2444 3792 5898 7505 8898 9731
0955 2608 3931 6035 7557 8946 9783
0992 2707 4021 6099 7748 8976 9865
1065 2874 4255 6348 7905 9035
1100 3092 4283 6368 7909 9313
1459 3099 4405 6389 7922 9406
1559 3166 4418 6393 7947 9419
1736 3408 4509 6433 7988 9457

DAY - MANI SERIES Dr No:15
1st Prize Rs.50000/- 528520
2nd Prize Rs.7000/- 41711
3rd Prize Rs.3500/-
13879 18443 23949 28317 41109
47790 53113 76627 87862 97223
4th Prize Rs.200/-
0128 0896 2533 5345 5828 5932 7487
7884 8574 9761
5th Prize Rs.100/-
0664 3338 4385 5215 5306 5926 7595
8196 8368 8397
6th Prize Rs.50/-
0026 1166 3230 4985 6388 7941 8910
0056 1458 3339 5010 6452 7978 9319
0076 1548 3374 5126 6613 8025 9427
0114 1573 3405 5154 6772 8027 9527
0225 1576 3453 5159 7005 8056 9572
0430 1679 3502 5160 7007 8101 9599
0447 1749 3547 5485 7363 8149 9868
0475 1881 3808 5720 7592 8163 9965
0498 2028 3976 5827 7706 8188 9975
0583 2499 4044 5839 7766 8382 9989
0599 2514 4092 5988 7786 8504
0932 2522 4686 6002 7846 8589
0986 2739 4847 6105 7847 8667
1073 2748 4916 6123 7849 8790
1145 2940 4959 6321 7866 8804

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:12/10/22

DAY - KUMARAN SERIES Dr No:156
1st Prize Rs.50000/- 174931
2nd Prize Rs.7000/- 85845
3rd Prize Rs.3500/-
05164 09856 10324 30300 36890
46993 55257 65552 66468 79564
4th Prize Rs.200/-
0770 3888 4790 5987 7448 8356 8584
8724 9310 9937
5th Prize Rs.100/-
2532 3370 3455 5635 7751 8300 8433
8729 9022 9568
6th Prize Rs.50/-
0274 1309 2564 4570 6127 7730 8883
0389 1332 2610 4784 6267 7736 8981
0512 1373 2927 4932 6427 7876 9008
0540 1396 2964 5055 6533 7981 9214
0629 1545 3007 5068 6534 8260 9246
0650 1784 3017 5087 6559 8311 9728
0827 1859 3171 5203 7103 8379 9767
0852 2052 3348 5243 7250 8458 9813
0862 2094 3392 5416 7452 8608 9830
0906 2259 3652 5601 7473 8618 9910
0977 2290 3833 5671 7486 8712
0998 2297 3981 5748 7509 8741
1026 2388 4084 5908 7614 8794
1051 2454 4332 5984 7618 8802
1177 2555 4473 6104 7678 8858

DAY - VISHNU SERIES Dr No:156
1st Prize Rs.50000/- 943646
2nd Prize Rs.7000/- 54263
3rd Prize Rs.3500/-
05176 22076 27113 35507 40402
43135 45419 69159 78459 92836
4th Prize Rs.200/-
0252 0445 1703 5828 6507 7121 8966
9040 9462 9996
5th Prize Rs.100/-
0341 0770 2908 3605 3610 3680 6892
6916 8202 9466
6th Prize Rs.50/-
0142 1793 3523 4353 5359 7769 9002
0274 2161 3562 4406 5514 7812 9035
0317 2260 3579 4417 5632 7883 9160
0382 2444 3598 4569 5709 8259 9512
0451 2531 3600 4700 5729 8306 9653
0507 2661 3708 4704 6211 8308 9714
0553 2690 3745 4733 6373 8420 9787
0787 3007 3929 4815 6463 8545 9870
0819 3049 4061 4816 6686 8597 9897
1212 3119 4080 4935 6801 8736 9917
1277 3181 4104 4938 7192 8822
1488 3296 4219 4976 7212 8826
1594 3306 4280 5200 7331 8840
1599 3396 4286 5253 7340 8925
1624 3511 4287 5332 7733 8939

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:12/10/22

SWARNALAXMI SERIES Dr No:156
1st Prize Rs.50000/- 728802
2nd Prize Rs.7000/- 63850
3rd Prize Rs.3500/-
17312 28721 39639 41829 52106
52803 63248 74446 85149 96549
4th Prize Rs.200/-
0356 1778 2961 7093 7201 7350 8128
8247 8284 8711
5th Prize Rs.100/-
0487 1511 2828 3418 3836 5419 6312
7089 8931 9132
6th Prize Rs.50/-
0387 2075 3568 5213 6103 7655 9531
0408 2274 3654 5235 6243 7771 9563
0440 2350 3715 5244 6318 8000 9596
0592 2488 3844 5255 6428 8042 9603
0980 2523 4098 5375 6599 8050 9626
1134 2552 4305 5397 6616 8230 9637
1336 2730 4311 5411 6704 8305 9682
1357 2839 4410 5430 6715 8495 9834
1358 2864 4526 5452 6848 8850 9843
1419 3073 4537 5831 6953 8935 9900
1606 3101 4610 5863 6973 9076
1616 3300 4672 5913 7184 9187
1673 3364 4813 6036 7194 9225
1835 3490 4837 6038 7302 9287
1862 3504 4933 6081 7360 9474

DAY - LION SERIES Dr No:15
1st Prize Rs.50000/- 527467
2nd Prize Rs.7000/- 49150
3rd Prize Rs.3500/-
16929 27204 38607 49781 51462
62484 73743 84359 84744 95619
4th Prize Rs.200/-
0601 2118 2418 5285 5883 7214 7794
8077 9044 9512
5th Prize Rs.100/-
0217 0728 2252 2881 2989 4254 5946
6316 7440 9893
6th Prize Rs.50/-
0015 1880 3169 4582 5895 7454 8608
0022 1891 3284 4748 5956 7570 8641
0085 1972 3302 4772 6050 7655 8885
0093 2164 3314 4893 6173 7677 8968
0354 2446 3405 4938 6196 7707 9148
0452 2453 3516 4986 6207 7780 9488
0544 2478 3517 5187 6281 8043 9531
0612 2678 3617 5264 6322 8154 9535
0615 2691 3775 5274 6331 8194 9701
0764 2768 4028 5554 6341 8241 9776
1172 2862 4162 5644 6893 8262
1217 2872 4519 5646 7140 8374
1271 2946 4561 5685 7176 8387
1285 2979 4570 5724 7415 8412
1453 3060 4573 5871 7446 8484

# సర్వతోముఖాభివృద్ధి

≫న్నామన్నారు. జెఎసి ఏ కార్యక్రమం చేపట్టినా... తాము భాగస్వామ్యమవుతామని వివరించారు. జెఎసి ముఖ్యనాయకులతో గురువారం సమావేశమవుతామని ఆయన చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రజలు తమను నమ్మారని, అందువలన విశాఖ గర్జన విజయవంతమయ్యే అవకాశం ఉందని ఆయన వివరించారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని పారిశ్రామిక అభివృద్ధి చేశాం కబట్టి, ఈ ప్రాంత ప్రజల మద్దతును తాము కోరుకుంటున్నామని పేర్కొన్నారు. అమరావతిపై కొంతమంది ఎందుకు అంత ప్రేమ చూపిస్తున్నారో ప్రజలు ఇప్పటికే గమనించారని వివరించారు. ఐదేళ్ళ పాటు అధికారంలో ఉన్న చంద్రబాబునాయుడు అమరావతిలో శాశ్వత రాజధానిని నిర్మించలేకపోయారని, ఆర్థిక వనరులను కూడా సక్రమంగా వినియోగించుకోలేకపోయారని వివరించారు. తాత్కాలికమంటూ ఐదేళ్లూ కూడా టిడిపి కాలాయాపన చేసిందన్నారు.

## మరో రూ.500 కోట్లు అప్పు చేసిన ఎపి సర్కార్

**విజయవాడ,అక్టోబరు 12,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి మంగళవారం రిజర్వ్‌బ్యాంకులో జరిగే సెక్యూరిటీ బాండ్ల వేలానికి హాజరవుతూ రుణాలు సేకరిస్తున్న ఏపీ సర్కారు ఈ మంగళవారంకూడా సెక్యూరిటీ బాండ్ల వేలానికి హాజరైంది. ఈ దఫా రూ.500 కోట్ల రుణాన్ని ఎపి ప్రభుత్వం సేకరించింది. 18 ఏళ్ల కాలానికి 7.85 శాతం వడ్డీకి రాష్ట్ర ప్రభుత్వం ఈరుణాన్ని సేకరించింది. తాజా రుణంతో ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.52.108 కోట్ల రుణం తీసుకున్నట్లైంది.కేంద్రం నిర్ధేశించిన ఎఫ్ఆర్‌బిఎం పరిధిని ఇప్పటికే దాటేసిన ఏపీ తాజాగా మరింత రుణం తీసుకోవడం జరిగింది.

# జలదిగ్బంధంలో 'అనంత'




భారీ వర్షంలోనే ముంపు ప్రాంతాల ప్రజలను పరామర్శిస్తున్న పరిటీల సునీత, శ్రీరామ్‌లు

≫కాలనీ, జాకీర్ కొట్టాలు, దండోరా కాలనీ, ఆదర్శనగర్, బిఎన్ఆర్ కాలనీ, గొడుగు ముత్యాలప్ప కాలనీ తదితర ప్రాంతాల్లోని నివాస గృహాలు నీట మునిగాయి. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత హైదరాబాద్ నుంచి హుటాహుటిన అనంతపురం వచ్చారు. పరిటాల శ్రీరామ్‌తోపాటు పలువురు స్థానిక నాయకులతో కలిసి కాలనీల్లో పర్యటించి బాధితుల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. రాత్రి ఒంటి గంట నుంచి నీరు ఇళ్లల్లోకి వచ్చి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం గడిపామని బాధతులు వాపోయారు. విద్యుత్ సరఫరా లేక ఇళ్లలోని వస్తువులన్నీ తడిచిపోయాయని, ఆకలితో ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఉదయం నుంచి టిడిపి శ్రేణులు పై కాలనీలో ఆహారాన్ని సరఫరా చేశారని సునీత, శ్రీరామ్‌లకు బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులను పరామర్శిస్తుండగానే భారీ వర్షంకురిసింది. తడుస్తూనే తమ పర్యటన కొనసాగించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇక్కడ బాధితుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. రాత్రి నుంచి నిద్రాహారాలు మాని బిక్కుబిక్కుమంటూ గడిపారన్నారు. మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ పరిస్థితిపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు సాయం అందించాలన్నారు. తక్షణమే కాలువకు అడ్డంకిగా ఉన్న పొదలని తొలగించి నీరు కిందికి సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని, అధికారులను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఎసిఎఫ్ఐ ఎపి చైర్మన్‌గా లక్ష్మీవరప్రసాద్



**విజయవాడ, అక్టోబరు 12, ప్రభాతవార్త :** యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఎపి స్టేట్ విజిలెన్స్ అండ్ క్రైమ్ చైర్మన్‌గా లక్ష్మీ వరప్రసాద్ ఎన్నికైనట్లు ఏపి ప్రెసిడెంట్ షేక్ రాజిక్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా లక్ష్మీవరప్రసాద్ మాట్లాడుతూ దేశంలోనే కరప్షన్ ఫీల్డ్‌లో ఎసిఎఫ్ఐ నెం.1గా నిలిచిందని, దేశాభివృద్ధికి ఆటంకంగా మారుతున్న అవినీతి భూతాన్ని పారద్రోలేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఎవరైనా అవినీతి పాల్పడుతున్నారని తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామన్నారు. తనపై నమ్మకంతో ఏపి చైర్మన్ ఇచ్చినందుకు ఏపి ప్రెసిడెంట్ షేక్ రాజిక్, నేషనల్ ప్రెసిడెంట్ నరేందర్ ఆరోరాలకు కృతజ్ఞతలు తెలిపారు.



### కరోనా సమాచారం

ప్రపంచంలో
మొత్తం బాధితులు 62.78 కోట్లు
మరణాలు-65.64 లక్షలు

దేశంలో
తాజా కేసులు - 2135
మరణాలు - 9

తెలంగాణలో
తాజా కేసులు- 83
మృతులు -0

# 'నిఘా' నీడలో తిరుమల ఘాట్‌రోడ్లు

## అలిపిరి నుంచి జిఎన్‌సి వరకు త్వరలో సిసికెమెరాలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజురోజుకూ రెట్టింపవుతున్న భక్తుల సంఖ్య....ఏడుకొండల వెంకన్న ఆలయానికి కల్పించాల్సిన మరింత అదనపు భద్రత వెరసి ప్రపంచంలోనే అత్యంత పవిత్రమైన హిందూ దేవాలయం, శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలకొండకు ఉన్న ప్రధాన ఘాట్‌రోడ్లను నిఘానీడ క్రిందకు తీసుకువచ్చే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంటోంది. ఇందుకు అవసరమైన మేరకు రెండు, మొదటి ఘాట్‌రోడ్లపై నిఘానేత్రాలను ఏర్పాటుచేయడానికి చూస్తున్నారు. ఘాట్‌రోడ్లు రెండూ కూడా అటవీప్రాంతం నడుమన ఉండటం... ఈ రోడ్లపై నిత్యం రాకపోకలు సాగించే వాహనాల కదలికలతోబాటు భక్తుల భద్రతకు మరింత ప్రాధాన్యతనిచ్చేందుకు చర్చసాగుతోంది. ఘాట్ రోడ్లపై ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా.. వన్యప్రాణులు రోడ్లపైకి వచ్చినా వెంటనే గుర్తించి కనుక్కోవడానికి సులభమవుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే ఘాట్‌రోడ్లపై సిసికెమెరాలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తూ టిటిడి నిఘాభద్రత విభాగం నివేదికలు సిద్దంచేసింది. ఈ విషయంగా ఇటీవల ముగిసిన వెంకన్న సాలకట్ల బ్రహ్మోత్సవాల ముందు సివిఎస్ఓ నరసింహకిశోర్ ఘాట్‌రోడ్లను కూడా నిఘానీడలోనికి తీసుకువస్తామని సూచాయప్రాయంగా ప్రకటించారు. ఇప్పటికే తిరుమలక్షేత్రం ప్రాధాన్యత, భద్రత దృష్ట్యా మూడంచెల తనిఖీలు నిరంతరాయంగా జరుగుతోంది. దేవదేవుడు కొలువైన తిరుమలేశుని ఆలయంతో బాటు పరిసరాలు 24గంటలూ ప్రత్యేక భద్రత బలగాలు, ఆక్టోపస్, ఏపిఎస్‌పి,ఎస్‌పిఎఫ్ బలగాలు డేగకళ్లతో నిఘాను పర్యవేక్షిస్తున్నాయి. వీరితోబాటు అధునాతన నిఘా నేత్రాలు కూడా తిరుమల కొండంతా పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు కేంద్ర కమాండ్ కంట్రోల్‌కు సమాచారం అందిస్తోంది.

వీటిని పరిశీలించేందుకు ఈకేంద్రంలో సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించినా, నేరస్థులు తచ్చాడినా, ఆలయం లోపల, వెలుపల పరిసరాల్లో మరింత నిశితంగా గమనిస్తుంటాయి. అయినా తిరుమల భద్రతను మరింత బలోపేతం చేసి అనుక్షణం అప్రమత్తంగా వుండేందుకు తిరుపతి అలిపిరి వద్ద సప్తగిరి తనిఖీ కేంద్రంలో నిశిత తనిఖీలు చేస్తుంటారు.

ఆ తరువాత తిరుమల ఆలయంలోనికి ప్రవేశించే ముందు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ క్యూలైన్లలో, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ క్యూలైన్‌లోనికి ప్రవేశించే ముందు భక్తులను భద్రత సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుంది. ఇప్పటికే కలియుగవైకుంఠమ్ తిరుమల పుణ్యక్షేత్రంలో అటు లక్షలాదిమంది భక్తుల భద్రత, ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయ రక్షణ అంశాలకు సంబంధించి 1,679 సిసికెమెరాలు అందుబటులో ఉన్నాయి. వీటిద్వారా తిరుమలకొండపై నలుమూలలా నిఘా గమనిస్తూ పర్యవేక్షణ ఉంది. తరచూ ఆలయంలోపల హుండీ ప్రాంతం, ఆలయం వెలుపల దొంగలు, ఇతరత్రా కార్యకలాపాలకు సంబంధించి నిఘానేత్రాలు పసిగట్టి పోలీసులకు పట్టిస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయి.

**ఘాట్‌రోడ్లపై అవసరం ఎంతైనా..**

ప్రపంచనలుమూలల నుంచి ఏడుకొండల వెంకన్న దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతోంది. రెండేళ్ల ముందు వరకు రోజుకు సరాసరి 70వేలమంది వరకు వచ్చిన భక్తులు గత రెండు నెలలుగా ఏకంగాలక్షపైగానే చేరుతున్నారు. వస్తున్న భక్తులకు భద్రత, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పన తదితర వాటిపై టిటిడి అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత సామాన్యభక్తులకు దర్శనం, వసతి మరింత సులభతరం చేస్తున్నారు. ఇదే సమయంలో తిరుమల ఘాట్‌రోడ్లపై నిఘాను మరింత నిశితంగా పర్యవేక్షించేందుకు ఆలోచన చేస్తున్నారు.

ఇప్పటికే తిరుమలకు నిత్యం వస్తున్న విఐపిలతోబాటు వివిఐపిల పర్యటన సమయంలో భద్రత బలగాలు తుపాకులతో, తనఖీ పరికరాలతో ఘాట్‌రోడ్లను జల్లెడ పడుతుంటాయి. కొన్ని సందర్భాల్లో భారీ వర్షాలు కురిసినా, ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా తనిఖీలు ఆగవు. ఈ నేపథ్యంలో ఇరువైపులా 18 కిలోమీటర్లు దూరం ఉన్న తిరుమలకు చేరుకునే రెండో ఘాట్‌రోడ్డు, తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌రోడ్డులపై అధునాతన సిసికెమెరాలు ఏర్పాటుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఏ మేరకు కెమెరాలు అవసరమవుతాయి, ఎంతదూరంలో ఈ కెమెరాలు అమర్చాలి, కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం, దాతల నుంచి సహకారం వంటి అన్ని కోణాల్లో యోచనచేస్తున్నారు. రానున్న పాలకమండలి సమావేశంలో ఈ అంశంపై చర్చించి ఆచరణలోకి తీసుకురావాలని టిటిడి అధికారులు అభిప్రాయంతో ఉన్నారు. ఇది సఫలీకృతమైతే ఘాట్‌రోడ్లపై నిఘా మరింత పెంచేదిశగా అడుగులుపడతాయి.



కాణిపాకం ఆలయానికి వెండి బిందెలను విరాళంగా అందజేస్తున్న దాతలు

## కాణిపాకం ఆలయానికి రెండు వెండి బిందెలు విరాళం

**కాణిపాకం, అక్టోబరు 12 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారి ఆలయానికి ఓ భక్తుడు బుధవారం రెండు వెండి బిందెలను విరాళంగా అందజేశారు. ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన రామాల పెద్ద అంకయ్య అనే భక్తుడు సుమారు రెండు కిలోల వెండితో 1.50 లక్షల వ్యయంతో ప్రత్యేకంగా తయారు చేయించిన రెండు బిందెలను ఆలయానికి అందజేశారు. వీటిని దాత కుటుంబసభ్యులతో కలసి ఆలయ ఏఅఈఓ విద్యాసాగర్‌రెడ్డికి అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్య క్రమంలో ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రమేష్, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## తిరుమలలో బయోగ్యాస్‌ప్లాంట్

### త్వరలో ఏర్పాటుకు ఐఓసిఎల్‌తో ఎంఓయు



**తిరుమల,అక్టోబరు 12ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలలో నిత్యంపోగయ్యే తడి,పొడి చెత్తలో తడిచెత్తనుంచి బయోగ్యాస్ ఉత్పత్తి చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు ఇప్పటికే పాలకమండలి అనుమతితో సిద్దంచేసిన ప్రణాళికలను అమలుచేసేందుకు తాజాగా బుధవారం టిటిడి, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఓసిఎల్)తో పరస్పరం ఒప్పందం కుదుర్చుకున్నారు. తిరుమల అన్నమయ్యభవనంలో ఉదయం టిటిడి ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి,ఐఓసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్‌కుమార్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. స్వచ్ఛతిరుమలలో భాగంగా టిటిడి పాలకమండలి ఐఓసిఎల్ సహకారంతో తడిచెత్తద్వారా బయోగ్యాస్‌ప్లాంట్ ఏర్పాటుచేసే దిశగా అడుగులేస్తోంది. టిటిడి 6కోట్ల రూపాయలు, ఐఓసిఎల్ 6కోట్ల రూపాయలు మొత్తం 12కోట్లతో రెండు ఎకరాల విస్తీర్ణంలో తిరుమలలో ప్లాంట్‌ను ఏర్పాటుచేయనున్నారు. ప్రతిరోజూ 35టన్నుల వ్యర్థాలను ఇందుకోసం వినియోగించనున్నారు. తిరుమలలో రోజుకు 3.5.నుండి 4.5మెట్రిక్ టన్నుల వరకు గ్యాస్ అవసరం కాగా, 1.6మెట్రిక్‌టన్నుల గ్యాస్ ఈ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అవుతుంది. దీన్ని అన్నప్రసాదాల తయారీ కేంద్రంలో వినియోగించాలని నిర్ణయించారు. ఈ ఒప్పంద సమావేశంలో ఓఎన్‌జిసి సిజిఎం సూర్యనారాయణరాజు, జిఎం సుబ్రమణ్యం, టిటిడి ఇఇ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

### భక్తులతో పోటెత్తిన

## తిరుమల కొండ

### వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు

**తిరుమల,అక్టోబరు 12 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల్లో పెరటాసిమాసం భక్తుల రద్దీ విపరీతంగా కొనసాగుతోంది. మూడవశనివారం పూర్తయినా సాధారణరోజుల్లో కూడా కలియుగ వైకుంఠం తిరుమల బుధవారం ఉదయానికి భక్త జనసంద్రంగా మారింది. వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. సాధారణ సర్వదర్శనం కోసం 80వేలమంది భక్తులు కొండపై ఉన్నారు. ఈ రద్దీ సాయంత్రానికి వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు క్యూలైన్లు నారాయణగిరి ఉద్యానవనాలు దాటింది. సాయంత్రం వరకు 53వేలమంది భక్తులకు సర్వదర్శనంలో మహాలఘు దర్శనం చేయించారు.

## విశాఖపై కాలకూట విషం చిమ్ముతున్నారు: ఎంపి విజయసాయి



**విశాఖపట్నం, అక్టోబరు 12, ప్రభాతవార్త:** విశాఖను పాలనా రాజధానిగా ప్రకటించినప్పటి నుంచి తెలుగుదేశం అధినేత చంద్రబాబు, కులమీడియా కాలకూట విషం చిమ్ముతున్నారని వైఎస్ఆర్‌సిపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మండిపడ్డారు. పలు అంశాలపై ఆయన సోషల్ మీడియా వేదికగా బుధవారం స్పందించారు. తెలుగుదేశం పార్టీ అనుకుల మీడియా విశాఖ నగరం సముద్రపు కోతకు గురై అదృశ్యం అవుతుందని ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసిన విషయాన్ని గుర్తుచేశారు. విశాఖ నగరంలో భూ ఆక్రమణలంటూ పెయ్ ఆర్టిస్టులతో కొత్త కథలు చెబుతోందంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.

చంద్రబాబు ఉత్తరాంధ్ర అభివృద్ధి కాకుడదని కేవలం ఆ అమరావతి 24 గ్రామాలే అభివృద్ధి చెందాలని బలంగా కోరుకుంటున్నారని చెప్పారు. ప్రతిపక్ష నేత చం ద్రబాబు నాయుడు ఆయన అనుకూల మీడియా ఒక అబద్దాన్ని వెయిసార్లు చెప్పినా అబద్దమే కాని, అని నిజం ఎప్పటికీ కాదని అన్నారు. అలా ఒక అబద్ధం నిజమౌతుందని అనుకోవడం ఒక భ్రమ అని అన్నారు. ఆ భ్రమలో బతికిన వారికి ఏమైందో చరిత్ర చెబుతోందని అన్నారు. అసలు చరిత్రనే నిషేదిద్దామని అనుకునే వారికి ఒక అర్థం కాదు అంటూ జర్మన్ హిట్లర్, జోసెఫ్ గ్లోబల్స్ ఫోటోల పక్కన చంద్రబాబు ఆయన అనుకుల మీడియా ఫోటోలను పోస్టు చేశారు.

**అవినీతి పరుల గుండెల్లో 14400...**

అవినీతిపై సులభంగా ఫిర్యాదు చేసేందుకు ప్రభుత్వం రూపొందించిన 14400 మొబైల్ యాప్ విజయవంతమైందని చెప్పారు. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎసిబి అధికారులు నిర్ణీత వ్యవధిలో పరిష్కరిస్తున్నారని అన్నారు. ఈ యాప్ ద్వారా 88శాతం ఫిర్యాదులను ఎసిబి పరిష్కరించిందని తెలిపారు. అలాగే కాల్ సెంటర్ ద్వారా 94శాతం ఫిర్యాదులను పరిష్కరించిం దని పేర్కొన్నారు.

## కిడ్నీ సమస్య ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా కృష్ణాజలాలు



రామచంద్రాపురంలో సంప్‌వెల్‌ను పరిశీలిస్తున్న ఎస్ఇడిఇ, సర్పంచ్ సీతయ్య తదితరులు

**ఎ కొండూరు, అక్టోబరు 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో కిడ్నీ మహమ్మారి ప్రభావిత ప్రాంత ప్రజలకు శుద్ది చేసిన కృష్ణా జలాలను ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు విజయవాడ ఆర్‌డబ్లుఎస్ ఎస్ఇ డి.వెంకటరమణ, తిరువూరు డిఇ వి.సత్యనారాయణ బుధవారం ప్రభాతవార్తకు తెలిపారు. ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలోని సంప్‌వెల్‌ను మైలవరం మండలం పుల్లూరు గ్రామంలోని సంప్‌వెల్‌ను బుధవారం ఎస్ఇ వెంకట రమణ, డిఇ సత్యనారాయణ పరిశీలించారు. రామచంద్రాపురం సంప్ వెల్ నీటి సరఫరాకు కొంత ఆటంకం ఏర్పడటంతో పుల్లూరు సంప్ వెల్ నుండి కృష్ణాజలాలు సరఫరాకు చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్లు వారు తెలిపారు. మండలంలో కిడ్నీ ప్రబావిత గిరిజన (లంబాడా) తండాల్లో యుద్ద ప్రాతిపదికన ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయనున్నట్లు, దశల వారీగా మండలంలోని అన్ని గ్రామాలకు ఈ శుద్ది చేసిన కృష్ణాజలాల సరఫరాకు చర్యలు తీసుకుంటామన ఎస్ వెంకట రమణ, డిఇ సత్యనారాయణ తెలిపారు. వీరివెంట రామచంద్రాపురం సర్పంచ్ ముచ్చు సీతయ్య, గిరిజన రాష్ట్ర సంఘం నాయకుడు బి.గోపిరాజు, ధారవతు రంగారావు, సిపిఎం పానెం ఆనందరావు తదితరులు ఉన్నారు.

## హైకోర్టుకు హజరైన సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ



**విజయవాడ,అక్టోబరు12, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ హైకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేసిన సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ బుధవారం కేసు విచారణకు స్వయంగా న్యాయస్థానానికి హజరయ్యారు. ఇప్పటికే ఈ పిటిషన్‌పై పలు పర్యాయాలు హైకోర్టు విచారించింది. లక్ష్మీనారాయణ విశాఖ ఉక్కు ఆస్తుల విలువపై కేంద్రం విడుదల చేసిన ప్రకటన తప్పులమయమని హైకోర్టుకు వివరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విలువ రూ.55వే కోట్లు ఉంటుందని కేంద్రం ప్రకటించిందని, వాస్తవానికి మార్కెట్ ధరను అనుసరించి ప్లాంట్ విలువ రూ.60వేల కోట్లుపైగానే ఉంటుందని లక్ష్మీనారాయణ హైకోర్టుకు వివరించారు. విశాఖ ఉక్కుకు కేంద్రం కేవలం రూ.5వేల కోట్లు వరకు సాయం చేస్తే చాలునన్నారు. వీటితో సంస్థ కష్టాల నుంచి బయటపడుతుందన్నారు. లక్ష్మీనారాయణ వాదనలను విన్న హైకోర్టు కేంద్రం తరుపున విచారణకు హజరైన న్యాయవాదిని కౌంటర్ దాఖలు గురించి ప్రశ్నించింది. కౌంటన్ దాఖలకు కొంత గడువు కావాలని కేంద్రం తరుపు న్యాయవాది హైకోర్టుకు విజ్ఞప్తి చేసారు. దాంతో కేసు విచారణను హైకోర్టు 4 వారాలు వాయిదా వేసింది.

## మూడు రాజధానుల కుట్రతో ప్రాంతీయ చిచ్చు

### అభివృద్ధి వికేంద్రీకరణ అంటే జగన్‌రెడ్డికి అర్థం తెలుసా?: అచ్చెన్నాయుడు

**మంగళగిరి, అక్టోబరు 12, ప్రభాతవార్త :** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతికి అంగీకారం తెలిపిన జగన్‌రెడ్డి..వచ్చి అబద్దాలతో ప్రజల్ని మోసం చేసి అధికారంలోనికి వచ్చాక అమరావతి కట్టే సత్తా లేక,కడితే చంద్రబాబుకు పేరొస్తుందనే కక్షతో మూడు ముక్కల ఆటతో ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఏపి టిడిపి అధ్యక్షులు పించారపచ్చని నాయుడు విమర్శించారు. శివరామకృష్ణన్ నివేదికను వక్రీకరిస్తుందన్నారు. నారాయణ కమీటిపై విమర్శలు చేస్తున్నారన్నారు. శివరామకృష్ణన్ కమిటీకి 52శాతం మంది విజయవాడ-గుంటూరు మధ్య రాజధాని ఏర్పాటుకు అంగీకారం తెలిపారని,ఆ నివేదిక ప్రకారమే తెలుగుదేశం ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిందని చెప్పారు. రాజధాని నిర్మాణానికి సంబంధించి విధి విధానాలు రూపొందించేందుకు ఏర్పాటు చేసిన నారాయణ కమిటీ గురించి కనీస అవగాహన లేకుండా మంత్రులు అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని



అన్నారు. రాజధానిగా అమరావతి నిర్మాణానికి మద్దతిస్తున్నట్లు జగన్ అసెంబ్లీలో ఏకపక్షంగా ఆమోదం తెలియజేయడం నిజం కాదా? అని గుర్తుచేశారు. మూడున్నర సంవత్సరాల పాలనలో జగన్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీలేదని, నవరత్నాల పేరుతో చేస్తున్న నవమోసాలపై పన్నులు, ధరల బాదుడుపై ప్రజలు తిరగబడుతున్నారని విమర్శించారు. గడపగడపకు వెళ్తున్న వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రుల్ని ప్రజలు తరిమితరిమి కొడుతున్నారని ఆరోపించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, రైల్వేజోన్, పెట్రోకెమికల్ కారిడార్, వెనుకబడిన జిల్లాల నిధుల కోసం రాజీనామా చేస్తే, ప్రజలు హర్షించేవారని అలాకాకుండా ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతూ రాజీనామాలు అంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవ చేశారు. జగన్‌రెడ్డికి ప్రజాస్వామ్యమంటే ఏమాత్రమన్నా గౌరవం ఉంటే... న్యాయస్థానాలంటే గౌరవం ఉంటే... రైతుల పాదయాత్రకు ఆటంకాలు కలిగిస్తున్న అధికార పార్టీ నేతలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బీహారీలకు దేహశుద్ధి.. పోలీసులకు అప్పగింత

**గంగవరం, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** గ్రామంలో అనుమానంగా తిరుగుతున్న బీహార్‌కు చెందిన ఇద్దరు యువకులను గ్రామంలో మాటేసి గ్రామస్తులు దేహశుద్ది చేసిన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు మండలంలోని కలగటూరు గ్రామంలో బీహార్‌కు చెందిన ఇద్దరు యువకులు బ్యాగులతో తిరుగుతుండగా గ్రామస్తులకు అనుమానం వచ్చి బీహారీలను విచారించగా వారు పొంతన లేని సమాధానం చెప్పడంతో పాటు ప్రశ్నించిన స్థానికులపై తిరగబడడంతో గ్రామస్తులు కలిసి గ్రామ సచివాలయ స్థంబానికి కట్టేసి యువకులకు దేహశుద్ది చేశారు. ఈ విషయాన్ని స్థానిక ఎంపిటిసి భర్త మహేష్‌కు గ్రామస్తులు తెలియజేయడంతో ఎంపిటిసి భర్త మహేష్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బీహారీలను విచారించి వారి వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేస్తూ బ్యాగులో ఉన్న ద్రవ పధార్థంను వాసన చూశాడు. వాసన చూసిన వెంటనే మహేష్ అపస్మారకస్థితిలోకి వెళ్ళి కిందకు పడిపోవడంతో వెంటనే గ్రామస్తులు మహేష్‌ను పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహేష్‌కు వాంతులు కావడం, స్పర్శ కోల్పోయి తీవ్ర అస్వస్థకు గురి కావడంతో ఆగ్రహించిన గ్రామస్తులు మరలా బీహారీలను చితకబాది పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### విద్యుత్ బకాయిల కేసులపై

## సకాలంలో స్పందించండి

### ఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్లు

**తిరుపతి,అక్టోబరు12ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ బకాయిలకు సంబంధించిన కోర్టు కేసులపై ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపిఎస్‌పిడిసిఎల్) అధికారులు సకాలంలో స్పందించి, కేసులను పరిష్కరించుకునేం దుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఏపిఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ (ఫైనాన్స్) వివి బాబు, డైరెక్టర్ (టెక్నికల్, హెచ్‌ఆర్‌డి)ఎన్‌విఎస్ సుబ్బరాజు సూచించారు. సిఎండి కె. సంతోషరావు ఆదేశాల మేరకు సంస్థ కార్పొరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో బుధవారం కోర్టు కేసులకు సంబంధించిన అంశాలపై డైరెక్టర్లు సమీక్షించారు. చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో బకాయిలుకు సంబంధించిన కేసులు ఎక్కువగా నమోదైనట్లు తెలిపారు.

### ఇండియన్ నేషనల్ మెమొరీ ఛాంపియన్ షిప్ సాధించిన

## తండ్రీకూతుళ్లు




**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ఇండియన్ మెమొరీ ఛాంపియన్ షిప్-2022లో జంగారెడ్డిగూడెం పట్టణం ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూలు డైరెక్టర్ కాసర సుభాష్‌రెడ్డి, ఆయన తనయి ప్రతిభ సరోజారెడ్డి (5వ తరగతి)లు సత్తా చాటారు. సుభాష్‌రెడ్డి ఓవరాల్‌చాంపియన్ సాధించగా, సరోజారెడ్డి కిడ్స్ కేటగిరిలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. తద్వారా జంగారెడ్డిగూడెం ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడించారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వారిని స్కూలు యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

### వైఎస్ఆర్ బీమా పేరుతో ప్రజలను మోసగిస్తున్న

## అంతర్‌రాష్ట్ర ముఠా వ్యక్తి అరెస్ట్

**క్యూఆర్ లింకుల ద్వారా లక్షల రూపాయలు కాజేసిన ముఠా**

**9 బ్యాంకులకు చెందిన రూ.7.34లక్షల రూపాయలు ఫ్రీజ్**

**విలేకరుల సమావేశంలో ఎస్పీ అన్బురాజన్**

**కడప క్రైం, అక్టోబరు 12, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ బీమా పేరుతో ప్రజలను మోసం చేస్తున్న దేశ వ్యాప్త ముఠాకు చెందిన అంతర్ రాష్ట్ర ముఠాలోని సభ్యుడు పి.వెంకటేష్‌ను కడప వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. గడిచిన 2 నెలల కాలంలో జిల్లాలో ఒక పథకం ప్రకారం కోవిడ్-19 సందర్భంగా మరణించిన వ్యక్తుల ఆధారాలు సేకరించి వారి బంధువులకు ఓటీపీలు పంపి అమాయకుల బ్యాంకు ఖాతాల నుంచి లక్షల రూపాయలు కాజేసిన ముఠా వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. స్థానిక పోలీసు కార్యాలయంలోని పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఖాజీపేట మండలం మిడుతూరుకు చెందిన వెంకటేష్ అనే వ్యక్తి మరికొందరితో కలిసి కోవిడ్-19తో మృతి చెందిన వారి వివరాలు సేకరించి వారి బంధువులకు ఫోన్ చేసి తాము కలెక్టర్ కార్యాలయం నుంచి ఫోన్ చేస్తున్నామని వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా మృతి చెందిన వారికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లిస్తున్నట్లు తెలిపి వారిని మభ్యపెట్టి వారి బ్యాంకు ఖాతాల నుంచి లక్షలు కాజేశారన్నారు. బాధితుల పిర్యాదు మేరకు కడప నగరానికి చెందిన రమణారెడ్డి, నిర్మల, సునీత, ఖాజీపేటకు చెందిన నాగవేణి, పెండ్లిమర్రికి చెందిన విగ్నేశ్వరి, కృష్ణచైతన్య, ప్రొద్దుటూరుకు చెందిన జింక హరిత, బద్వేలుకు చెందిన ఆదిలక్ష్మిలు ఈ ముఠా చేతిలో సుమారు రూ.9లక్షల పైచిలుకు మోసపోయారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయమై కడప వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో సీఐ నాగరాజును ఆదేశించడంతో బాధితుల ఫిర్యాదు మేరకు ఈనెల 6వ తేదీ కేసు నమోదు చేసి విచారణలో భాగంగా ఏఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో కడప డీఎస్పీ పర్యవేక్షణలో సీఐ నాగరాజు, కడప సైబర్ క్రైం టీంల సహాయంతో ఈ కేసును చేధించి ఈ మోసానికి పాల్పడిన ముద్దాయి కడప-తాడిపత్రి రహదారి ఇర్కాన్ సర్కిల్‌లో అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఎపోలీసుల విచారణలో అనేక విస్తుపోయే విషయాలు వెల్లడైనట్లు ఎస్పీ తెలిపారు. ముద్దాయి మరికొందరితో కలిసి ఢిల్లీలో ఓ కాల్ సెంటర్ నడుపుతూ సదరు ముఠాలో ప్రధాన వ్యక్తులకు తన సమాచారం మేరకు వివరాలు సేకరించి మోసగించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసును చేదించిన సిబ్బందికి అభినందించి రివార్డులు అందజేస్తామన్నారు. విలేకరుల సమావేశంలో ఏఎస్పీ, డీఎస్పీ, సిబ్బంది పాల్గొన్నారు.

డెట్స్ రికవరి ట్రిబ్యునల్ - II వారి సమక్షంలో, ఢిల్లీ,
4వ అంతస్తు, జీవన్ తారా బిల్డింగ్,
పార్లమెంట్ స్ట్రీట్, న్యూఢిల్లీ-110 001.

ఓఎ నం.: 482/19 తేదీ: 01.08.2022

ఎక్స్‌పోర్ట్-ఇంపోర్ట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ... ఫిర్యాదుదారు

వర్సెస్

ట్యాగ్ ఆఫ్‌షోర్ లిమిటెడ్ మరియు ఒఆర్ఎస్. ... ప్రతివాది

టు,

డిఫెండెంట్స్

4. మెస్సర్స్ ఎస్.ఎస్. ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్
5/2-1-11 శ్రీనగర్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్- 533 003.
మరొక చిరునామా:
201, అజీత్ సింగ్ కాంప్లెక్స్ వసుంధర ఎన్‌క్లేవ్
న్యూఢిల్లీ - 110 096.

పైన పేరు ఇవ్వబడిన ఫిర్యాదుదారు రూ. 73,68,77,917.86 (డెబ్బై మూడు కోట్ల అరవై ఎనిమిది లక్షల డెబ్బై ఏడు వేల తొమ్మిది వందల పదిహేడు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) రికవరి కొరకు మీపై కేసు దాఖలు చేశారు. మామూలు విధానంలో మీకు నోటీసు ఇవ్వలేమనే విషయం ట్రిబ్యునల్ సంతృప్తిమేరకు చూపించడమైనది కాబట్టి, 28.10.2022న ఉదయం 10.30 గంటలకు ట్రిబ్యునల్‌లో హాజరుకావలసిందిగా మిమ్మల్ని ఆదేశిస్తూ ఈ నోటీసు ఇవ్వడమైనది.

పైన తెలియజేసిన తేదీన ట్రిబ్యునల్‌లో హాజరుకానడంలో మీరు విఫలమైన పక్షంలో, మీ హాజరు లేకుండానే కేసు విచారించి తీర్పు వెలువరించడం జరుగుతుంది.

ప్రస్తుతం కొనసాగుతున్న మహమ్మారి కారణంగా, వ్యవహారాలన్నీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించబడతాయి మరియు అందువలన:

I) అడ్వొకేట్‌లు/కక్షిదారులందరూ "సిస్కో వెబెక్స్" అప్లికేషన్/సాఫ్ట్‌వేర్ డౌన్‌లోడ్ చేసుకోవాలి.

II) గౌరవ ప్రిసైడింగ్ ఆఫీసర్/రిజిస్ట్రార్ తీసుకునే విచారణార్హమైన కేసులకు "సమావేశ ఐడి" మరియు పాస్‌వర్డ్ డిఆర్‌టి అధికారిక పోర్టల్ drt.gov.in లో డైలీ కాజ్ లిస్టులో ప్రదర్శించబడుతుంది.

III) ఎమర్జెన్సీ క్యా దేనిలోనైనా అడ్వొకేట్/కక్షిదారులు సంబంధిత అధికారిని ఫోన్ నం. 23748478లో సంప్రదించవచ్చు.

నేను 01 ఆగస్టు 2022న ఈ కింద సంతకం చేసి ట్రిబ్యునల్ సీలు వేశాను.

ట్రిబ్యునల్
అసిస్టెంట్ రిజిస్ట్రార్
డిఆర్‌టి - II, ఢిల్లీ ఉత్తర్వు మేరకు


వార్త

ప్రకృతి హక్కులనివ్వదు, బాధ్యతలను గుర్తు చేస్తుంది.
-స్మిత్

# సమగ్ర చట్టమే పరిష్కారం!


సర్వమానవులు నిత్యం జీవన పోరాటంలో ఏదోరకమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. ఎండకు ఎండని, వానకు తడవని మానవుడు ఎలా ఉండడో కోరికలు లేని మనిషి లేరనే చెప్పొచ్చు. కోరికలు పెరిగే కొద్దీ మనశ్శాంతి కరవు కాకతప్పదు. వారి వారి స్థాయిలకు, అవసరాలను బట్టి ఈ కోరికలు పెరుగుతుంటాయి. రకరకాల సమస్యలతో, కోరికలతో వ్యధలతో మనశ్శాంతి కరవైన పరిస్థితుల్లో ఆధ్యాత్మికం, భక్తి, స్వామిజీల ఉపన్యాసాలు, ప్రవచనాలతో తమతమ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, కొంతైనా ప్రశాంతత లభిస్తుందనే ఆశతో స్వామిజీలను, బాబాలను ఆశ్రయిస్తుంటారు. ఎంతోమంది స్వామిజీలు, బాబాలు, గురువులు, తమ ప్రవచనాలతో భక్తిమార్గాల్లో నడిపేందుకు తమవంతు కృషి చేస్తూనే ఉన్నారు. కానీ ఇలాంటి తులసీవనంలో గంజాయి మొక్కలు కూడా మొలకెత్తడం దురదృష్టకరం. తమ సమస్యల పరిష్కారం కోసం తపనపడేవారి సంఖ్య అంతకంతకు పెరుగుతున్నది. అయితే కొందరు స్వార్థపరులు స్వామిజీల అవతారం ఎత్తి ప్రజలను మోసం చేయడమేకాక, చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. అందరు స్వామిజీలు అలా చేస్తున్నారని చెప్పడం లేదు. త్రికరణశుద్ధిగా దైవాన్ని నమ్ముతూ ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసే స్వామిజీలు కూడా ఉన్నారు. కానీ నకిలీ స్వాములు, బాబాలు రానురాను పెరిగిపోతున్నారు. ఇది కూడా ఒక వ్యాపారంగా మారిపోయింది. పెట్టుబడి లేకుండా కుబేరులుగా మారడానికి దీనిని దగ్గరదారిగా ఎంచుకుంటున్నారు. దీనికి కావాల్సిందల్లా ప్రజల నమ్మకం, విశ్వాసం, బలహీనతలే. అవే పెట్టుబడులు. ప్రజల బలహీనతలను, నాడీని పట్టు కొని విశ్వాసం కలిగించగలిగితే చాలు కనక వర్షం కురిసి నట్లే. దీనికి కనీస అర్హతలు అంటూ ఏమీ ఉండవు. ఇలాంటి వారిలో కొందరు చేసే వికృత చేష్టలు అమాయకుల ప్రాణాలమీదకు తెస్తున్నాయి. క్షుద్ర పూజలు, నరబలులు కూడా చోటు చేసుకుంటున్నాయి. తాజాగా కేరళలో ఒక కుటుంబం మంచి జరగడం కోసం ఇద్దరు మహిళలను నరబలి ఇచ్చిన దారుణమైన సంఘటన వెలుగుచూసింది. యాభైఏళ్లకుపైబడిన ఇద్దరు మహిళలను ఒక కుటుంబం శ్రేయస్సు కోసం నరబలి ఇచ్చినట్లు నిందితులు అంగీకరించినట్లు కూడా పోలీసులు చెప్తున్నారు. కోచిలోని పొన్నురున్నీ సమీపంలోని పంచవాడి కాలనీకి చెందిన యాభై రెండేళ్ల మహిళను త్రిశూర్ జిల్లాకు చెందిన వడెక్కన్ చెర్రీ ప్రాంతానికి చెందిన మరో యాభైఏళ్ల మహిళను చేతబడి ప్రక్రియలో భాగంగా వారి శరీరాలను ముక్కలు ముక్కలుగా చేసి సమాధి చేసినట్లు పోలీసుల దర్యాప్తులో బయటపడింది. ఈ నేరానికి సంబంధించి కొందరిని అదుపులోకి తీసుకున్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేతబడి, క్షుద్రవిద్యలు ప్రస్తుత ప్రగతిశీల సమాజానికి శత్రువులే కాకుండా సవాల్‌గా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆధునిక మానవుడు ఎంతటి విజ్ఞానాన్ని ఆర్జించినా ఎన్నెన్ని నూతన శిఖరాలను అధిరోహించినా అతనిలో ఇంకా ఆనాటి ఆదిమానవుడి ఆనవాళ్లు, మూఢనమ్మకాలు పోలేదన్న వాస్తవాన్ని ఇలాంటి సంఘటనలు గుర్తుచేస్తూనే ఉన్నాయి. ఆ మధ్య ఉత్తరప్రదేశ్‌లో తమకు సంతానం కలగడం కోసం ఏడేళ్ల బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడి ఆ తర్వాత ఆమెను హత్య చేసి అవయవాలను దంపతులు భోంచేసిన అమానీయ సంఘటన చోటు చేసుకున్నది. శరీరంలోని ఒక్కొక్క అవయవాన్ని కత్తితో కోసి బయటకు తీసి అవి తింటే తమకు సంతానం కలుగుతుందన్న మూఢనమ్మకాలతో ఈ దారుణానికి ఒడిగట్టారు. ఇప్పటికే దేశంలో పలు ప్రాంతాల్లో తమకు గిట్టనివాళ్లకు చెడు జరగాలని దారుణ ఆలోచనలతో కొందరు నరబలులతోపాటు బాణామతి, చేతబడి, చిల్లంగి వంటి అనేక పేర్లతో క్షుద్రపూజలు సాగిస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో వారు చేసినా, చేయకపోయినా వాటి వల్లనే తమ కుటుంబీకులు ప్రాణాలు కోల్పోయారనే అనుమానంతో బాధితులు మూకుమ్మడిగా దాడులకు దిగి సజీవ దహనాలు చేస్తున్న సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. అనుమానమే పెనుభూతమైన దశలో బాధిత కుటుంబాలే కాక చుట్టుపక్కల వ్యక్తులు ఉన్మాదులై మంత్రగాళ్లనే నెపంతో సాటి మానవుల ప్రాణాలు తీస్తున్న సంఘటనలపై కేంద్రప్రభుత్వం గతంలో దృష్టి సారించినా ఆ కోణంలో సమగ్రమైన చట్టం తీసుకువచ్చి నిరోధించేందుకు అడుగులు పడలేదని చెప్పొచ్చు. ఒడిశా, జార్ఖండ్, బీహార్, హర్యానా, మహారాష్ట్ర తదితర పది, పదిహేను రాష్ట్రాల్లో క్షుద్రవిద్యల జాడ్యం దశాబ్దాల తరబడి పీడిస్తూనే ఉంది. వేలాదిమంది హత్యలకు గురవుతున్నారు. అలాగే భూతవైద్యులు, నకిలీబాబాల మాటలు నమ్మి చేయరాని ఘోరాలకు కూడా కొందరు వెనుకాడడం లేదు. మహారాష్ట్రలోని విదర్భప్రాంతంలో పుత్రసంతానం కోసం పదకొండుమంది చిన్నారులను బలి ఇవ్వాలన్న ఒక నకిలీబాబా సలహా మేరకు ఒకజంట అత్యంత కిరాతకంగా మారింది. ఆ క్రమంలో వాళ్ల అభంశుభం తెలియని ఐదుగురి పిల్లలను పొట్టన పెట్టుకోవడంతో అప్పట్లో కలకలం రేపింది. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరుజిల్లా మదనపల్లిలో విద్యాధికులైన దంపతులు తమ ఇద్దరి కుమార్తెలను హత్యచేశారు. పూజలు, క్షుద్రవిద్యలతో తమ కాపురాలను చక్కబెడతారనే మూఢనమ్మకంతో ఎందరో మహిళలు అన్నివిధాలా నష్టపోతున్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని కేంద్రం సమగ్రమైన చట్టం తెచ్చి అమలు చేసినప్పుడే ఇలాంటి ఘోరాలు, నేరాలు అదుపు చేసే అవకాశాలు ఉంటాయి.

పొరపాటును సమర్థించుకోవడాని కంటే, దానిని సరిదిద్దుకోవడానికే తక్కువ సమయం పడుతుంది.



లాంగ్‌ఫెలో

పదిమందికి మన గురించి మనమే చెప్పుకోవలసిన స్థితిలో ఉన్నామంటే మనం సాధించింది ఏమీ లేదన్నమాట.



గ్రెగరీలెక్

# పతనం అంచున స్థానిక సంస్థలు

**ఇటీవల ఎపిలో అన్ని గ్రామపంచాయతీలకు చెందిన 14,15 ఆర్థిక సంఘ నిధులను సర్పంచ్ ప్రమేయం లేకుండానే వారి ఖాతాల నుంచి ప్రభుత్వం తన ఖాతాకు మళ్లించుకున్న తీరు మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉంది. తెలంగాణలో అధికారులది స్థానిక సంస్థలకు సమాంతర పాలన ఉంటే, ఎపిలో గతంలో జన్మభూమి కమిటీలు, నేడు సచివాలయ, రైతుభరోసా కేంద్రాలు, వలంటీర్ వ్యవస్థలు సమాంతర పాలనను కొనసాగిస్తూ పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం దశ నుంచి నిర్జీవంగా మారుస్తున్నాయి. వికేంద్రీకరణ ద్వారానే నిజమైన అభివృద్ధి అని మాట్లాడుతున్న ప్రభుత్వాలు అందుకు భిన్నంగా వ్యవహరించడం సిగ్గుచేటు.**

**డా.ముచ్చుకోట సురేష్‌బాబు**

గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం రూపుదిద్దుకోవాలన్నా, ప్రజాస్వామ్యం విజయవంతం కావాలన్నా 73,74 రాజ్యాంగ సవరణల ప్రకారం స్థానిక సంస్థలు స్వయం పాలన దిశగా ముందుకుసాగాలి. ఆంధ్రప్రదేశ్‌లో 1983లో పంచాయతీరాజ్ సంస్థల నిర్మాణక్రమం, రెవెన్యూ పాలనలో కొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టారు. 1959లో తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితి, జిల్లా పరిషత్‌ల చట్టాన్ని తొలగించి ఆంధ్రప్రదేశ్ మండల ప్రజాపరిషత్‌లు, జిల్లా ప్రజాపరిషత్‌లు, జిల్లా ప్రణాళిక అభివృద్ధి సమీక్ష మండళ్ల చట్టం 1986ను ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మూడంచెల పంచాయతీరాజ్ నిర్మాణక్రమంలోని బ్లాకు పంచాయతీల స్థానంలో మండల ప్రజా పరిషత్‌లు, జిల్లాపరిషత్‌ల స్థానంలో జిల్లా ప్రజాపరిషత్‌లు ఏర్పాటు చేశారు. రుసుములు, జరిమానాల ద్వారా లభించే వనరులు, స్టాంప్ డ్యూటీపై సర్‌ఛార్జీలో వాటా, భూములపై గ్రామపంచాయతీ విధించే సెస్సుపై లెవీ వసూళ్లు, కొన్ని ప్రత్యేక పథకాల అమలుకు బ్లాక్ బడ్జెట్ నుంచి నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే కొన్ని సహాయక నిధులు మండలపరిషత్‌కు ఆదాయం. గత మూడు సంవత్సరాలుగా నిధులు లేక, వచ్చిన నిధులు పక్కదారి పట్టినా అడిగే నాథుడే కరువయ్యాడు. అభివృద్ధి ప్రణాళికల తయారీ, గ్రామ పంచాయతీల పర్యవేక్షణ ఎక్కడా కనిపించడం లేదు. దేశంలో మూడంచెల ప్రభుత్వ వ్యవస్థలో కిందిస్థాయిలో కీలకంగా పాలన సాగించే పంచాయతీరాజ్ స్థానిక సంస్థలను రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. స్థానిక పాలనను వారి కనుసన్నల్లో, చెప్పుచేతల్లో ఉంచుకునే ప్రయత్నం చేస్తున్నాయి. స్థానిక సంస్థల ఆర్థిక స్థితిపై, లావాదేవీలపై లేనిపెత్తనం చెలాయిస్తున్నాయి. ఈ చర్యల కారణంగా స్థానిక సంస్థలు, ఆర్థిక, పాలన స్వేచ్ఛను కోల్పోతున్నాయి. వ్యవసాయరంగం అభివృద్ధి, గ్రామీణ అడవుల పెంపకం, ప్రాథమిక విద్య, ఆరోగ్య, పారిశుధ్యం, సమాచారం మొదలైన విషయాలు సంబంధించి ప్రత్యేక పాలన బాధ్యత పూర్తిగా విస్మరించారు. 1992లో 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా కేంద్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు పలు నిర్ణయాలు తీసుకుంది. వాటిలో ప్రతి ఐదేళ్లకు స్థానిక సంస్థలకు ఎన్నికలు తప్పనిసరిగా నిర్వహించాలని, రాష్ట్రస్థాయి ఎన్నికల సంఘం ఏర్పాటు చేయాలని, విద్యవైద్యం, సాగునీరు, తాగునీరు, రోడ్లు లాంటి 29 అంశాల్లో గ్రామస్థాయిలో పంచాయతీలకు, మండలస్థాయిలోమండల పరిషత్‌లకు, జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్‌లకు, మున్సిపల్, నగర పాలక సంస్థలకు బాధ్యతలువచ్చాయి. కానీ ఆ సవరణలు తాలూకు ఫలితాలు ఆచరణలో నేటికీ అమలు కావడం లేదు. రాష్ట్రాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. 1994లో ఏర్పడిన పంచాయతీరాజ్ చట్టం ద్వారా 2014లో రాష్ట్రవిభజన వరకు పంచాయతీరాజ్ పాలన కొనసాగింది. ఎంపిటీసీలు, జడ్పీ టీసీలు కొంతకాలంగా అధికారాలు, నిధులులేక ఉత్సవ విగ్రహాలుగా మిగిలారు. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో నూతన పంచాయతీరాజ్ చట్టం 2018 ఏర్పాటు అత్యంత నాటకీయంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా 2020లోఆర్డినెన్స్ ద్వారా తమకు అనుకూలంగా ప్రభుత్వం చట్టసవరణ చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలను వారి కనుసన్నల్లో, చెప్పుచేతల్లో ఉంచుకునేందుకు అతిగా చేస్తున్న ప్రయత్నాలుగా ఈ చట్టసవరణలు కనిపిస్తున్నాయి. స్థానికసంస్థల ఆర్థికస్థితిపై, లావాదేవీలపైప్రభుత్వం తనకులేని పెత్తనంచేస్తోంది. ఈ చర్యల కారణంగా స్థానికసంస్థలు ఆర్థిక స్వేచ్ఛతోపాటు, పాలనా సౌలభ్యాన్ని కోల్పోతున్నాయి. ప్రజాస్వామ్యంలో పరిపాలనా వికేంద్రీకరణకు నమూనాలుగా, ప్రజలకు చేరువగా ఉండే, ప్రజాప్రతినిధుల వ్యవస్థకు జీవంపోసే స్థానిక సంస్థలను రాజ్యాంగంలో చెప్పినట్లుగా స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించాలి. కేంద్రప్రభుత్వం ద్వారా రాష్ట్రప్రభుత్వాలు పొందుతున్న అన్ని ప్రాధాన్యతలు, నిధులవాటాలాగే, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తన బడ్జెట్‌లో స్థానికసంస్థలకు వాటానిధులు కేటాయించాలన్న స్థానిక సంస్థల డిమాండ్ దశాబ్దాలు గడిచినా నెరవేరడం లేదు. ప్రస్తుతం స్థానిక సంస్థలు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేల పెత్తనంలో నలిగిపోతున్నాయి. దీన్ని ప్రభుత్వం, అధికారులు



నిరంతరం ప్రోత్సహిస్తున్నారు. 73,74 రాజ్యాంగ సవరణలు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో తప్పనిసరిగా అమలు జరగాలన్న విధి విధానాలు రావాలి. ఇందుకోసం అవసరమైతే మరో రాజ్యాంగ సవరణ జరగాల్సిన అవసరంఉంది. తద్వారా జాతీయ పంచాయతీరాజ్ చట్టం ఏర్పాటు జరిగి దేశవ్యాప్తంగా ఒకే పంచాయతీరాజ్ చట్టం అమలుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. అప్పుడే రాష్ట్రాల స్వార్థపూరిత నిర్ణయాల ద్వారా స్థానిక సంస్థల సాధికారతకు జరుగుతున్న నష్టం పూడుతుంది. అప్పుడే గ్రామాల పురోభివృద్ధికి మార్గం ఏర్పడుతుంది. రాజ్యాంగ సవరణలు అమలుకు నోచుకోకపోయినా కేంద్రప్రభుత్వం చర్యలకు పూనుకోకపోవడం దురదృష్టకరం. స్థానికసంస్థలకు కనీసం ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహించడానికి, రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టపడడం లేదు. గత్యంతరం లేక న్యాయస్థానాల్లో కేసులువేసి ఎన్నికలు జరుపుకోవాల్సి నదుస్థితి కొనసాగుతోంది. రాష్ట్రప్రభుత్వాల దయాదాక్షిణ్యాలతో మాత్రమే మనుగడ సాగిస్తున్నాయి. ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదు. కేంద్రప్రభుత్వం విడుదల చేస్తున్న ఆర్థిక సంఘ నిధులను నిలువునా దోపిడీ చేస్తూ పక్కదారి పట్టించినా అడిగే నాథుడే లేదు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం ఆయా ప్రజాప్రతినిధులు పూర్తిగా కలెక్టర్ ఆధీనంలోకి వెళ్లారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను కలెక్టర్ తన కిందిఉద్యోగులుగా పరిగణించే పరిస్థితి నెలకొంది. వారిని సస్పెండ్ ,రిమూవ్ చేసే అధికారాన్ని ఈ చట్టం కలెక్టర్లకు కట్టబెట్టింది. అంతేకాకుండా నిరంతర రాజకీయాలతో, సతమతమయ్యే గ్రామాల్లో నేరుగా ప్రజల ద్వారా ఎన్నికైన సర్పంచ్ అధికారాలకు కత్తెరవేస్తూ, ఉపసర్పంచ్‌కు చెక్ పవర్‌లో జాయింట్ సంతకం కల్పించి, రాజకీయవివాదాలను సృష్టించి ప్రభుత్వం వినోదం చూస్తోంది. పారదర్శకత పేరుతో ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నం ప్రజామోదంతో నేరుగా గెలిచిన సర్పంచ్ వ్యవస్థను అనుమానిస్తూ, అవమానిస్తూ, కించపరుస్తున్న తీరు అత్యంత దుర్మార్గకరం. సకాలంలో పనులు నిర్వహించాలని అధికారుల ఒత్తిడి, గ్రామంలో మొక్క చనిపోయినా సర్పంచ్‌దే బాధ్యత అని ప్రభుత్వం ఇలా ప్రజాప్రతినిధులపై వేధింపులు కొనసాగిస్తోంది. దీనికి రాజకీయం తోడై అనేక మంది సర్పంచులు నేడు తెలంగాణ రాష్ట్రంలో సస్పెన్షన్‌కు గురై మానసిక వేదన అనుభవిస్తున్నారు. పనులు చేసిన సర్పంచులకు నిధులు సకాలంలో చెల్లింపులు జరగడం లేదు. అధికారులు బిల్లులు చేయక, చేసినా అప్పులు తలకు మోపెడై రాష్ట్రంలో కొందరు సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. సొంత ఆస్తులను అమ్మి, అభివృద్ధి పనులు నిర్వహించి, పరువు కోసం వాటి అప్పులను తీర్చేందుకు నేడు సర్పంచులు ప్రయత్నం చేస్తున్నతీరును ప్రభుత్వాలు ఇకనైనాగుర్తించాలి. నూతన చట్టం అమలులో, ఆచరణలో ఉన్న లోపాలను సవరించడానికి సర్పంచ్ సంఘాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి ప్రభుత్వాలకు చేరడం లేదు. నిధుల నిర్వహణలో పంచాయతీలకు చెందిన సాధారణ నిధులను కూడా ప్రభుత్వాలు సిఎఫ్ఎంఎస్ పేరుతో తన చేతుల్లోనే ఉంచుకుంటోంది. గ్రామాల్లో అనేక అత్యవసర పనులు చేయడానికి కూడా నేడు సర్పంచులు, పాలకవర్గం అధికారులపై ఆధారపడాల్సివస్తోంది. స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనేక వాటా నిధులు ఆగిపోయాయి. గతంలో ఉన్నరాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు నేడు కనుమరుగైపోయాయి. ఇలా స్థానిక సంస్థల ద్వారా గ్రామాలకు జరగాల్సిన అభివృద్ధిని ప్రభుత్వాలు అడ్డుకుంటున్నాయి. అనేక రాజకీయ, ఆర్థిక ఒడిదుడుకులతో ప్రజాసేవ చేద్దామన్న కాంక్షతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొన్న విద్యార్హత కలిగిన అనేక మంది యువత నేడు నిరుత్సాహంగా, నిస్తేజంగా మారడానికి ప్రభుత్వం నియంతృత్వ, అధికార వికేంద్రీకరణ చర్యలే కారణమవుతున్నాయి. దీన్ని వ్యతిరేకిస్తూ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు విడివిడిగా, సంఘాలుగా ఏర్పడి ఎన్నిరకాల ఉద్యమాలు చేసినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదు. ఇటీవల ఎపిలో అన్ని గ్రామపంచాయతీలకు చెందిన 14,15 ఆర్థిక సంఘ నిధులను సర్పంచ్ ప్రమేయం లేకుండానే వారి ఖాతాల నుంచి ప్రభుత్వం తన ఖాతాకు మళ్లించుకున్న తీరు మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉంది. తెలంగాణలో అధికారులది స్థానిక సంస్థలకు సమాంతర పాలన ఉంటే, ఎపిలో గతంలో జన్మభూమి కమిటీలు, నేడు సచివాలయ, రైతుభరోసా కేంద్రాలు, వలంటీర్ వ్యవస్థలు సమాంతర పాలనను కొనసాగిస్తూ పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం దశ నుంచి నిర్జీవంగా మారుస్తున్నాయి. వికేంద్రీకరణ ద్వారానే నిజమైన అభివృద్ధి అని మాట్లాడుతున్న ప్రభుత్వాలు అందుకు భిన్నంగా వ్యవహరించడం సిగ్గుచేటు. ●

# ప్రకృతి వైపరీత్యాల పట్ల అవగాహన అవసరం

**రామ కిష్టయ్య సంగనభట్ల**

ప్రపంచవ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకుపడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నాయి. మూడు దశాబ్దాలుగా ఐక్యరాజ్యసమితి అక్టోబరు 13నాడు ప్రకృతి విపత్తుల నివారణ దినోత్సవాల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. విపత్తుల ద్వారా కలిగే ఆర్థిక నష్టాలను తగ్గించుకునే అంశాన్ని నినాదంగా ఐరాస స్వీకరించింది. ఈ సందర్భంగాప్రకృతివైపరీత్యాల గురించి అవగాహన కలిగిఉండడం అత్యంత అవసరం. సహజ, సాంస్కృతి వనరులను ధ్వంసం చేసి ప్రజలకు తీవ్రనష్టం కలిగించే ప్రకృతి పరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు. విపత్తు అనే పదాన్ని ఇంగ్లీష్‌లో డిజాస్టర్ అంటారు. విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. పర్యావరణ స్థితి విచ్ఛిన్నం అవుతుంది. ప్రాణాలను రక్షించడానికి, పర్యావరణాన్ని కాపాడటానికి అవసరమయ్యే అత్యవసర పరిణామమే విపత్తు. భూమి కంపించడం వలన జరిగే వైపరీత్యాలు, జలవైపరీత్యాలు, వడగాలి, అగ్ని, మహమ్మారులు, అంతరిక్షం, ప్రభావాల సంఘటనలు, సౌరజ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది. అలాగే ప్రపంచ యుద్ధాలు, ఉగ్రవాదం, నక్సలిజం, అణుబాంబులు లాంటివి మానవ కారక విపత్తులు విపత్తుల కిందకి వస్తాయి. విపత్తుల వల్ల వరదలు 30శాతం, తుఫానులు 21శాతం కరవులు 19 శాతం, మహమ్మారి వ్యాధులు 15 శాతం, భూకంపాలు, సునామీలు 8శాతం, భూతాపాలు 4శాతం, హిమపాతాలు 11శాతం, అగ్నిపర్వతాలు 1శాతం, కీటకదాడులు 1 శాతం, నష్టాలు సంభవిస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదికల ప్రకారం భారతదేశంలో సంభవించే విపత్తులవల్ల జాతీయ ఆదాయంలో యేటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్ రిపోర్ట్ ప్రకారం భారత్‌లో గత మూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431 రకాల విపత్తులు సంభవించాయి. వీటి ద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగింది. ఇవి ఇప్పటివరకు భారతదేశంలో ప్రపంచంలోనూ ఎక్కువసార్లు, సంభవించిన విపత్తు 'వరదలు'గా ఆ నివేదికపేర్కొంది. ప్రకృతి విపత్తులకు భారత్ అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక కుండబద్దలు కొట్టింది. 20ఏళ్లలో విపత్తుల కారణంగా దేశం 7950 కోట్ల డాలర్లు నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తుల పేరిట 2017 ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ దేశాలు నష్టపోయిన మొత్తంవిలువ 2.9 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకుముందు20ఏళ్ల వ్యవధినష్టాలకంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తులవల్ల నష్టపోతున్న వారిసంఖ్య 211 మిలియన్లు. విపత్తుల భారత్‌లోఏటా 10బిలియన్ల డాలర్ల నష్టంజరుగుతోంది. మనదేశంలో భూమివరదలకు 12శాతం గురవుతోంది. డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ రిపోర్టులప్రకారం దేశంలోని 29 రాష్ట్రాలుఏడు కేంద్రపాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఏదోఒక విపత్తుకు తరచు గురవుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాల నివారణకై, ప్రణాళికలను బడ్జెట్లో ప్రత్యేకంగా పొందుపరచాల్సిన అవసరంఉంది. నష్టం అంచనాలో పౌరసమాజం, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయాలి. ప్రకృతి వ్యవస్థలకు హాని కలగకుండా గొలుసుకట్టు హరితవనాల పెంపకానికి, మడఅడువలపునరుద్ధరణకు ప్రత్యామ్నాయ నవీకరణ నిధులను సమకూర్చాలి. ●

# సమాంతర అధికారులు అవసరమా?

**బి.లలితానంద ప్రసాద్**

సమాజ సమగ్ర ప్రగతికి విద్య పునాది. దానిపైనే వర్తమానం, భవిష్యత్తు ఆధారపడేది. అలాంటి విద్యకు సంబంధించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, వారి స్థాయిలో మౌలిక మార్పులు తెస్తున్నాయి. వీటిలో చట్రం (స్ట్రక్చర్) దగ్గర నుండి బోధనా మాధ్యమం, పాఠ్యాంశాల వరకు ఉన్నాయి. మంచి కొరకు మార్పు ఎప్పుడైనా అవసరమే. తప్పనిసరి. అయితే అంతిమంగా అవి ఎలాంటి పరిణామాలకు, పర్యవసానాలకు దారితీస్తుందన్న విచక్షణ, వివేకాలతో జరగాలి. వీరు తెచ్చిన, చేస్తున్న ఈ మార్పులు ఇవన్నీ ఎంతవరకు వాస్తవ దృక్పథంతో, బహుముఖ సత్ఫలితాలను అందించేవిగా ఉన్నవి అన్నది సందేహాస్పదం. ఇందుకు వీటిపై జరిగిన, జరుగుతున్న వివాదాలు ప్రత్యక్ష నిదర్శనం. ఏ స్థాయిలో ఏ అంశంపై ఎవరు నిర్ణయాలైనా వారికి గల భిన్న ప్రత్యామ్నాయాలపై వాటినాణ్యతపై ఆధారపడి ఉంటుంది. ప్రత్యామ్నాయాలలో అన్ని విధాల ఉత్తమమైనది ఎంచుకోవడమే సరైన నిర్ణయం కాగలదు. ప్రత్యామ్నాయాలు వాటిలో ఉత్తమమైన వాటి ఎంపిక ప్రక్రియలో భాగస్వాములైన వారి ప్రజ్ఞపైన, ప్రజల పట్ల వారి చిత్తశుద్ధి, వృత్తిపట్ల నిబద్ధత ఉంటేనే అది సాధ్యం. వాటికి అనుగుణంగానే తదుపరి అన్ని పర్యవసానాలు, పరిణామాలు ఉంటాయి. ఇలాంటి వాటి అంచనాల్లో ఆలోచనాపరులు, పరిశీలకులు కూడా రాగద్వేషాలకు అతీతంగా ఉండి స్పందించాలి. అన్నింటా విషయం ప్రాధాన్యత ముఖ్యం. ఏకైక ప్రాధాన్యంకావాలి. సమాజ వికాసం, పురోగతిలో ప్రాథమిక విద్య కీలకం. దీని వేళ్ల పటిష్టతపైనే జాతీయ వృక్షం వికసించి పదికాలాలపాటు వర్థిల్లుతుంది. దీనికి సంబంధించి నిరంతరం వస్తున్న మార్పులు, సామాజిక స్పృహగల వారికి భవిష్యత్‌పట్ల భయాందోళన కలిగిస్తున్నాయి. వీటిలో అనేకం తరగతుల విభజన, విలీనం, సిలబస్‌లో మార్పు, బోధనా మాధ్యమం లాంటి వాటిపై ఇప్పటికే సుదీర్ఘ వాదోపవాదనలు జరిగాయి. జరుగుతూనే ఉన్నాయి. ఈ పరంపరలో ఇటీవలరాష్ట్రంలో మండలస్థాయిలో విద్యాధికారులను రెట్టింపు చేసి బాధ్యతలు పంచాలని సరికొత్త నిర్ణయం తెరపైకి వచ్చింది. దీనికి ప్రేరేపించిన కారణాలు ఏమైనా, నేపథ్యం ఎలా ఉన్నా దీనివలన అన్ని విధాల మేలు కన్నా హానీ ఎక్కువ అనేది సర్వత్ర వినిపిస్తున్నది. వీటిపై తప్పక సంబంధిత బాధ్యులంతా దృష్టి పెట్టాలి. ఈ మండల విద్యాధికారుల రెట్టింపు కారణంగా దాదాపు 679 మంది ఎంఈఓలు అదనంగా గెజిటెడ్ అధికారులుగా నియమితులవుతారు. వీరికొరకు అదనంగా అయ్యే భారమంతా సామాన్య ప్రజలు మోయాల్సి ఉంది కదా? వీరివలన ఎలాంటి అదనపు ఉపయోగం ఉండటానికి అవకాశం లేనప్పుడు ప్రజలపై ఈ అదనపు భారం మోపడం భావ్యమేనా? ఇప్పటికే భారీ ప్రభుత్వాలని, వారి యంత్రాంగాన్ని, వాళ్ల అధికారి అనుబడే ప్రతి ఒక్కరిని అన్ని విధాలా మోసేటువంటి సామాన్యుని ఎముకలలోని మూలుగు అరిగిపోయింది. ఇక అదనంగా వీరిని కూడా భరించు శక్తి వారికి ఎక్కడిది? ఒకే ఒరలో ఇరువురు ఎలా ఇముడుతారు? ఇది కొండ నాలుక సామెత కాదా? ఈఎంఇఓల పరిధిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత లాంటి విద్యాసంస్థలు ఉంటాయి. వారి బాధ్యత ప్రాంత పరిధిలోనే పరిమితమై ఉంటుంది. అంచెలంచెల పాలన పర్యవేక్షణలో వారి అంకితభావం, సాధికారత, కార్యాచరణలో, కర్తవ్య నిర్వహణ నైపుణ్యంలో ప్రతిఫలిస్తూనే ఉంటుంది. ప్రస్తుతం వారి పనితీరును పటిష్టత కొరకు మెరుగుపరచి మంచి ప్రమాణాలు తీసుకురావడానికి అన్ని విధాలా ప్రయత్నించాలి. అందుకై తగు రీతిలో మార్పులు తీసుకురావచ్చు. ఇటీవల ప్రభుత్వ పరీక్షల ఫలితాలు, నానాటికీ సిలబస్ పెరిగి ప్రమాణాలు తగ్గటం, ప్రభుత్వ పాఠశాలల నుండి తిరిగి ప్రైవేట్ స్కూళ్లకి పిల్లలు మళ్లడం వాటి అవశ్యకతను సుస్పష్టంగా తెలుపుతున్నాయి. ఇందుకు ప్రతిగా వారికి సమాంతరంగా మరొకరిని బాధ్యతల పంపిణీ పేరుతో తీసుకురావడంలో ఏమాత్రం ఔచిత్యం కనిపించదు. ఇంతేకాక ఈ కారణంగా ఒకే వ్యవస్థలో, ఒకే రంగానికి సంబంధించి, ఒకే విద్యారంగంలో పని చేయాల్సిన వారిని సమాంతరంగా నియమించిన కారణంగా రాబోవు పరిణామాలకు ఎవరు బాధ్యులు? పలురూపాల్లో దైనందిన కార్యాచరణలో పరస్పర ఘర్షణలకు ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ ఈ కారణంగా అవకాశం కల్పించినట్లు కాదా? ఒకసారి ఏర్పడినఈ ఘర్షణ వాతావరణాన్ని ఎవరు ఎంత కాలం సరిదిద్దగలరు? అవకాశవాదులు, స్వార్థపరులు వీటిని స్వప్రయోజనాలకు వృత్తి ఔన్నత్యాన్ని బలిపెట్టి వినియోగించుకోకుండా ఉంటారా? అందువలన వాటిల్లు అరిష్టాలకు ముగింపు ఎప్పుడు? మరోవంక రెండు అధికార కేంద్రాల కారణంగా ఇప్పుడు ఏం జరుగుతున్నదో అన్నింటా నిత్యం చూస్తూనే ఉన్నాం. వాటి దుష్ఫలితాలు వివిధ రూపాల్లో ప్రతి ఒక్కరం అనుభవిస్తూనే ఉన్నాం. ఇవి, ఇలాంటివి ఇక్కడ కూడా పునరావృతం కావనే పూచీ లేదు. వాటి విపరిణామాల దుష్ప్రభావం విద్యావ్యవస్థపై అందునా భవిష్యత్తు పౌరులైన బాలబాలికలపై బహురూపాల్లో పడుతుంది. వీటిని ఆ పసిహృదయాలు ఏవిధంగా ఎదుర్కోగలవు? అది వారిదైనందిన విద్యాభ్యాసాన్ని ఆటంకపరచకుండా ఉంటుందా? ఇలాంటి అనేక బాలల శ్రేయస్సు కోరే మౌలికప్రశ్నలకు బదులేది? రాష్ట్రంలోని నాడు-నేడు పేరుతో మెరుగుపరచిన పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు నిష్పాక్షిక ఆలోచనాపరుల అందరి మన్ననలు పొందాయి. అందుకు ఇలాంటి అనుచిత నిర్ణయాలు ప్రతి బంధకం అవుతాయి. కాబట్టి తప్పక పునరాలోచించాలి. లేకప్రస్తుతం ఉన్నవారికి సహాయకులుగా నియమించి అవసరమైతే ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలి. ఇప్పటికే ఈ నిర్ణయంపట్ల ఎంఈఓలు అందరూ కక్కలేకమింగలేక ఎంతో మదనపడుతున్నారు. వారిని నిస్సహాయ అసంతృప్తి, అసహనం అంతరంగంలో నివురుగప్పి నిప్పులా రగులుతూనేఉంటుంది. అది తప్పక వారి దైనందిన కర్తవ్య నిర్వహణలో ఏదోరీతిలో ప్రతిఫలిస్తుంది. అంతిమంగా ఆక్రీనీడలు అధ్యాపక వర్గంపైన పలువిధాలా ప్రసరింపక మానవు. ఇప్పటికే రాష్ట్రంలో అధ్యాపకులు ప్రభుత్వం పరస్పరం కక్షదారులుగా పలుసందర్భాల్లో వ్యవహరించడం సర్వసాధారణం అవ్వటం విచారకరం. మండల పరిధిలోని మిగతా ఏవిభాగం రెవెన్యూ, డెవలప్‌మెంట్, వ్యవసాయ, ఇంజినీరింగ్ విభాగాల్లోలేని ఈ సమాంతర అధికారులు అవసరంఎంతో కీలకమైన ఈ విద్యాధికారుల విషయంలో ఎందుకు అవసరమైంది? ఈ నిర్ణయానికి నేపథ్యం ఏదైనా ఇవన్నీతప్పక గమనంలోకి తీసుకోవాలి. ఈరంగంలో ఉద్యోగులకు చెందినహక్కులకు సంబంధించి ఏకీకృత సర్వీసు నిబంధనల సమస్యను సహృదయంతో సానుకూలంగా పరిష్కరించాలి. తద్వారా ప్రస్తుత విద్యాప్రమాణాలు, భవిష్యత్తు విద్యావ్యవస్థ పటిష్టత, ప్రమాణాలు, బాలల భవిష్యత్తు మెరుగుపడగల అవకాశంఉంది. ప్రజ్ఞతో కూడిన సరైన ప్రత్యామ్నాయాలలో ఉత్తమమైనవి ఎంచుకొని నిర్ణయాలు తీసుకోవాలి. ●

# ప్రజావాక్కు



## పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్రంలో రోజురోజుకు అరాచక శక్తులు పేట్రేగిపోతున్నాయి. శాంతి భద్రతలను కాపాడటం పోలీసులకు చాలా క్లిష్టంగా మారింది. రాజకీయాల్లోనేరగాళ్ల ప్రభావంపెరిగిపోవడం, వారికి నేతల అండదండలుపుష్కలంగా ఉండటంతోపోలీసులు కూడా కొంత ఒత్తిడి, పక్షపాత ధోరణితో విధులు నిర్వహించవలసిన దుస్థితి దాపురించింది. ఈ క్రమంలో ఈ సంఘవ్యతిరేక శక్తుల మధ్య వాటాల్లో తేడాలువచ్చి ఘర్షణలు, హత్యల వరకు వెళ్లిన వార్తలు వింటున్నాం. పోలీసులు ఏదోఒక వర్గంవైపు కొమ్ము కాయడం, ఆపై వారిపైనే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్న వార్తలు చూస్తున్నాం. ప్రజల్లో కూడా పోలీసు వ్యవస్థపై నమ్మకంపోయింది. పోలీసులు ఇప్పటికైనా నిష్పక్షపాతంగా, నిజాయితీగా విధులు నిర్వహిస్తే వారికి, సమాజానికి కూడా మేలు జరుగుతుంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## పేదల బియ్యం దళారులపాలు

ప్రజాపంపిణీవ్యవస్థ ద్వారా ఇంటింటికి రేషన్‌పంపిణీ చేస్తున్నా అక్రమదందాకు అడ్డుకట్ట పడడం లేదు. రాష్ట్రప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా కిలోబియ్యం రూ.1కి రాయితీపై అందిస్తుంటే కొంతమంది లబ్ధిదారులు వీటిని తీసుకున్న వెంటనే కిలో రూ.10 నుంచి రూ.12కు విక్రయిస్తున్నారు. దీంతో ప్రతినెలా రూ. కోట్లువిలువ చేసే పేదల బియ్యం పక్కదారి పడుతుంది. పౌరసరఫరాల సంస్థ డిటీల పర్యవేక్షణ కొరవడడంతో ఈ బియ్యం బేరాలన్నీ వీధుల్లోనే సాగుతున్నాయి. ఇలా కొనుగోలు చేసిన బియ్యాన్ని దళారులు, మిల్లులకు తరలిస్తున్నారు. రేషన్ బియ్యాన్ని అమ్మినా, దళారులు కొనుగోలు చేసినా, అక్రమంగా తరలిస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేయాలి. అటువంటి వారి బియ్యం కార్డులను రద్దుచేయాలి. బియ్యం అక్రమ నిల్వలపై దాడులు చేసి రేషన్ అక్రమాలకు కళ్లెం వేయాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## డొక్కు బస్సులు

రాష్ట్రంలో బస్సు ప్రయాణం అంటేనే ప్రజలు హడలెత్తుతున్నారు. కాలం చెల్లిన బస్సులు, అధ్వానపు రోడ్లతో గమ్యం చేరతామో లేదో తెలియని పరిస్థితి. గమ్యం చేరే వరకు అసలు ప్రాణాలుంటాయా అన్న భయంతో ప్రయాణాలు సాగించవలసిన దుస్థితి నెలకొంది. ఎప్పుడు దుర్వార్త వినవలసి వస్తుందో అన్న భయంతో ప్రజలు కాలం వెళ్లదీస్తున్నారనడంలో అతిశయోక్తిలేదు. ఇంతటి అసమర్థ పాలన గతంలో ఎన్నడూ చూడలేదు..

-జి. భారతీదేవి, ఏలూరుజిల్లా

## నగరాల పేర్లని మార్చండి

నిజాం పాలనకి పూర్వంనుండే తెలంగాణలోని ప్రతి నగరానికి, గ్రామానికి ఒక చారిత్రక నేపథ్యం ఉంది. మనదేశానికి స్వాతంత్ర్యంలభించిన అనంతరం దేశంలోని రాజధానుల పేర్లతోపాటు చారిత్రాత్మక ప్రాంతాల పేర్లని కూడా మార్చలన్న డిమాండ్ వచ్చింది. టిఆర్ఎస్ పేరును ఇటీవల బిఆర్ఎస్‌గా మార్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలోని జిల్లాల, నగరాలపేర్లను మాత్రం మార్చలేకపోతున్నాడు. చరిత్ర, సాంస్కృతిక ఉద్యమం తోనే తెలంగాణ సాకారం అయిందన్న విషయాన్ని నేడు ముఖ్యమంత్రి మర్చిపోవడం శోచనీయం. ఇటీవల తెలంగాణ విమోచన దినోత్సవాన్ని, స్వాతంత్ర్య వజ్రోత్సవాల్ని అధికారికంగా నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వంనిజాం పాలన నాటి నగరాల పేర్లని కూడా మార్చడంపై ఆలోచిస్తే బాగుంటుంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## అణుముప్పు తప్పదేమో?

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఉప్పుమీద నిప్పులా రగులుతూనే ఉంది. పంతాలకు పట్టింపులకుపోయి మనవత్వాన్ని మరచినట్టున్నారు. ఆయాప్రాంతాల ప్రజలు ఆదుష్ప్రభావానికి గురవుతూనే ఉన్నారు. అమెరికా ఆధిపత్యధోరణితో తనదికాని ప్రాంతాలలో వేలు పెడుతూ తన వ్యాపారాభివృద్ధి దుగ్ధతో ఉక్రెయిన్‌కు మారణాయుధాలను సరఫరా చేస్తూ ఆ పిల్ల దేశాన్ని పిడుగులా తయారు చేస్తూ యుద్ధానికి ఆజ్యం పోస్తూ నంగనాచి మాటలతో ప్రపంచాన్నే తప్పుదోవ పట్టించడానికి చూస్తుంది. దీన్ని ఆసరాగా చేసుకొని తన ఉనికిని కాపాడుకోవడానికి వ్యూహాత్మక అణు యుద్ధం చేయడానికి సిద్ధమవుతున్నట్లు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించాడు. దీనిమూలంగా అణు యుద్ధం తప్పదేమో ననిపిస్తుంది. మేలుకొని రాజీపడకపోతే రానున్నకాలంలో ఆహారోత్పత్తి పూర్తిగా పడిపోవచ్చు.

-డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

## అగ్ర రాజ్యంగా ఎదగాలి

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అభివృద్ధి చెంది అమెరికా లాంటిఅభివృద్ధి చెందిన అగ్రరాజ్యంగా ఎదగాలి. భారతదేశం అవినీతి, ఆధిపత్యం, అక్రమాలను విడనాడి, ప్రజాప్రతినిధులు స్వార్థ ప్రయోజనాలను మానుకుంటే అభివృద్ధి సాధ్యపడుతుంది. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల్లో సమస్యలను అధిగమించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. అప్పుడే దేశం అభివృద్ధి చెంది అగ్రరాజ్యంగా ఎదుగుతుంది..

-డి.చాంద్‌బాషా, కర్నూలు

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గుంటూరు వార్త





## గుంటూరు డిఆర్‌ఎంగా రామకృష్ణ బాధ్యతల స్వీకారం

గుంటూరు అర్బన్, అక్టోబర్ 12, ప్రభాతవార్త : గుంటూరు డివిజన్ నూతన రైల్వే మేనేజర్‌గా చెన్నైకు చెందిన ఎం.రామకృష్ణ బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.ఆయన గతంలో చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ నందు చీఫ్ ఎలక్ట్రికల్ జనరల్ ఇంజనీర్‌గా పనిచేసి గుంటూరు నూతన డిఆర్‌ఎంగా బదిలీపై వచ్చారు.ప్రస్తుతం పనిచేస్తున్న డిఆర్‌ఎం మోహన్‌రాజా బదిలీ కాబడ్డారు.రామకృష్ణ మద్రాసు ఐఐటిలో బిటెక్ పూర్తిచేసిన ఆయన ఇండియన్ రైల్వే సర్వీస్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ 1991 బా ్యచ్‌కు చెందిన అధికారి ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా ఆయన గతంలో అరక్కోణం,పాండిచ్చేరి,పాల్ ఘాట్,తాంబరం,త్రివేండ్రం,తిరుచిరాపల్లి,చెన్నై తదితర ప్రాంతాల్లో వివిధ హోదాల్లో సమర్థవంతంగా పనిచేశారు.ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన అనంతరం డిఆర్‌ఎం రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ రైల్వే ప్రయాణీకుల భద్రతకు అధిక ప్రాధాన్యమిచ్చి,డివిజన్ పరిధిలో రైళ్ళు ఆలస్యం కాకుండా నిర్ణీత సమయాల్లో నడిచేలా చర్యలు చేపడతానన్నారు.అలాగే గుంటూరు డివిజన్‌ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించి రెవెన్యూ పెంపుకు తనవంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా నూతన డిఆర్‌ఎం రామకృష్ణకు రైల్వే డివిజన్ అధికారులు,ఉద్యోగులు పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు.

## పాతగుంటూరు స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ



గుంటూరు క్రైం, అక్టోబరు 12, ప్రభాతవార్తః గుంటూరు జిల్లా ఎస్పీ అరిఫ్ హాఫీజ్ బుధవారం పాతగుంటూరు పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శిం చారు. స్టేషన్ పరిసరాలను, లాకప్ గది, రిసెప్షన్ కౌంటర్, రికార్డులను పరిశీలించారు. స్టేషన్‌లో నమోదవుతున్న కేసుల గురించి ఆరా తీశారు. స్టేషన్‌తో పాటుగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సీఐ వాసుకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న వివిధ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమైన కేసులను త్వరతగతిన దర్యాప్తుచేయాలని కోరారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులపట్ల మర్యాదగా మెసలుకోవాలని సూచించారు. అలాగే మెబైల్ సెక్యూరిటీ చెక్ డివైజ్ పరికరం పనితీరు అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో నిఘా పెంచాలని ఆదేశించారు. ఎస్పీ వెంట ఈస్ట్ డీఎస్పీ సీతారామయ్య, ఎస్‌బీ సీఐ నరసింహారావు, సీసీ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



సమాచార హక్కుచట్టం వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ రేపాల శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి





హాజరైన విద్యార్థినులు



జిల్లాలో అభివృద్ధి , సంక్షేమంపై వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి సమీక్ష నిర్వహించిన చిత్రం

## ప్రభుత్వ పథకాలకు ఇ-కెవైసి తప్పనిసరి



గుంటూరు, అక్టోబరు 12, ప్రభాతవార్తః ప్రభుత్వ పథకాలకు ఇ-కెవైసి తప్పని సరి. గుంటూరు జిల్లాలో ఇ-కెవైసి 98.4 శాతం పూర్తయినట్లు జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు వీఏఏలు, వీఆర్వోలు సంయుక్తంగా ఇ-కెవైసి నమోదులో పాల్గొన్నారు. జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో 2,91,676 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఈనెల 14లోపు ఇ-కెవైసి కోసం మిగిలిన రైతులు వేలిముద్రలు వేయాల్సి ఉంది. రైతు సోదరులు పంటల బీమా, పంట కొనుగోలు తదితర వాటికి అర్హత పొందాలంటే బయోమెట్రిక్ వేలిము ద్రలు తప్పనిసరి. ఇ-కెవైసి రైతుల జాబితాలను ఈనెల 17న నుంచి సామాజిక తనిఖీల నిమిత్తం రైతు బరోసా కేంద్రాల్లో ఉంచుతాం. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోంది. రైతులు తమ ప్రాంతంలోని రైతు భరోసా కేంద్రాలను సందర్శించి ఇ- క్రాప్ వివరాలను సరిచేసుకోవాలని డీఏవో ఈ సందర్భంగా కోరారు.

## విశ్వబ్రాహ్మణుల సమస్య చెప్పినా సీఎం దృష్టికి తీసుకెళ్తా

గుంటూరు అర్బన్, అక్టోబర్ 12, ప్రభాతవార్త : రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి విడదల రజని పేర్కొన్నారు.బుధవారం ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ సంఘీయులు మంత్రి విడదల రజని ని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలు



ఆమెకు వివరించారు.ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ సీఎం జగన్ తన పాదయాత్రలో స్వర్ణకారులను ఉద్దేశించి తమ ప్రభుత్వం అధికారంలోనికి వస్తే విశ్వబ్రాహ్మణులు మాత్రమే మంగళ సూత్రాలను తయారు చేసేలా హక్కు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు.పోలీసుల వేదింపులు లేకుండా ఇప్పుడున్న చట్టానికి సవరణలు చేస్తామని చెప్పారన్నారు.అలాగే విశ్వబ్రాహ్మణులు ఎమ్మెల్సీ సీటు కేటాయించి చట్టసభలో ప్రాతినిధ్యం కల్పిస్తామని వాగ్దానం చేశారన్నారు.నాడు జగన్ ఇచ్చిన హామీలపై సంతోషం వ్యక్తం చేసిన విశ ్వబ్రాహ్మణులు ఆయనకు అండగా నిలిచారని స్పష్టంచేశారు.కానీ ప్రభుత్వం ఏర్పడి మూడేళ్ళు దాటినా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని పావులూరి ఆవేదన వ్యక ్తంచేశారు.అనంతరం మంత్రి రజని సానుకూలంగా స్పందిస్తు విశ్వబ్రాహ్మణులకు వైకాపా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా మంత్రి విడదల రజనిని విశ్వబ్రాహ్మణ సంఘ నేతలు దుశ్శాలువాతో సన్మానించి సమైఖ్యతా స్ఫూర్తి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు ఎం.శివబ్రహ్మం,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వరాచారి,రాష్ట్ర ఉపాధ్యక్షులు గట్టి శ్రీనివాసరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రయ్య,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో డెంగ్యూ జ్వరాలపై వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి

# ఏం సమాధానం చెప్తారు

చిలకలూరిపేట, అక్టోబరు12,ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రబలుతున్న డెంగ్యూ జ్వరాలపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఏమి సమాధానం చెప్తారని మాజీ మంత్రి ప్రత్తిపాటి ప్రశ్నించారు. దేశంలోనే అత్యుత్తమ వైద్య విధానం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెటా ్టరంటూ ప్రచార ఆర్భాటాలు చేస్తున్న ఆరోగ్యశాఖ మంత్రి నియోజకవర్గ పరిధిలోని కొండవీడు గ్రామంలో 35 సంవత్సరాలు దళిత యువకుడు డెంగ్యూ జ్వరంతో చనిపోతే

**-మాజీమంత్రి 'ప్రత్తిపాటి' సూటిప్రశ్న**
**చిలకలూరిపేట ఆటోనగర్‌లో గతంలో చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడు చేసిందేమీలేదు..**
**రాష్ట్రంలోని రోడ్లపై ప్రజలు నడిచే పరిస్థితి ఏదీ?**
**మూడు రాజధానుల అంశంపై రాజీనామా చేసి ఎన్నికలకు సిద్ధమా?**

తాను స్వయంగా వెళ్లి పరామర్శించి వచ్చానని ప్రత్తిపాటి బుధవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. కావాలంటే ఆరోగ్యశాఖ మంత్రి కూడా వెళ్లి పరామర్శించి అక్కడ పరిస్థితిని తెలుసుకోవచ్చునని తెలిపారు. పంచాయితీలలో శానిటేషన్ పరిస్థితి దీనావస్థలో ఉందని, శానిటేషన్ లేకపోవటం వల్లనే గ్రామాలలో దోమలు విచ్చలవిడిగా పెరిగిపోయి ప్రజలు డెంగ్యూ జ్వరాల బారిన పడుతున్నారని ప్రత్తిపాటి విమర్శించారు. కొన్ని వందల ప్రొసీజర్లు ఆరోగ్యశ్రీలో చేర్చామంటూ ఆర్భాటాలకు పోతున్న ఆరోగ్యశాఖ మంత్రి విచ్చలవిడిగా ప్రబలిపోతున్న డెంగ్యూ



జ్వరాలను ఎందుకు కంట్రోల్ చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పంచాయితీలకు ఇస్తున్న నిధులను రా ష్ట్ర ప్రభుత్వం లాగేసుకోని పంచాయితీలకు నిధులు లేకుండా చేయటంవలన అక్కడ పారిశుధ్యం లోపించిందని, దానికారణంగా డెంగ్యూ జ్వరాలు గ్రామాలలో పెరిగిపోతున్నాయని ఆయన అన్నారు. దీనికి భాధ్యత ముఖ్యమంత్రి జగన్, ఆరోగ్యశాఖ మంత్రి వహించాలన్నారు. చిలకలూరిపేటలో టిడిపి హయాంలో తాను మంత్రిగా పనిచేసినప్పుడు ఆటోనగర్‌లో చేసిన అభివృద్ధి తప్ప ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో అభివృద్ధి చేసింది ఏమీలేదని ప్రత్తిపాటి అన్నారు. ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో ఆటోనగర్ అభివృద్ధికి ఎంత ఖర్చు పెట్టారో లెఖ్ఖ చెప్పాలని స్థానిక మంత్రిని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. 2019 ఎన్నికల ముందు ఇప్పుడు కేటాయించిన స్థలం కన్నా మంచి స్థలాన్ని సొంత డబ్బులతో కొని ఇస్తానని ముస్లిం సోదరులను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని గెలిచిన తరువాత ఇప్పటివరకూ ఆ స్థలాన్ని ఎందుకు కొనివ్వలేదని ప్రశ్నించారు. అది చేయ్యకపోగా తాను తీసుకువచ్చిన ఆటోనగర్‌ని కూడా అభివృద్ధి చేయలేదని ప్రత్తిపాటి విమర్శించారు. నియోజకవరా ్గనికి మూడున్నర సంవత్సరాల కాలంలో కొత్త ప్రాజెక్టులు తీసుకురాకపోగా అప్పుడు తీసుకువచ్చిన ప్రాజెక్టులు కూడా ఇంతవరకూ పూర్తి చేయలేకపోవడం చేతకాని తనం తెలియచేస్తుందని ప్రత్తిపాటి అన్నారు. మూడు రాజధానుల విషయంలో వైసిపి శాసనసభ్యులందరూ రాజీనామాచేసి ఎన్నికలకు సిద్ధమా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. మూడు రాజధానుల అంశంపై రాజీనామాలు చేసి ఎన్నికలకు రాలేరు. మీకు అ ధైర్యం ఎలాగూ లేదు. కనీసం ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 17 నియోజకవర్గలలో ఉన్న వైసిపి శాసనసభ్యులు రాజీనామాలు చేసి ఎన్నికలకు సిద్ధం కావాలని ప్రత్తిపాటి సవాల్ విసిరారు. మూడు రాజధానుల పేరుతో ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి వ్యవస్థలకు, వ్యవస్థలకు మద్య చిచ్చు పెట్టి కాలం గడుపుతున్నారని ప్రత్తిపాటి విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రోడ్లపై ప్రజలు కానీ, వాహనాలు కానీ నడిచే పరిస్థితి లేకుండా పోయిందని ప్రత్తిపాటి విమర్శించారు. టిడిపి ప్రభుత్వం హయంలో వేసిన రోడ్లేకాని, మూడున్నర సంవత ్సరాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క రోడ్డునైనా వేసారా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5 కోట్ల మంది ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని, ఎప్పుడెప్పుడు ఈ ప్రభుత్వాన్ని దించుదామా అని ఆలోచనలో ప్రజలు ఉన్నారని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలిపారు.



గడపగడపకు కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలో పర్యటించి ప్రభుత్వ పథకాల ప్రచార పత్రాలను అందజేస్తున్న మంత్రి రజనీ (చిలకలూరిపేట-ప్రభాతవార్త)

## రాజధానిలో భూమిలేని నిరుపేదలకు 3 నెలల నిరుపేద పరిహార భృతి ఫించన్లు



తుళ్లూరు, అక్టోబర్12, ప్రభాతవార్తః రాజధానిలో భూమిలేని నిరుపేదలకు ప్రతి నెలా ప్రభుత్వం పంపిణీ చేసే నిరుపేద పరిహార భృతి 3 నెలలుగా చెల్లించలేదని వాటిని విడుదల చేయాలని సీఎం జగన్‌ను కోరగా తక్షణమే స్పందించి రూ.14.7 కోట్లు విడుదల చేశారన్నారు. సీఎఫ్‌ఎంఎస్‌కు బిల్లులు చేరాయని, త్వరలో లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, తాడికొండ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. ఈ నెల 10వ తేదీన సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో రాజధానిలో భూమిలేని నిరుపేదలకు జీవవ భృతి జాప్యం కారణంగా ఇబ్బందులు పడుతున్నారని సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన సీఎం జగన్ నిధులు తక్షణమే విడుదల చేయడమే కాకుండా ఇకపై సామాజిక ఫించన్లతో పాటే జీవన భృతి కూడా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారన్నారు. పేదల సమస్యల పట్ల వెంటనే స్పందించిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు డొక్కా స్పష్టం చేశారు.

## విద్యార్థులకు నూతన పద్ధతిలో పరీక్షలు

గుంటూరు విద్య, అక్టోబర్ 12, ప్రభాతవార్త : నూతన విద్యావిధానంలో భాగంగా పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం ఈ విద్యాసంవత ్సరం నుంచి కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టింది.వచ్చే నెలలో జరగాల్సిన ఫార్మటివ్ అసెస్మెంట్ -1 పరీక్షను ఈ విధానంలో నిర్వహించనున్నారు.గతంలో 1నుంచి 10వ తరగతి విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా ప్రశ్నా పత్రాలు ఇచ్చి జవాబులు రాయించేవారు.ఈ సారి 1నుంచి 8వ తరగతి విద్యార్థులకు కొత్త విధానంలో ఓఎమ్మార్ షీట్లలో జవాబులు రాయాల్సి ఉంటుంది.9,10తరగతుల విద్యార్థులకు మాత్రం పాత విధానంలోనే పరీక్షలు జరగనున్నాయి.

**--నూతన పరీక్షా విధానం ఇలా...**

ప్రస్తుతం ప్రభుత్వం ఎస్ఎఎల్ (సపోర్టింగ్ ఆంధ్రా లెర్నింగ్ ట్రైనింగ్), ఈఐ (ఎడ్యుకేషనల్ ఎసన్షియల్స్)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.ఇందులో భాగంగా ఓఎమ్మార్ షీట్ల ద్వారా పరీక్ష నిర్వహిస్తారు.ఒక్కో సబ్జెక్టుకు 20మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు.ఒకో ్క సబ్జెక్టులో 15బిట్లు ఉంటాయి.మరో 5మార్కులకు ప్రశ్నలు ఉంటాయి.ఏబిసీడీల్లో జవాబులు గుర్తించాల్సి ఉంటుంది.మిగిలిన ఐదింటికి ప్రశ్నాపత్రం ఇస్తారు.వీటికి విద్యార్థులు జవాబులు రాయాల్సి ఉంటుంది.1నుంచి 8వ తరగతి వరకు అన్ని సబ్జెక్టులకు కలిపి ఒకే ఓఎమ్మార్ షీటు ఉంటుంది.మొదటిరోజు పరీక్షానంతరం ఉపాధ్యాయుడికి షీటు ఇవ్వాలి,తర్వాత రోజు జరిగే పరీక్ష అప్పుడు అతనికి మళ్ళీ ఓఎమ్మార్ షీటు ఇస్తారు.అప్పుడు ఈ సబ్జెక్టుకు సంబంధించిన కాలమ్‌లో జవాబులు గుర్తించాల్సి ఉంటుంది.9,10 విద్యార్థులకు పాత పద్దతిలోనే పరీక్షలు నిర్వహించనున్నారు.

**--సామర్థ్యం అంచనాకు కసరత్తు :**

విద్యార్థులకు ఇప్పటికే బేస్‌మెంట్ ఎసెస్మెంటు నిర్వహించారు.వీరికి ఓఎమ్మార్ షీట్లలో పరీక్షలపై శిక్షణ ఇస్తున్నామని అధికారులు చెబుతున్నారు.ఈ పరీక్ష అనంతరం ఓఎమ్మార్ షీట్లను ఈఐకు అందజేసి స్కానర్ల ద్వారా మారు ్కలు కేటాయిస్తారు.వీటిని ఫార్మటివ్ అసెస్మెంటు-1 పరీక్షల మార్కులుగా నమోదుచేస్తా ్తరు.ఈ పరీక్షల అనంతరం క్లాస్‌రూమ్ బేస్‌మెంట్ ప్రోగ్రాం కింది విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసేలా కసరత్తు చేస్తున్నారు.

## యార్డుకు 42వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు,అక్టోబర్ 12,ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 42,585 బస్తాల మిర్చి బుధవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 42,872 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 8,614 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.7,500నుంచి 25,200వరకు,ఐదవ నంబర్ రకం రూ.16,700నుంచి 26,500 వరకు,341 నంబర్ రకం రూ.11,500 నుంచి 27,500 వరకు, తేజ రకం రూ.8,000నుంచి రూ.23,500వరకు, బాడిగి రూ.11,300 నుంచి 26,500వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.13,000 వరకు ధరపలికింది.

## అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### - జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

**పొన్నూరు, అక్టోబరు 12,ప్రభాతవార్త:** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఆయా శాఖల్లో చేపట్టాల్సిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి బుధవారం జరిగిన వీడియో కాన్ఫరెన్సులో ఆయన ఆయా శాఖల వారీగా అభివృద్ధి కార్యక్రమాల తీరును అడిగి తెలుసుకొన్నారు.



వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న మండలస్థాయి అధికారులు

అన్నిశాఖలు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధిని పరుగులు పెట్టించవచ్చన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరం అన్నిశాఖల అధికారులపై ఉందన్నారు. ఈ సందర్భంగా నాడు-నేడు పనులు, గృహనిర్మాణానికి సంబంధించిన పనులు,ఓటర్ల జాబితా తయారీ, రెవెన్యూకు సంబంధించిన పలు అంశాలు, వ్యవసాయశాఖ పరిధిలో అమలవుతున్న వాటిపై సుదీర్ఘంగా సమీక్ష చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్సులో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాథ్, మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్, ఎంపిడిఓ బిఎం శేషమాంబ, గృహనిర్మాణశాఖ ఎఈ రాజశేఖరరెడ్డి, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువే లక్ష్యం కావాలి

### -తెనాలి డియస్పీ డాక్టర్ కె.స్రవంతిరాయ్

**పొన్నూరు, అక్టోబరు 12,ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి చదువే లక్ష్యంగా ముందుకు సాగాలని తెనాలి డియస్పీ డాక్టర్ కె.స్రవంతిరాయ్ సూచించారు. చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం తరగతులను బుధవారం ప్రారంభించారు. ఈ




మాట్లాడుతున్న తెనాలి డియస్పీ కె.స్రవంతిరాయ్

సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ముప్పాళ్ళ జనార్ధన్ అధ్యక్షతన జరిగిన తల్లిదండ్రులు, విద్యార్థుల సమావేశంలో స్రవంతిరాయ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కష్టపడి, ఇష్టపడి చదివినప్పుడే విద్యార్థులు లక్ష్యాన్ని సాధించడం జరుగుతుందన్నారు. చెడు స్నేహాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్ గేమ్స్ జోలికి వెళితే విద్యార్థులు నష్టపోతారని ఆమె హెచ్చరించారు. విద్యార్థుల్లోని ప్రయోజకత్వం వారి స్థాయిని పెంచుతుందన్నారు. కష్టపడి పెంచి, చదివించిన తల్లిదండ్రులను విస్మరించవద్దన్నారు. వారి మంచి చెడులను శ్రద్ధగా పట్టించుకోవాలన్నారు. సమాజం గౌరవించే విధంగా విద్యార్థులు ఎదుగుదల ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డాక్టర్ రావిళ్ళ వెంకట కృష్ణయ్య, వైస్ ఛైర్మన్ గొట్టిపాటి మస్తాన్‌చౌదరి, డైరెక్టర్ మాలెపాటి శ్రీనివాస్, చేబ్రోలు సిఐ సత్యనారాయణ, అన్నదాత మణి, మోహన్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.15.16లక్షలు ఆదాయం

**పొన్నూరు, అక్టోబరు 12,ప్రభాతవార్త:** పట్టణంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో స్వామివారికి భక్తులకు సమర్పించి కానుకలను బుధవారం లెక్కించారు. దేవాలయంలోని అన్ని హుండీలను తెరచి ఒకచోటకు చేర్చి లెక్కించారు. మూడు నెలల కాలానికి రూ.15.16లక్షలు ఆదాయం సమకూరిందని కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమాన్ని సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ పర్యవేక్షించారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయం

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, అక్టోబరు 12,ప్రభాతవార్త:** సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని శలపాడు గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి తిరిగి ఆయా కుటుంబాలకు జరిగిన లబ్దిని తెలియజేశారు. ఈ సందర్భంగా అందుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమనే లక్ష్యంతో మనబడి నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పిల్లలను బడికి పంపేందుకు కొంతమంది తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా ఉండకూడదనే ఉద్దేశంతోనే అమ్మఒడి పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ రాష్ట్రంలో



గడపగడపకు కార్యక్రమంలో సమస్యలు తెలుసుకొంటున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తదితరులు

85శాతం ఉన్న పేద వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే నవరత్నాలను ప్రవేశపెట్టి నేరుగా వారి ఖాతాల్లోకి నగదును బదిలీ చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ప్రభుత్వ పథకాల్లో అవినీతి తాండవించిందన్నారు. అయితే జగన్మోహనరెడ్డి పాలనలో పథకాల లబ్ది నేరుగా లబ్దిదారులకు చేరుతుందన్నారు. విశ్వసనీయతకు, పారదర్శతకు నిదర్శనమే జగన్మోహనరెడ్డి ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

## నూతన చరిత్రకు సాక్షీభూతంగా రాహుల్ భారత్ జోడో యాత్ర

**పొన్నూరు, అక్టోబరు 12,ప్రభాతవార్త:** నూతన చరిత్రకు సాక్షీభూతంగా రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. రాహుల్‌గాంధీ చేస్తున్న జోడో యాత్రకు మద్దతుగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంఘీభావంగా బైక్‌ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఈ బైక్‌ర్యాలీ జరిగింది. బిజెపి ప్రభుత్వం సాగిస్తున్న విద్వేషాగ్నికి దేశ ప్రజల్లో పెరుగుతున్న అభద్రతాభావనలు రూపుమాపి, ప్రజల మనసుల్ని కలిపి దేశ అస్తిత్వానికి భిన్నత్వంలో ఏకత్వ భావనను పెంపొందించేందుకు కాన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ చేపట్టిన యాత్ర విజయవంతమవుతుందన్నారు. రాహుల్ యాత్రకు మద్దతుగా



ప్రజలు వస్తున్నారంటే బిజెపిపై ఎలాంటి వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. ఈ సందర్భంగా ఐలాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి, పాత పొన్నూరులోని ఇందిరాగాంధీ విగ్రహానికి ఐలాండ్ సెంటర్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ కాలేషా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలికొండ రవిబాబు, పట్టణాధ్యక్షుడు తాడిశెట్టి సాంబయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కూరపాటిసతీష్, చేబ్రోలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండలినేని కోటయ్య, తోట నాగరాజు, బాషా, నజీర్, జాఫర్, జక్కా రవి పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## పోలీసు సిబ్బంది అవసరాలను అంచెలంచలుగా పూర్తి చేస్తాం

### -జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

**బాపట్ల, ఆక్టోబర్12, ప్రభాతవార్త:** నూతనగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో పోలీసుసిబ్బ ంది అవసరమైన సదుపాయలను సాద్యమైనంత త్వరలో పూర్తి చేయడంజరుగుతుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్




నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌నుప్రారంబిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

తెలిపారు. స్థానిక ఎఆర్ ప్రధాన కార్యాలయం అవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన మినరల్‌వాటర్ ప్లాంట్‌ను బుధవారం ఆయనప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ పోలీసు సిబ్బ ంది మంచి నీటిసమస్యతో ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని గమనించి సమస్యనుపరిష్కరించడానికి మినలర్‌వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా ఎఆర్‌సిబ్బంది, పోలీసువిభాగంలో పనిచేసే వారి కుటుంబాలకు మంచినీటి సమస్య తీరుతుందన్నారు. రాబోయే రోజుల్లో పోలీసు సిబ్బంది కుటుంబాలుపెరిగే అవకాశం ఉన్న ందున సిబ్బ ందికి అవసరమైన వసతులు కల్పించడంలో రాజీ పడే ప్రశక్తి లేదన్నారు. బాపట్ల పట్టణంలో పనిచేసే పోలీసు సిబ్బంది కుటుంబ అవసరాల నిమిత్తం వాటర్ ప్లాంట్‌ను వినియోగించుకోవాలనిఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి పి.మహేష్, బాపట్ల డిఎస్పీ ఎ.శ్రీనివాసరావు, చీరాల డిఎస్పీ పి.శ్రీకాంత్, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ ఎ.శ్రీనివాస్, టౌన్ సిఐ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబి టోల్‌ఫ్రీ నెంబర్ 14400 గురించి అవగాహన పెంచుకోవాలి

**బాపట్లరూరల్, ఆక్టోబర్12, ప్రభాతవార్త:**
ఎసిబి టోల్‌ఫ్రీ నెంబర్ 14400 గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని సేవలు సద్వినియోగంచేసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. స్థానికి జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్ అదేశాల మేరకు రాష్ట్ర డిజిపి కెవి రాజెంద్రనాద్‌రెడ్డి సూచనలకుఅనుగుణంగా అన్ని పోలీసుస్టేషన్‌లలో, పోలీసు అధికారుల కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ టోల్‌ప్రీనెంబర్ 14400 కూడిన పోస్టర్లను అన్ని పోలీసు స్టేషన్‌లలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అవినీతి లంచగొండి తనం నిరోధించెందుకు



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

తీసుకున్న చర్యల్లో బాగంగా టోల్‌ఫ్రీ నెంబర్ 14400ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఏ ప్రభుత్వ శాఖకు చెందన ప్రభుత్వ అదికారి లంచం అడిగితే తక్షణమే ఈ నెంబర్‌కు ఫోన్‌చేసి యాంటి కరప్షన్ బ్యూరోకు సమాచారం అందించాలన్నారు. దీని ద్వారా సంబందిత ప్రభుత్వ అధికారిపై తగు చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ టోల్‌ఫ్రీ నెంబర్ ప్రతి ఒక్క పౌరుడు అవగాహన కల్గి ఉండాలనే ఉద్ధేశ్యంతో జిల్లాలోని ప్రతి పోలీసు స్టేషన్ , పోలీసు కార్యాలయాల్లోకి వచ్చే ప్రజలందరికి కనపడే విధంగా టోల్‌ఫ్రీ నెబర్ 14400 పోస్టర్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆయనకోరారు. లంచం తీసుకోవడం ఎంత నేరమో లంచం ఇవ్వడానికి ప్రోత్సహించడం కూడా అంతే నేరమని ఆయన తెలిపారు. ఈ టోల్‌ఫ్రీ నెంబర్ గురించి ప్రజల్లోకి అవగాహన కల్పించడం కోస ం గ్రామ, వార్డు సచివాలయ మహిళా పోలీసుల ద్వారా విశృత ప్రచారం చేయాలని ఆయన అదేశించారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**రేవల్లె, ఆక్టోబర్13, ప్రభాతవార్త:** వార్డులో మౌళిక సదుపాయాల కల్పనకు వైసిపి ప్రభుత ్వం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్మన్ కట్టా మంగాసుబ్బారావు తెలిపారు. పట ్టణంలోని 10వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణానికి బుధవారం మున్సిపల్ చైర్మన్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కట్టా మంగా సుబ్బారావు మాట్లాడుతూ పట్టణం



లోని అన్ని వార్డులో అవసరమైన మేరకు సిసిరోడ్డు నిర్మాణాలు చెపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్ వీరెళ్ళ లక్ష్మిప్రసన్న అంజిబాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులుపాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఆలోచనా విధానాలను పెంపొందించాలి

**పొన్నూరు, అక్టోబరు 12,ప్రభాతవార్త:** విద్యార్థుల్లో అభివృద్ధికి సంబంధించిన సొంత ఆలోచనలు చేసే విధంగా ఉపాధ్యాయులు వారిని సిద్ధం చేయాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ కోరారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి ఉపాధ్యాయులకు నిర్వహించిన రెండు



రోజుల శిక్షణాకార్యక్రమాన్నిఎంఈఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా శోభాచంద్ మాట్లాడుతూ మండల రీసోర్స్‌పర్సన్లు ఇచ్చే శిక్షణను ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకొని విద్యార్థులను కార్యోన్ముఖులుగా తీర్చిదిద్దాలన్నారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులు అభివృద్ధి చెందుతున్న సమాజానికి అనుగుణంగా వారు సొంతంగా ఆలోచలన ద్వారా నైపుణ్యాలను సాధించే విధంగా చూడాలన్నారు. రీసోర్సు పర్సన్లు బి.నాగేశ్వరరావు, కె.నరేంద్ర ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.

## అధ్వాన్నంగా రహదారులు

### - ఇబ్బందులు పడుతున్న వాహదారులు

**పొన్నూరు, అక్టోబరు 12,ప్రభాతవార్త:** పట్టణంలోని జీబీసి రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా ధ్వంసం అయింది. మరీ ముఖ్యంగా మునిసిపల్ కార్యాలయం నుంచి ఐలాండ్ సెంటర్ వరకు మధ్యలో అక్కడక్కడా తారు లేచిపోయి గుంతల మయంగా మారింది. ఇటీవల రోడ్లపై అతి భారీ వాహనాలు ప్రయాణించడం కూడా రోడ్లు ధ్వంసం కావడానికి కారణమని ప్రజలు చెప్తున్నారు. గాంధీబొమ్మ సెంటర్, తోటమ్మతల్లి దేవాలయం, మార్కెట్ సెంటర్‌ల వద్ద ఎన్ని మార్లు ప్యాచ్ వర్క్‌లు చేసిన



ఉపయోగం లేకుండా పోతుంది. దీంతో వాహనదారులు ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపడితే రోడ్లు మరింత పాడైపోకుండా ఉంటాయని పట్టణ పౌరులు సూచిస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## నాడు నేడు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**బాపట్ల, ఆక్టోబర్12, ప్రభాతవార్త:** జిల్లాలో నాడే నేడు క్రింద చెపట్టిన పనులు యుద్ధ ప్రాతిపధికన పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకష్ణన్ తెలిపారు. స్థానిక కలెక్టర్ చాంబర్‌లో బుధవారం నాడు నేడు, గృహ నిర్మాణాల పనులు పురోగతిపై పంచాయతిరాజ్, గ్రామీణ నీటి సరఫరా, గృహనిర్మాణ శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మట్లాడుతూ జిల్లాలో నాడే నేడు పధకం క్రింద పంచాయితి రాజ్, గ్రామీణ నీటి సరఫరా ప్రజా అరోగ్య శాఖలు 407 పనులు రూ.19.50కోట్లతో మంజూరు చేయడం జరిగింద న్నారు. నాడునేడు కింద శాఖ వారిగా కేటాయించిన పనులు లక్ష ్యం మేరకు పూర్తి చేసి నిధులను



మట్లాడుతున్న జిలా కలెక్టర్ విజయకృష్ణన్

ఖర్చు చేయాలని అమె తెలిపారు. అదే విధంగా గడప గడపకు కార్యక్రమం కింద మంజూరు చేసిన పనులు ఈ నెల 15వ తెదినాటికి టెండర్లు పిలవాల న్నారు. గడప గడపకు కార్యక్రమంలో మంజూరు చేసిన పనులు బిల్లు అన్లలైన్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లాలో గృహ నిర్మానాలు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. గృహ నిర్మాణాల లేఅవుట్‌లలో మౌళికసదుపాయాలు కల్పించాలన్నారు. డ్రోన్ సర్వే వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సర్వేలుపూర్తి చేసిన గ్రామాల్లో హద్దురాళ్ల ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో గృహనిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, గ్రామీణ నీటి పారుదల శాఖ ఎస్ఈ విద్యాసాగర్, ఎపిఎస్ ఐడిసి శాఖ ఈఈ సదాశివరావు, పంచాయితిరాజ్ డీఈ జోషి, తదితరులు పాల్గొన్నారు.

## రెండు తెలుగు రాష్ట్రాల ఐఎన్‌టియూసి ఉపాధ్యక్షులుగా జె.శ్రీనివాసరావు

**బాపట్ల, ఆక్టోబర్12, ప్రభాతవార్త:**
రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఐఎన్‌టియూసి ఉపాధ్యక్షులుగా జె.శ్రీనివాసరావు నామినేటెడ్ ఆయ్యారు. రెండు రాష్ట్రాల ఐఎన్‌టియూసి ఉపాధ్యక్షులుగా ఎంపికైన శ్రీనివాసరావునుబాపట్ల , పోన్నూరుకుచెందిన ఆయనమిత్రులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు, దుశ్శాలువాలతో సన్మానించి ప్రత్యేకఅభి నందనలు తెలియజేసారు. అభినందనలు తెల్పిన వారిలో దర్శి శ్రీనివాసరావు, మాజికౌన్సిలర్ షేక్ జానీభాషా, డాక్టర్ చెస్తీ అల్తాఫ్ హుస్సేన్, ఎ.శ్రీనివాసరావు, , తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐలో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలి

**నిజాంపట్నం, అక్టోబరు 12, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన నిజాంపట్నంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ(ఐటిఐ)లో 2022-23 సంవత్సరానికి 4వ విడత అడ్మిషన్ల కొరకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ యన్ సుధాకరబాబు తెలిపారు. ఈనెల 19వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రింట్ కాపీని డౌన్లోడ్ చేసుకుని, డౌన్లోడ్ చేసుకున్న కాపీకి ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ 2 సెట్లు, కుల, 10వ తరగతి మార్కుల జాబితా, స్టడీ, నేటివిటి, ఆధార్, తల్లిదండ్రుల ఆధార్‌కార్డులు , 3 ఫోటోలు తీసుకుని 20వ తేదీన నిజాంపట్నంలోని ఐటిఐ కళాశాలలో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. 21న నిజాంపట్నం ఐటిఐ కళాశాలలో జరిగే కౌన్సిలింగ్‌కు హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు 9849479524ను, ఐటిఐ కళాశాల పనివేళలలో సంప్రదించాలన్నారు.

## 14న విజయవాడలో సిపిఐ జాతీయ మహాసభలు

**నిజాంపట్నం, అక్టోబరు 12, ప్రభాతవార్తః** సిపిఐ 24వ జాతీయ మహాసభలు ఈనెల 14వ తేదీ నుంచి విజయవాడలో జరుగుతాయని సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి పి నాగాంజనేయులు తెలిపారు. బుధవారం మండలంలోని కొత్తపాలెం, నక్షత్రనగర్, శారదాకాలనీ, కూచిన పూడి, బొర్రావారిపాలెం, కళ్ళిఫలం తదితర గ్రామాలలో పర్యటించి సిపిఐ జాతీయ మహసభల కరపత్రాల ను పంపిణీ చేశారు. రైతాంగ, కార్మిక, ప్రజల



సమస్యలపై నిరంతరం పోరాడుతున్నామని ఆయన తెలియజేశారు. మహాసభలకు ప్రజలు, కార్మికులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, నాయకులు కొమ్మూరు రామారావు, నాగిడి విజయలక్ష్మి, బొర్రా నాగమల్లేశ్వరరావు, నంబూరు సత్యం, వేదాంతం , వెంకటస్వామి పాల్గొన్నారు.

## 14న కొల్లూరు ఐటిఐలో జాబ్ మేళా

**కొల్లూరు, అక్టోబరు 12, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన కొల్లూరులో ఉన్న బిఆర్‌కె శాస్త్రి స్మారక గ్రామీణ ఐటిఐ కళాశాలలో ఈనెల 14న జాబ్ మేళా జరుగుతుందని ప్రిన్సిపాల్ గుమ్మడి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని మేధ సర్వోడ్రైవ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రైల్వే పరికరాల తయారీలో ప్రముఖ సంస్థ) జాబ్ మేళా నిర్వహిస్తున్నదని ఆయన తెలియజేశారు. ఎలక్ట్రానిక్స్, మెకానిక్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ చదివిన అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరుకావాలని ఆయన సూచించారు.

## ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

**చెరుకుపల్లి, అక్టోబరు 12, ప్రభాతవార్తః**
టిఆర్‌సి ప్రభుత్వ ఐటిఐ గూడవల్లి నందు 2022-23 సంవత్సరమునకు ఎలక్ట్రికల్, ఫిట్టర్, మోటార్ మెకానిక్, డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్, మెకానిక్ డీజిల్ కోర్సులకు 4వ విడత ప్రవేశాలకొరకు ఈనెల 19వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి హల్దాలాల్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారు 20న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు, 21న కౌన్సిలింగ్‌కు హాజరుకావాలన్నారు.

## డిప్యుటేషన్‌పై పంచాయితీ కార్యదర్శులు

**చెరుకుపల్లి, అక్టోబరు 12, ప్రభాతవార్తః** మండలంలోని ఇరువురు పంచాయితీ కార్యదర్శులను పరిపాలన సౌలభ్యం కోసం డిప్యుటేషన్‌పై బదిలీ చేశారని ఎంపిడిఓ బి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆరుంబాక పంచాయితీ కార్యదర్శిగా ఉన్న పి నాగమల్లేశ్వరిని కనగాలకు బదిలీ చేశారన్నారు. కావూరు పంచాయితీ కార్యదర్శిగా ఉన్న ఎం డోగేంద్రకుమార్‌ను ఆరుంబాక పంచాయితీకి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డిపిఓ ఉత్తర్వులు జారీ చేశారని ఎంపిడిఓ తెలియజేశారు.

## వైకాపా అసమర్ధపాలనతో ప్రజలకు తీవ్ర అవస్థలు

**మంగళగిరి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** స్థానిక పట్టణం కొప్పరావుకాలనీ 20వ వార్డులో "బాదుడే బాదుడు" కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వ్యవహారాల సమన్వకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ...అసమర్థ సీఎం దిగిపోవాలి ఒక్కఛాన్స అంటూ ఓటు అడిగిన జగన్ అధికారంలోనికి వచ్చి, ప్రజలను మోసం చేస్తున్నాడని, నేడు ప్రతి నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పేదల కుటుంబాలు కష్టాల పాలౌవుతున్నాయని, వీటిని అరికట్టలేని అసమర్థ సీఎం వెంటనే దిగిపోవాలని టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్య విమర్శించారు. టిడిపి నాయకులు, మహిళలు, కార్యకర్తలతో కలసి ఇంటింటికి పాదయాత్ర చేస్తూ వెళ్ళి, ప్రభుత్వం తీరు ఎలా ఉందని అభివృద్ధి ఏం జరిగిందని ప్రజలను అడిగారు. గత ప్రభుత్వ హయాంలో నిత్యావసర ధరలు ఏవిధంగా ఉన్నాయి, ప్రస్తుతం ఏ విధంగా ఉనా ్నయని మహిళలను ప్రశి ్నంచారు. పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతంగా పెరిగిన విషయాన్ని వివరించారు. అమ్మ ఓడి వేసి, నాన్న బుడ్డీ ద్వారా మూడింతల సొమ్ము దోచుకుంటున్నాడని, అభివృద్ధి మరచి అప్పుల ఆంధ్రప్రదేశ్‌లా ఏపిని జగన్ మార్చేశారని ప్రజలకు వివరించారు. రోడ్లు ఆద్వాన్నంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి జానకీదేవి, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, బైరబోయిన శ్రీనివాస్, 20వ వార్డు మాజీ కౌన్సిలర్ బట్టు చిదానందశాస్త్రి, 20వ వార్డు అధ్యక్ష, కార్యదర్శులు బొట్టు మోహన్, దివి వెంకటేశ్వరరావు, పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు భోగి వినోద్, పట్టణ ఎస్టీసెల్ అద్యక్షులు పేరం ఏడుకొండలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నీలకంఠేశ్వరస్వామి సన్నిధిలో కాశీనగర్ 1947 చిత్రం షూటింగ్

**అచ్చంపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** ఆర్ఆర్ మూవీ క్రియేషన్స్ బ్యానర్ పై రాయదుర్గం రమాదేవి రెడ్డి నిర్మాతగా చిత్తజల్లు ప్రసాద్ దర్శకత్వంలో 'కాశీనగర్ 1947' చిత్రం షూటింగ్ పెదకూరపాడు నియోజకవర్గం అచ్చంపేట మండలం నీలేశ్వరపాలెం ప్రాంతంలో ఉన్న నీలకంఠేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో పరమ శివుడి పై చిత్రంలోని పాట చిత్రీకరణ బుధవారం ప్రారంభమైంది. అచ్చంపేటకు చెందిన డాక్టర్ జక్క సీతారాంకుమార్ కొబ్బరికాయ కొట్టి షూటింగ్ ప్రారంభిం చారు. నృత్యదర్శకులు బండ్ల రామారావు నేతృత్వంలో విశిష్ట నటులు కె.వి.ఎల్.



నరసింహారావు, బాలనటుడు వైష్ణవ్ నందన్‌లపై పాట చిత్రీకరణ జరిగింది. ప్రజా నాట్యమండలి సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి చెన్నకేశవ నాయుడు ప్రతి నాయకుడిగా ఈ చిత్రంలో కనిపించనున్నాడు. ప్రముఖ న్యాయవాదులు సుబ్బారెడ్డి, కళాబంధు పాములయ్య, సుభాని తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరామెన్‌గా కృష్ణమనాయుడు, సంగీతం లక్ష్మణసాయి, మేకప్ సూరేపల్లి శ్యాంప్రసాద్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ ఎస్.కిరణ్, ప్రొడక్షన్ కంట్రోలర్ చిత్తజల్లు నాగరాజు, పాటలు లక్ష్మణసాయి, గద్ద సీతారామ చౌదరి, సమర్పణ చిలుకోటి రఘురాం, అసిస్టెంట్ డైరెక్టర్ ఓంప్రకాష్, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం చిత్తజల్లు ప్రసాద్.

# బెరాకా మినిస్ట్రీస్ చర్చికి ఆర్థిక సహాయం

**పెదకూరపాడు, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని లగడపాడు గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న బెరాకా మినిస్ట్రీస్ చర్చికి పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు నంబూరు శంకరరావు సూచన మేరకు లగడపాడు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు బత్తుల కోటేశ్వరరావు రూ.50 వేల నగదును ఆర్థిక సహాయంగా బుధవారం అందించారు. చర్చి ప్రారంభోత్సవం సందర్భంగా ఈ విరాళం అందజేయడం జరిగిందని కోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు నంబూరు శంకరరావు పేదలకు అండగా ఉంటూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారన్నారు.

# ఘనంగా మాగులూరి భానుప్రకాష్ జన్మదిన వేడుకలు

**అచ్చంపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అమెరికాకు చెందిన మాగులూరి భానుప్రకాష్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా భానుప్రకాష్ తన జన్మదిన కేక్‌ను కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం



అచ్చంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిగామ ఆశీర్వాదం, శివరాత్రి పెద్ద శ్రీను, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సమాచారహక్కు చట్టంపై అవగాహన

**నకరికల్లు, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** సమాచారహక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రమైన నకరికల్లులో నిర్వహించారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎంపిడిఓను కలిసి సమాచార హక్కు యొక్క విధి విధానాలు, అధికారుల వివరాలు, ఫోన్ నెంబర్లు కలిగిన బోర్డులను మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, సచివాలయాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు షేక్.ముజావర్ జాన్‌అహ్మద్, డి.వెంకటగిరి, నాగేశ్వరరావు, బాలు నాయక్, వెంకటేశ్వర్లు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ కళాశాలలో అవగాహన సదస్సు

**నరసరావుపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఛైర్మన్ షేక్.మీరావలి, కళాశాల కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు బాల వ్యక్తీకరణ, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, సాఫ్ట్ స్కిల్స్ పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ




ఇస్తున్నామన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడమే కళాశాల యాజమాన్యం లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# తిరుమల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**

తిరుమల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీలో సెప్టెంబర్ 29,30 తేదీలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో మంచి ప్రతిభను చూపారు. వ్రాతపరీక్ష, ప్రోగ్రామింగ్ రౌండ్, టెక్నికల్, హెచ్ఆర్ రౌండ్స్‌లో తిరుమల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభతో ఉద్యోగాలను సాధించారు. వీరికి వార్షిక వేతనం రూ.4.50 లక్షలు



ఉంటుందని సంస్థ ప్రతినిధి బి.శివ తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ మాట్లాడుతూ అత్యధిక ప్యాకేజీతో తమ విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం కళాశాలకు గర్వకారణమని తెలిపారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఛైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలలో 26 మందికి పతకాలు

**నరసరావుపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** క్రమశిక్షణ, కార్యదీక్ష, పట్టుదలతో కృషి చేస్తే సాధించలేనిది ఏమి ఉండదని సీనియర్ తైక్వాండో ప్లేయర్, ఏనుగుపాలెం కెనరా బ్యాంక్ మేనేజర్ గోపినాథ్ అన్నారు. ఈ నెల 7 నుండి 9 వరకు రేపల్లెలో జరిగిన ఏపి స్టేట్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలలో పట్టణానికి చెందిన కాంచన తైక్వాండో అకాడమికి చెందిన క్రీడాకారులు 26 మంది పతకాలు సాధించారు. దీనిని పురస్కరించుకొని బుధవారం రాత్రి అకాడమిలో జరిగిన



పతకాలు సాధించిన విద్యార్థులు

విద్యార్థుల అభినందన కార్యక్రమంలో గోపినాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ అకాడమికి చెందిన 26 మంది క్రీడాకారులు ఇంత పెద్ద ఎత్తున పతకాలు సాధించడం పట్టణానికే గర్వకారణం అన్నారు. అకాడమి డైరెక్టర్ కాంచన మాట్లాడుతూ ఏడు బంగారు, పది వెండి, తొమ్మిది కాంస్య పతకాలు సాధించి మంచి పేరు ప్రతిష్ఠలు తెచ్చారన్నారు. బంగారు పతకాలు సాధించిన వారిలో ఆదిత్యరెడ్డి, ప్రజ్వల్ త్రినిధ్‌రెడ్డి, ఎం.శివసాయి శ్రీకర్, డి.దేవరాజు, దివాకర్, శ్రావణి కృష్ణప్రియా, పింకీ సంయుక్తలు బంగారు పతకాలు సాధించిన వారిలో ఉన్నారన్నారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ గోపినాథ్ విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్స్‌ను అందజేశారు. బంగారు, వెండి పతకాలు సాధించిన 17 మంది విద్యార్థులు త్వరలో తమిళనాడులో జరగబోయే సౌత్‌జోన్ తైక్వాండో పోటీలలో పాల్గొంటారని కోచ్ ముప్పాళ్ళ రవిశంకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# అంధుల పాఠశాలలో వసతులు మెరుగ్గా అందించాలి

**నరసరావుపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** పట్టణంలోని అంధుల పాఠశాలలో విద్యార్థులకు మరింత మెరుగ్గా వసతులు, సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. బుధవారం ఆయన అంధుల పాఠశాలను ఆకస్మికంగా పరి శీలించారు. పాఠశాల ఆవరణలో ఉన్న తరగతి గదులను, వసతి గదులను పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు ఉంటారు,



టీచింగ్ స్టాఫ్ ఎంతమంది ఉంటారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారానికి ఒకసారి వైద్యులు అక్కడకు వచ్చే విధంగా చూస్తామన్నారు. విద్యార్థులకు దోమతెరలను అందించారు. పదవ తరగతి చదువుతున్న సంధ్య కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పరిశీలించి అభినందించారు. స్వచ్ఛంధ సంస్థలు, ప్రభుత్వం కలిసి పాఠశాలను అభివృద్ధి చేస్తామని కలెక్టర్ శివశంకర్ పేర్కొన్నారు.

# ప్రజలలో 95 శాతం మందికి సంక్షేమ పథకాల లబ్ధి

**నరసరావుపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** రాష్ట్రంలో 95 శాతం మంది ప్రజలకు ప్రభుత్వం ద్వారా వివిధ సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. 26వ వార్డులో బుధవారం ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాల లబ్ధిని గురించి అడిగి



కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి

తెలుసుకున్నారు. మొత్తం 1050 ఇళ్ళు ఉంటే 948 ఇళ్ళకు ఆసరా, అమ్మఒడి, చేయూత, కాపునేస్తం, డ్వాక్రా మహిళలకు లబ్ధి అందిందన్నారు. 3016 మంది ఖాతాలలో ఆయా పథకాల ద్వారా రూ.8 కోట్ల 84 లక్షలు ప్రభుత్వ నిధులు అందాయని ఎమ్మెల్యే గోపిరెడ్డి వివరించారు. ఇదే పరిస్థితి గ్రామాలలో, పట్టణంలోని వివిధ వార్డుల్లో ఉందన్నారు. బిజెపి, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం వంటి పార్టీల నాయకుల ఇంటికి రెండు మూడు పథకాలు వచ్చినట్లు స్వయంగా వారే తమకు చెప్పున్నారని తెలిపారు. పట్టణంలోని 7500 మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న తమకు ఇళ్ళ పట్టాలను ప్రభుత్వం ఇచ్చిందని ఆనందంగా లబ్దిదారులు చెప్పున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అచ్చి శివకోటి, అంజి, మాబు, భూమిరెడ్డి కొండారెడ్డి, దేశిరెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాచారహక్కు చట్టంపై ర్యాలీ

**నరసరావుపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** సమాచారహక్కు చట్టంపై ర్యాలీని డిఆర్ఓ వినాయకం, సి.ఐ.లు భక్తవత్సలరెడ్డి, ఎ.అశోక్‌కుమార్, టూటౌన్ సి.ఐ.వెంకట్రావు, ఎస్.ఐ.ల ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద నుండి పల్నాడు బస్టాండ్ వరకు ర్యాలీ జరిగింది. డిఆర్ఓ వినాయకం మాట్లాడుతూ 2005 12 అక్టోబర్ న సమాచార హక్కుచట్టం దేశ వ్యాప్తంగా అమల్లోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం ఈ చట్టం వారోత్సవాలు జరుపుకోవడం సంతోషమన్నారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులతో పాటు బాధ్యతలను నెరవేర్చాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి కార్యాలయం ఎదుట రెండవ రోజు నిరసన

**నరసరావుపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**

ఎల్ఐసి కార్యాలయం ఎదుట రెండవ రోజు బుధవారం ఏజెంట్లు ధర్నా నిర్వహించారు. ఆల్ ఇండియా లియోపి జేఏసి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షులు పులిపాటి రమేష్, కార్యదర్శి వేల్పుల కోటేశ్వరరావు, కోశాధికారి ఎం.శ్రీనివాసరావు, బి.కృష్ణారెడ్డి, సత్యమూర్తి, జి.మోహనకృష్ణారెడ్డి, సీనియర్ ఏజెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాలసీదారుల రుణాలు, 8 వైవల్ మీద వడ్డీ రేట్లు తగ్గించాలని, ఏజెంట్లకు గ్రాడ్యూటీ, గ్రూప్ ఇన్సూరెన్స్ పెంచాలని, టర్మ్ ఇన్సూరెన్స్ పెంచాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# రొంపిచర్లలో ఎమ్మెల్యే గోపిరెడ్డి పర్యటన

**రొంపిచర్ల, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రొంపిచర్లలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం పర్య టించారు. గ్రామంలో తిరుపతమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో రూ.2 కోట్ల వ్యయంతో కళ్యాణ మండపం నిర్మించడం సంతోషమని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలిపారు. గ్రామ పెద్దలు రూ.20 లక్షల డీడీని తనకు అందజేశారని ఆయన పేర్కొన్నారు. వీలైనంత త్వరగా మంచి రోజు చూసుకొని కళ్యాణ మండప



నిర్మాణ పనులను ప్రారంభిస్తామన్నారు. టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చేతుల మీదుగా భూమిపూజ జరుగుతుందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో కళ్యాణ మండపం నిర్మాణం వేగంగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చపారపు గోపాల్‌రెడ్డి, విఆర్ఓ పడాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాకాని సర్పంచ్‌గా అడపాల దుర్గాప్రసాద్

**నరసరావుపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** కాకాని గ్రామ నూతన సర్పంచ్‌గా అడపాల దుర్గాప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని సర్పంచ్ దుర్గాప్రసాద్, గ్రామ పెద్దలు ఆయన కార్యాలయంలో కలిసి సత్కరించారు. కాకాని గ్రామ సచివాలయంలో తొలుత ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.



గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ దుర్గాప్రసాద్ తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిపి మూరబోయిన సుబ్బాయమ్మ - శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి తన్నీరు శ్రీనివాసరావు, కె.వీరనారాయణ, యన్నం రాధాకృష్ణారెడ్డి, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కష్టమొస్తే ఆదుకునే పార్టీ వైకాపా

## ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**నూజెండ్ల, అక్టోబర్12, ప్రభాతవార్త:** పేద ప్రజలను అన్ని విధాలుగా బలోపేతం చేయడమే లక్ష్యంగా వైకాపా పాలన సాగుతుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండలరాయుని ఎ -ాలెం గ్రామంలో ఎమ్మెల్యే బొల్లా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు.



ఇప్పటి వరకు అందించిన లబ్ధి వివరాలను తెలియజేశారు. పేదలకు కష్టమొస్తే ఆదుకునే పార్టీ వైకాపా అని ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**వినుకొండ, అక్టోబర్12, ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పల్నాడు జిల్లా బీజేపీ ఆర్‌టిఐ సెల్ కన్వీనర్, న్యాయవాది ఎం.వి అప్పారావు అన్నారు. బుధవారం సమాచార హక్కు చట్టం ఆవిరా ్భవ దినోత్సవం సందర్భంగా స్థానిక మండల తహశీల్దార్ కిరణ్‌కుమార్, డిప్యూటి తహశీల్దార్ వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్స్ అందజేశారు. ఈ



సందర్భంగా సమాచార హక్కు ప్రాధాన్యతను తెలియజేశారు.

# బావిలో దూకి బాలుని మృతి

**నూజెండ్ల, అక్టోబర్12, ప్రభాతవార్త:** మండలంలోని పాత ఉప్పలపాడు గ్రామానికి చెందిన సిద్దల మరియబాబు (15) బావిలో దూకి మృతి చెందాడు. సంఘటన వివరాల మేరకు బుధవారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం తల్లిదండ్రులతో కలిసి మరియబాబు పొలానికి వెళ్లాడు. కాగా మధ్యాహ్న సమయంలో మంచినీళ్ల తెచ్చేందుకు మరియబాబు ఇంటికి వెళ్లి లేటుగా రావడంతో తండ్రి పెద్ద యేసయ్య మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన బాలుడు అక్కడి వ్యవసాయ బావిలో దూకాడు. బాలుడిని రక్షించేందుకు మేనమామ కట్టెంపూడి బాల ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. పూడికలో కూరుకుపోయి బాలుడు మృతి చెందాడు. అగ్నిమాపక అధికారులు, సిబ్బంది నీటిని బయటికి తోడి బాలుడి మృతదేహాన్ని వెలికితీశారు.

# ఉపాధి పనులపై సమావేశం

**నూజెండ్ల, అక్టోబర్12, ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా వచ్చే ఆర్థిక సంవత్సరంకు కొత్త పనులు గుర్తించి ఆయా గ్రామ సభల ద్వారా ఆమోదం పొందాలని ఎంపిడివో ఎస్.కె జిలానీబాష తెలిపారు. బుధవారం ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. 2023-24 ఆర్థిక ఏడాది ఉపాధి పనులు ప్లానింగ్ ప్రాసెస్‌లో భాగంగా కొత్త పనులు గుర్తించడం, లేబర్ బడ్జెట్ గ్రామ సభల ఆమోదం తదితర అంశాలపై శిక్షణావగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ




ఉద్యోగులు, వ్యవసాయ, ఉద్యాన అధికారులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# బాలవికాస కేంద్రంలో ఉర్దూ ట్యూషన్ ఏర్పాటు

**పెదకూరపాడు, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** నియోజకవర్గ వ్యాప్తంగా పేద విద్యార్థులకు సాయంత్రం వేళల్లో బాల వికాస కేంద్రాల ద్వారా మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా ట్యూషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు బాసటగా నిలిచిన మాగులూరి ఫౌండేషన్ మరో అడుగు ముందుకు వేసి పెదకూరపాడు ముస్లిం మైనార్టీ ఏరియాలో బాలికలకు ఉర్దూ ట్యూషన్ ఏర్పాటు చేశారు. మాగులూరి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు భానుప్రకాష్ పుట్టిన రోజు సందర్భంగా ఆ సెంటర్‌లో కేక్ కట్ చేసి ట్యూషన్ సెంటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెదేపా నియోజకవర్గ నాయకులు వెన్న సాంబశివారెడ్డి హాజరై కేక్ కట్ చేసి ట్యూషన్ సెంటర్ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు ఆర్తిమళ్ళ రమేష్, జిల్లా కార్య నిర్వాహణ కార్యదర్శి షేక్.ముంతాజ్, గంగినేని లీలావతి, కృష్ణకుమారి, భాష్యం ఆంజనేయులు, రామ్‌గోపాల్‌రావు, సత్యం, వడ్లమూడి అప్పారావు, షేక్.అజుముల్లా, షబ్బీర్, నూతక్కి సిస్టర్స్ ఈశ్వరి, కృష్ణారావు, కొండవీటి ప్రసాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు అందజేత

**పెదకూరపాడు, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన మెరిట్ విద్యార్థులకు మాగులూరి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాగులూరి భానుప్రకాష్ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ఐదుగురు విద్యార్థులకు రూ.5 వేల చొప్పున ఉపకార వేతనాలు అందించారు. మాగులూరి కృష్ణారావు చేతుల మీదుగా తన కుమారుడి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అత్తిమల్ల రమేష్ హాజరై మాట్లాడుతూ మాగులూరి ఫౌండేషన్ ఏర్పడి గత మూడు సంవత్సరాలుగా కొన్ని వేల మందికి సహాయ సహకారాలు అందిస్తూ పేదలకు మేమున్నామంటూ భరోసా కల్పిస్తున్న స్వచ్ఛంద సేవా



విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్న దృశ్యం

సంస్థ ఏమైనా ఉందంటే అది మాగులూరి ఫౌండేన్ అని కొనియాడారు. మాగులూరి భానుప్రకాష్ పుట్టిన రోజు సందర్భంగా బాగా చదువుకునే ఐదుగురు విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో షేక్.ముంతాజ్, గంగినేని లీలావతి, కృష్ణకుమారి, రామగోపాలరావు, నూతక్కి సిస్టర్స్ ఈశ్వరి, పాటిబండ్ల బాలయ్య, తాళ్ళూరు వసంతరావు, కొండవీటి ప్రసాద్, గట్టమనేని భాస్కర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన చర్చికి రూ.50 వేలు సహాయం అంతజేత

**పెదకూరపాడు, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని లగడపాడు గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న బెరాకా మినిస్ట్రీ చర్చికి మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ రూ.50 వేలను ఆర్థిక సహాయంగా బుధవారం అందించారు. మండల తెదేపా పార్టీ అధ్యక్షులు అత్తిమళ్ళ రమేష్ చేతుల మీదుగా పాస్టర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు వట్టికూటి శివయ్య, జిల్లా తెదేపా కార్య నిర్వహణ కార్యదర్శి షేక్.ముంతాజ్, నరసరావుపేట పార్లమెంటరీ తెలుగు మహిళా కార్యదర్శి గంగినేని లీలావతి, వడ్లమూడి అప్పారావు, రామగోపాలరావు, తాళ్ళూరి వసంతరావు, పాటిబండ్ల బాలయ్య, కృష్ణకుమారి తదితరులు పాల్గొని అందించారు.



# జగనన్న కాలనీలో పర్యటించిన జిల్లా కలెక్టర్

**నరసరావుపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** జగనన్న కాలనీలో బుధవారం సచివాలయ సిబ్బంది, అధికారులతో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పర్యటించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది, అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా ఇళ్ళ నిర్మాణం పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. లబ్దిదారులు కోరిన విధంగా మౌలిక వసతులు పూర్తిగా కల్పిస్తున్నామన్నారు. సచివాలయ సిబ్బంది తమ పరిధిలోని లబ్దిదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడాలని ప్రభుత్వపరంగా వారికి అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతం చేసే విధంగా చూడాలని కలెక్టర్ శివశంకర్ ఈ సందర్భంగా వారికి సూచించారు.



# లక్షల మందితో మినీమహానాడు

**నరసరావుపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** లక్షల మందితో మినీమహానాడు విజయవంతంగా నిర్వహిస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బుధవారం మహానాడు నిర్వహించే వేదిక నిర్మాణ పనులను పార్టీ నాయకులు వేములపల్లి వెంకటనరసయ్య, కొల్లి బ్రహ్మయ్య, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, కొట్టా కిరణ్ తదితరులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 19వతేదీన మహిళలు, యువకులు, పార్టీ శ్రేణుల నడుమ పండుగ వాతావరణంలో మినీమహానాడు నిర్వహిస్తామన్నారు. నరసరావుపేటలో జిల్లా ఏర్పడిన తర్వాత నిర్వహించే మహాసభకు చంద్రబాబు హాజరౌతారని తెలియజేశారు. గ్రామ గ్రామానికి మహానాడును తెలియజేసేందుకు ద్విచక్ర వాహన ర్యాలీని ఆరేపల్లి గ్రామం నుండి 15వతేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బైక్ ర్యాలీలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు.



# భార్యను అంతమొందించిన భర్త

**నరసరావుపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** నూరేళ్ళు తనతో జీవిస్తానని అగ్నిసాక్షిగా ప్రమాణం చేసి తాళి కట్టిన భర్త ఆమె పాలిట శాపంగా మారాడు. అతి కిరాతకంగా భర్త పద్మ తలపై సుత్తితో ఊపిరి పోయే వరకు కొట్టి హత్యగావించాడు. ఈ సంఘటన పట్టణంలో బుధవారం చోటు చేసుకుంది. గురవాయపాలెం గ్రామానికి చెందిన తుమ్మిశెట్టి వెంకట్రావు గత కొద్దికాలంగా భార్య తుమ్మిశెట్టి పద్మతో గొడవలు పడుతున్నాడు. అనుమానం పెనుభూతంగా మారి కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న రైలు పట్టాల వద్ద ఇద్దరి మధ్య వాగ్వివాదం పెరిగి సుత్తితో బలంగా పద్మ తలపై భర్త వెంకట్రావు కొట్టాడు. ఈ సంఘటనలో పద్మ అక్కడికక్కడే మృతిచెందింది. వెంకట్రావు పురుగుల మందు తాగాడు. ఆయనను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామాభివృద్ధికి కృషి చేయండి

**దుర్గి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** పదవులు శాశ్వితం కాదని గ్రామాభివృద్ధ్కి కృషి చేయాలని మాచర్ల శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ధర్మవరం సర్పంచ్‌గా గంగారపు లక్ష్మీవెంకటరెడ్డి ప్రమాణ స్వీకారమహోత్సంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ నిర్ణయం మేరకు నడుచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. రానున్న కాలంలో పార్టీ ప్రతిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందనివారుంటే ధరఖాస్తు చేసుకోవాలన్నారు. కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తుందని రానున్న రోజుల్లో కూడా సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్న ప్రభుత్వాన్నే అధికారంలోకి వచ్చేందుకు తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఏచూరి సునీతాశంకర్, జెడ్పిటిసి శెట్టిపల్లి యలమంద, ఎంపిటిసి అరిగెల కొండలు, వైసిపి నాయకులు జానకిరాము, షేక్.రహ్మతుల్లా, కటకం చిన్నవెంకటయ్య , ఉన్నం వెంకటేశ్వర్లు, నలబోతుల వెంకటేశ్వర్లు, రాయపరెడ్డి, ఊరుబండి ఏగయ్య, కర్నాటి సుబ్బారావు, తోటకూర వెంకటేశ్వర్లు, కంఠం శ్రీహరిరెడ్డి, సలోమాన్, ఎఈలు వెంకటేష్, వెలుగొండారెడ్డి, పంచాయితీ కార్యదర్శులు వెంకటేష్, విఆర్వోరంగారావు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పిఆర్కే

# అమ్మవారి హుండి ఆదాయం రూ.27,89,558లు

**దుర్గి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి హుండిఆదాయం రూ.27,89,558లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. 50రోజుల పాటు భక్తులు అమ్మవారిని దర్శించుకొని కానుకలు, మొక్కుబడులు సమర్పించుకున్న హుండీలను లెక్కించగా ఈ ఆదాయం సమకూరిందన్నారు. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ అధికారి కారంపూడి ఈవో కృష్ణంరాజు ఆధ్వర్యంలో హుండి లెక్కింపులు జరిగాయి. హుండి లెక్కింపుల్లో కరాలపాటి సుబ్బారావు, కె.పాండురంగారావు, ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం సర్పంచ్‌గా లక్ష్మీవెంకటరెడ్డి

**దుర్గి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** ధర్మవరం గ్రామ సర్పంచ్‌గా గంధారపు లక్ష్మీ వెంకటరెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల సమయంలో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ప్రస్తుత సర్పంచ్ కొత్తా రమాదేవి తన పదవికి రాజీనామా చేయటంతో ఉప సర్పంచ్ అయిన లక్ష్మీవెంకటరెడ్డిని సర్పంచ్‌గా గ్రామ కార్యదర్శి వెంకటేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయా ్యరు. కార్యక్రమంలో ఎంపిపి ఏచూరి సునీతాశంకర్, జెడ్పిటిసి శెట్టిపల్లి యలమంద, ఎంపిటిసి అరిగెల కొండలు, మండలపరిషత్ ఉపాధ్యక్షులు ఊరుబండి ఏగయ్య, మాజీ సర్పంచ్ షేక్.రహ్మతుల్లా, జానకిరాము, కటకం చిన్నవెంకటయ్య, ఉన్నం వెంకటేశ్వర్లు, కపలవాయి వెంకటప్పయ్య, కపలవాయి సూర్యనారాయణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్సార్ గృహాల పనులను త్వరితగతిన ప్రారంభించండి

**కారంపూడి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** వైఎస్సార్ గృహాల పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఎంపీపీ మేకల శారద శ్రీనివాసరెడ్డి, జెడ్పిటీసి షేక్ షఫీ అన్నారు. బుధవారం స్థానికి ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు కేటాయించిన గృహాల ఇళ్ళ నిర్మాణ పనులను ప్రారంభించేందుకు గృహ నిర్మాణ శాఖాధికారులు




చొరవతీసుకోవాలన్నారు. ప్రభుత్వం గృహ నిర్మాణం కోసం నిధులు కేటాయించిందని, లబ్ధిదారులు గృహాలు కట్టుకునేందుకు సిద్ధం కావాలన్నారు. ఇటీవల మండలంలోని గాదేవారిపల్లె, చినకొదమగుండ్ల గ్రామాలలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి గ్రామాల అభివృద్ధికి రూ. 40లక్షలు మంజూరు చేయటం జరిగిందన్నారు. అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలన్నారు. 2022..23 సంవత్సరానికి ఉపాధి హామి పథకం కింద గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి పనులు గుర్తించటం జరిగిందన్నారు. పనిలేనివారికి పని కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, తహాశీల్దార్ శ్రీనివాసరావు, ఈఓపిఆర్‌డి సత్యప్రసాద్, హౌసింగ్ ఎఈ జయరావు, ఎపిఓ ఏడుకొండలు, వైసిపి మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, గ్రామ సర్పంచ్‌లు, సభ్యులు పాల్గొన్నారు.

# గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం

**చిలకలూరిపేట, అక్టోబరు12,ప్రభాతవార్త:** పట్టణంలోని 27వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం రెండవరోజు కూడా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి మహిళలు,



27వ వార్డులో గడప గడప కార్యక్రమంలో మహిళకు బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి విడదల రజిని

యువకులు, పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి వార్డులోని ప్రతి వీధి తిరుగుతూ ఇంటింటికి వెళ్లి మూడున్నర సంవత్సరాల కాలంలో జగనన్న అందించిన సంక్షేమ పథకాల సహయంతో ముద్రించిన బుక్‌లెట్స్‌ను అందచేశారు. ప్రభుత్వం నవరత్నాల పేరుతో పేద, బడుగు, బలహీనవర్గాలకు అన్ని విధాల అండదండలుగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. అన్ని విధాల ఆదుకుంటున్న జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని మంత్రి కోరారు. వార్డు పరిధిలో ఉన్న అంగన్‌వాడి కేంద్రాన్ని మంత్రి విడదల రజిని సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి కేం ద్రంలో ఉన్న పిల్లలతో మంత్రి కొంచెంసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మద్దిరాల విశ్వనాథం, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, వైసిపి నాయకులు విడదల గోపి, తోట బ్రహ్మస్వాములు, వైసిపి కౌన్సిలర్లు, 27 వ వార్డు నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడు పి శివప్రసాద్‌కు పరామర్శ

**చిలకలూరిపేట టౌన్, అక్టోబరు12,ప్రభాతవార్త:** పట్టణంలోని 20వ వార్డుకు చెందిన టిడిపి నాయకుడు పి శివప్రసాద్ ఇటీవల అనారోగ్యానికి గురిఅయ్యాడు. కాగా బుధవారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వారి నివాసానికి వెళ్లి శివప్రసాద్‌ను పరామర్శించారు. ప్రత్తిపాటితో పాటు టిడిపి నాయకులు షేక్ జమాల్‌భాష, నెల్లూరి సదాశివరావు, మద్ది శివశంకర్‌గుప్తా, రాచుమల్లు బదరినారాయణ మూర్తి, వాహబ్, మద్దిబోయిన శివ, షేక్ అజారుద్దిన్‌లు శివప్రసాద్‌ను పరామర్శించారు.

# పాదయాత్రలో పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపిన గుర్రం నాగపూర్ణచంద్రరావు

**చిలకలూరిపేట, అక్టోబరు12,ప్రభాతవార్త:** అమరావతిటూ అరసవెల్లి రైతుల పాదయాత్ర పశ్చిమగోదావరి జిల్లాలో జరుగుచున్నది. కాగా బుధవారం రాష్ట్ర టిడిపి రైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, టిడిపి నాయకులు ఈదర వెంకట్రావులు అక్కడకు వెళ్లి వాళ్ల పాదయాత్రలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియచేశారు. వీరితో పాటు పాదయాత్రలో తణుకు మాజీ శాసనసభ్యుడు అరసవెల్లి రాధాకృష్ణ, డాక్టర్ కామినేని అశోక్‌కుమార్‌లు పాల్గొన్నారు.




# నాదెండ్ల యంపిడిఒ కార్యాలయంలో యన్‌ఆర్‌ఇజియస్ బడ్జెట్ పై సమావేశం

**నాదెండ్ల, అక్టోబరు12,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్లలో యంపిడిఒ కార్యాలయంలో యన్‌ఆర్‌ఇజియస్ బడ్జెట్ పై ప్రత్యేక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షురాలు తలతోటి రాణి అధ్యక్షత వహించారు. సమావేశంలో పంచాయితీ కార్యదర్శులకు, అగ్రికల్చరల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు యన్‌ఆర్‌ఇజియస్ బడ్జెట్ గురించి యంపిడిఒ జాకీర్ హుసేన్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అధికారులు, ఎపిఒ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ ఉమాశంకర్‌కు ఫాగ్సీధీర అవార్డు

**గుంటూరు మెడికల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** మహిళల ఆరోగ్య సంరక్షణపై విస్తృత అవగాహన కల్పించడంలో విశేష కృషిచేస్తున్న సీనియర్ గైనకాలజిస్టు ఐవిఎఫ్‌వైద్య నిపుణులు డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్‌కు ప్రతిష్టాత్మక ఫాగ్సిధీర అవార్డు లభించింది.హైదరాబాదు తాజ్ డెక్కన్ హోటల్లో ఫెడరేషన్ ఆఫ్ అబ్స్ట్రెట్రిక్స్,గైనాకాలజిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా (ఫాగ్సి),యూనిసెఫ్ సంయుక్తాధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫాగ్సి అధ్యక్షురాలు ప్రొఫెసర్ శాంతకుమారి అవార్డును డాక్టర్ ఉమాశంకర్‌కు అందించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ శాంతకుమారి మాట్లాడుతూ చిన్ననాటి నుండే చిన్నారులకు లింగవివక్ష ఆలోచనలకు తావు కల్పించకుండా వారిలో స్త్రీ పురుషుల సమానత్వంపై అవగాహన కల్పించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు.ఈ సందర్భంగా మహిళల ఆరోగ్య పరిరక్షణకు డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ చేస్తున్న కృషిని ఆమె అభినందించారు.



ప్రొఫెసర్ శాంతకుమారి నుండి అవార్డు అందుకుంటున్న డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్

# ముందస్తు జాగ్రత్తలతో కీళ్ళవాతానికి చెక్
## --డాక్టర్ రాంప్రసాద్

**గుంటూరు మెడికల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** కీళ్ళవాతాన్ని అశ్రద్ధచేయడం ద్వారా మనిషి జీవనం దుర్భరంగా మారే ప్రమాదముందని ప్రముఖ మోకీళ్ళ మార్పిడి వైద్య నిపుణులు,ఏ1 అమర్ ఆర్థోకేర్ నిర్వాహకులు డాక్టర్ కంచర్ల రామ్‌ప్రసాద్ పేర్కొన్నారు.బుధవారం వరల్డ్ ఆర్థరైటీస్ డే ని పురస్కరించుకొని స్థానిక కొత్తపేటలోని ఏ1 అమర్ ఆర్థోకేర్ హాస్పటల్ నందు కీళ్ళవాతం నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై రోగులకు అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ శరీరంలోకదలికలు కీలకమైన కీళ్ళలో కార్టిలేజ్ (మృధులాస్థి) అరుగుదల కారణం చేత కీళ్ళ నొప్పులు సంభవిస్తాయన్నారు.గతంలో 60 ఏళ్ళు పైబడినవారిలో కనిపించే కీళ్ళవాతం నేడు 40ఏళ్ళ వయస్సువారు బాధితులు కావడం ఆందోళన కలిగించే అంశమన్నారు.పురుషులకన్నా మహిళలే అధికశాతం బాధితులుగా ఉంటున్నారన్నారు.వ్యాధిగ్రస్తులకు ఉదయం లేవగానే గంటపాటు నొప్పులతో కీళ్ళన్ని బిగుసుకుపోయి తమ దైనందిన పనులు సొంతంగా చేసుకోలేక పోవడం,కొద్దిపాటి దూరం నడవలేక పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు.కీళ్ళ వాతాన్ని ఎక్స్‌రే,ఆర్‌ఏ ఫ్యాక్టర్,సిసిపి తదితర రక్త పరీక్షల ద్వారా నిరా ్ధరించవచ్చన్నారు.కోవిడ్ నుండి కోలుకున్న బాధితుల్లో కీళ్ళవాతం సమస్యలు అధికంగా ఉంటున్నాయన్నారు.గ్రేడ్ 4 ఆర్థరైటీస్ ఉన్నా కేవలం కొది ్దశాతం మందికి మాత్రమే ఆపరేషన్లు అవసరమవుతాయని వెల్లడించారు.అధునాతన రోబోటిక్ టెక్నాలజీ ద్వారా నిర్వహించే సర్జరీలు 99 శాతం విజయవంతమవుతున్నాయని స్పష్టంచేశారు.ఆహారపు అలవాట్లలో మార్పులు,శరీర బరువును అదుపు చేసుకుంటూ క్రమం తప్పని వ్యాయామం చేయాలన్నారు.అలాగే మనం తీసుకునే ఆహారంలో ముడి బియ్యం,జామ,కమలా పండ్లు స్ట్రాబెర్రి వంటి సి విటమిన్ ఆధారిత పండ్లు తీసుకోవడం ఎంతో ఉపయుక్తమని వివరించారు.



వివరాలు వెల్లడిస్తున్న కీళ్ళ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ కంచర్ల రాంప్రసాద్

# ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయండి

**పొన్నూరు, అక్టోబరు 12,ప్రభాతవార్త:** జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ లబ్దిదారులను కోరారు. మండల పరిధి కసుకర్రు గ్రామంలో బుధవారం ఆమె, గృహనిర్మాణశాకాధికారులు పర్యటించి లబ్దిదారులను చైతన్యపరిచారు. ప్రస్తుతం జరుగుతున్న ఇంటి నిర్మాణాలను పరిశీలించి త్వరతిగతిన నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేయాలని కోరారు. ఎంపిడిఓ వెంట గృహనిర్మాణశాఖ డిఇ డియన్‌వి కోటేశ్వరరావు, ఈఎ రాజశేఖరరెడ్డి తదితరులున్నారు.



# గొట్టిముక్కలపై జరిగిన హత్యాయత్నం కేసు చేధించాలి

**పొన్నూరు, అక్టోబరు 12,ప్రభాతవార్త:** పొన్నూరు నియోజకవర్గం, పెదకాకాని మండల పార్టీ అధ్యక్షుడు గొట్టిముక్కల పూర్ణచంద్రరావుపై జరిగిన హత్యాయత్నం కేసును చేధించాలని కోరుతూ పొన్నూరు ఎమ్మెల్యే అసమ్మతి నాయకులు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి వినతపత్రం అందజేశారు. గొట్టిముక్కల పూర్ణ చంద్రరావు వైకాపా ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి పనిచేశారన్నారు. అలాంటి నాయకునిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడం హేయమైన చర్య అని, ఈ హత్యకేసులో పలు అనుమానాలున్నందున నిష్పక్షపాతంగా కేసును దర్యాప్తు చేసి ఈ సంఘటన వెనుక ఎంతి వారున్నా వారిపై చర్యలు తీసుకొనే విధంగా ప్రభుత ్వం పోలీసులను ఆదేశించాలని కోరారు. సజ్జలను కలిసినవారిలో నన్నపనేని అంకినీడుచౌదరి, వడ్రాణం ప్రసాదరావు, షేక్ నాజర్, దక్కుమళ్ళ రవి,బోయిన శివనాగరాజు, మయూరి అబ్దుల్లా తదితరులున్నారు.



ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన పొన్నూరు ఎమ్మెల్యే అసమ్మతి నాయకులు

# మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడిగా పొందుగల

**పొన్నూరు, అక్టోబరు 12,ప్రభాతవార్త:** మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన పొందులగల చైతన్య నియమితులయ్యారు. ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో జిరగిన కార్యవర్గ సమావేశంలో దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు చైతన్యను నియమిస్తూ నియామకపత్రాలు అందజేశారు. నూతనంగా ఎన్నికైన చైతన్య మాట్లాడుతూ రెండవ పర్యాయం కూడా తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారా తన బాధ్యత పెరిగిందన్నారు. తనమీద నమ్మకంతో రెండవ పర్యాయం ఎన్నుకొన్నందుకు నాయకుల నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా పనిచేస్తానన్నారు. జాతిని అంబేద్కర్ ఆలోచనలతో రాజ్యాధికారం దిశగా తీసుకుపోతానని ప్రమాణం చేశారు. రాష్ట్ర నూతన కమిటీని వారం రోజుల్లో ప్రకటిస్తానని చైతన్య చెప్పారు. నవంబర్ 12న బాపట్ల సూర్యలంకలో జరిగే మాల వన సమారాధన కార్యక్రమంలో ఒక మేనిపెస్టోను విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఎవరైతే మాలల సంక్షేమానికి పాటుపడతారో, సంక్షేమ పథకాలు సక్రమంగా అందిస్తారో వారికి 2024లో పూర్తి మద్దతు తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లీగల్‌సెల్ నాయకుడు దేవరపల్లి సునీల్, పలువురు నాయకులు ఉన్నారు.




# కంభంపాడు 1 విఆర్ఓగా ఆరుముళ్ళ

**మాచర్ల టౌన్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** మండలంలోని కంభంపాడు గ్రామ విఆర్ఓగా ఆరుముళ్ళ నాగేశ్వరరావు నూతనంగా బుధవారం బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, బొకె అందజేశారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిఆర్కే మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరితో మమేకమై వారికి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సక్రమంగా అర్హులకు అందేలా చూడాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి రహిత పాలనకు రాష్ట్రంలో ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఆయన బాటలో అధికారులూ నడిచి ప్రజలకు సకాలంలో పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, లెనిన్‌బాబు, దాసరి రాజేంద్రకుమార్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అలుగును తరలిస్తున్న వారి పై చర్యలు తప్పవు

**మాచర్ల టౌన్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** మాచర్ల నియోజక వర్గంలోని నల్లమల్ల ఫారెస్టులో అలుగు జీవి పట్టుకుని అక్రమంగా తరలించేందుకు కొందరు యత్నిస్తుండగా అటవీ శాఖాధికారులు సమాచారం తెలుసుకొని దొంగతనంగా తరలిస్తున్న ఒక మహిళను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బుధవారం అటవీ శాఖాధికారులు దాడులు చేసి అలుగును తరలిస్తున్న వారిని పట్టుకుని, అలుగును కాపాడినట్లు తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న ముఠా నిఘా పెట్టి వారిని పట్టుకుంటామన్నారు. ఇలాంటివి ఎవరైనా చేసినా, ప్రయత్నించినా అటువంటివారి పై తగు చర్యలు తీసుకుంటామన్నారు. అటవీ సంపదను ఎవరైనా అక్రమంగా తరలిస్తున్నారని తెలిస్తే అధికారులకు తెలపాలన్నారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అటవీ సంపదను రక్షించటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.



# విజిలెన్స్ విద్యుత్ శాఖాధికారులు విస్తృత తనిఖీలు

**కారంపూడి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** మండలంలో విజిలెన్స్ విద్యుత్ శాఖాధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. కారంపూడి, చింతపల్లి, ఒప్పిచర్ల, రెడ్డిపాలెం, చినగార్లపాడు, చింత పల్లి, పేటసన్నిగండ్ల, పెదకొదమ గుండ్ల గ్రామాలలో 39 మంది అధికారులు, 117 మంది సిబ్బంది 39 బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు. 4400 సర్వీసులుండగా అనుమతులు లేకుండా విద్యుత్ చౌర్యంకు పాల్పడిన 78 మందికి రూ. 5,24,000ల అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ విజయకృష్ణ, ఆపరేషన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ జె హరిబాబు, విజిలెన్స్ ఇన్స్‌పెక్టర్ టి పెద్దబ్బాయ్ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో డిఇఇ ఎం శ్రీనివాసరావు, ఎఈ కె కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



# మండలానికి చేరుకున్న సిపిఐ మహాసభల ప్రచార జాత

**కారంపూడి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** సిపిఐ జాతీయ మహా సభలు ఈ నెల 14వ తేది నుంచి విజయవాడలో జరగనున్నాయని, జయప్రదం చేయటానికి మండలంలోని పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని సిపిఐ మండల కార్యదర్శి షేక్ సైదా బుధవారం అన్నారు. సిపిఐ జాతీయ మహా సభల ప్రచార జాత కారంపూడి చేరుకుంది. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, బి నాగేశ్వరరావు, చౌటుపల్లి నాగేశ్వరరావు, షేక్ పడేసా, నూనె వెంకటేశ్వర్లు, సుభాని తదితరులున్నారు.

# 'సమాచార హక్కు చట్టాన్ని ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలి'

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుండి ప్రభుత్వాల,అధికారుల నిర్లక్ష్యదోరణుల వల్ల ఆ చట్టం అమలు సక్రమంగా లేదన్నమాట వాస్తవమని,అయినా సరే పట్టువదలకుండా సమాచారహక్కు చట్టం అమలు కోసం ఉద్యమించటం పౌరుల బాధ్యత అని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.దేశవ్యాప్తంగా కొంతమంది ఉద్యమకారులు హత్యకు గురయ్యారని పెద్దసంఖ్యలో దాడులకు గురై దిక్కుతోచని స్థితిలో ఉన్నారని సమాచార హక్కు చట్టం గురించి ఎవరూ మాట్లాడకూడదన్న దోరణిలో ప్రభుత్వాలు ఉన్నాయని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.పాలనావ్యవస్థలో జరుగుతున్న కార్యకలాపాలు,నిర్ణయాలు ప్రజలకు తెలియాలని సామాన్యుడు ఏ ఆఫీసుకు వెళ్ళినా తనకు కావల్సిన సమాచారం పొందటం కోసం సమాచార హక్కు చట్టాన్ని 2005 అక్టోబర్ నెలలో కేంద్ర ప్రభుత ్వం దేశవ్యాప్తంగా అమల్లోకి తెచ్చిందని ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఈ చట్టాన్ని అందరూ ఉపయోగించుకోవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# నష్టాల భర్తీకి ఆయిల్ కంపెనీలకు భారీ ప్యాకేజి

**రూ.22 వేల కోట్ల గ్రాంటుకు కేబినెట్ ఆమోదం**

**రైల్వే ఉద్యోగుల బోనస్ చెల్లింపునకు కేబినెట్ ఓకే**

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వరంగ చమురు సంస్థలకు కేంద్ర ప్రభుత్వం భారీ ఆర్థిక సాయం ప్రకటించింది. గత రెండేళ్లలో వంటగ్యాస్ విక్రయాల్లో వచ్చిన నష్టాన్ని భర్తీ చేసేందుకు వీలుగా ఆయా సంస్థలకు పరిహారం ఇవ్వాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఇందులో భాగంగా చమురు మార్కెటింగ్ కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థలకు వన్‌టైం గ్రాంట్ కింద రూ.22 వేల కోట్లు ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. గత రెండేళ్ల కాలంలో అంతర్జాతీయంగా వంటగ్యాస్ ధరలు దాదాపు 300 శాతం పెరిగినప్పటికీ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఈ మూడు సంస్థలు వినియోగదారులకు వంటగ్యాస్ సరఫరా చేసినట్లు తెలిపింది. అలాగే రైల్వే ఉద్యోగులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు ఉత్పత్తి ఆధారిత బోనస్‌ని ప్రకటించింది. 78 రోజుల వేతనాన్ని బోనస్‌ను ఇస్తున్నట్లు ప్రకటించిన కేంద్రం ఇందుకోసం రూ.1832.09 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపింది. పిఎల్‌బి చెల్లింపులకు గాను నెలకు రూ.7 వేల చొప్పున లెక్కించి అర్హులైన 11.27 లక్షల మంది ఉద్యోగులకు బోనస్‌గా ఇవ్వనున్నారు. దీంతో ఉద్యోగులకు గరిష్ఠంగా రూ.17,951 చొప్పున బోనస్‌గా వచ్చే అవకాశం ఉంది. ప్రయాణికులు, వస్తు రవాణా సేవలందించడంలో రైల్వే ఉద్యోగులు కీలక పాత్ర పోషించి ఆర్థిక వ్యవస్థకు ఉత్ప్రేరకంగా పనిచేశారని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రశంసించారు. లాక్‌డౌన్ సమయంలోనూ ఆహారం, ఎరువులు, బొగ్గు, ఇతర నిత్యావసర వస్తువులను నిరంతరాయంగా తరలించేందుకు సహకరించారన్నారు. మల్టీస్టేట్ కో ఆపరేటివ్ సొసైటీ సవరణ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ఈశాన్య ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాన్ని ప్రకటించింది. 15వ ఆర్థిక సంఘం నాలుగేళ్ల కాలానికి ప్రత్యేక అభివృద్ధి పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.

## బస్టాండ్‌లోనే విద్యార్థుల పెళ్లి చివరకు అరెస్టు చేసిన పోలీసులు

**చెన్నై, అక్టోబరు 12:** పెళ్లంటే ఆటలాడినంత ఈజీ అనుకున్నాడు ఒక యువకుడు. తనకు నచ్చిన అమ్మాయికి బస్టాండ్‌లోనే తాళి కట్టేశాడు. ఇక పెళ్లిచేసుకున్నాను కదా అని సంబరపడిపోయాడు. ఆ విద్యార్థిని కూడా ముసిముసి నవ్వులతోమురిసిపోయింది. కానీ చివరకు ఆ యువకుడు కటకటాల పాలయ్యాడు. తమిళనాడులోని కడలూరుజిల్లాకు చెందిన 17 ఏళ్లయువకుడు పాలిటెక్నిక్ చదువుతున్నాడు. తనకు తెలిసిన 16 ఏళ్ల అమ్మాయి ఇంటర్ చదువుతోంది. వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. అయితే బస్టాండ్‌లోనే ఆ విద్యార్థినికి యువకుడు తాళికట్టేశాడు. ఫ్రెండ్స్ కూడా పూలు చల్లి ఆశీర్వదించారు. పెళ్లిచేసుకున్నామని ఎంతో సంతోషపడిన వారికి ఈ విడియో సోషల్‌మీడియాలో వైరల్‌కావడంతో పోలీసులు స్పందించారు. చైల్డ్ మ్యారేజ్ చట్టం కింద వారిపై పోలీసులు కేసులునమోదుచేసారు. పాలిటెక్నిక్ విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ అమ్మాయికి వారి తల్లి తండ్రులకు పోలీసులు కౌన్సెలింగ్‌నిర్వహించారు. బాలల సంక్షేమ అధికారి రమ్య నేతృత్వంలో ఈఘటనపై అధికారుల బృందం విచారణ జరుపుతోంది. విద్యార్థుల పెళ్లి విడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసిన బాలాజీ గణేశ్‌ను కూడా అరెస్టుచేసారు.



## మీ పిల్లల్ని స్కూలుకు పంపిస్తున్నారా?

## త్రిపుర పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశ్నలు

**అగర్తలా, అక్టోబరు 12:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈశాన్య రాష్ట్రం త్రిపురలో పర్యటించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం అగర్తలా విమానాశ్రయానికి చేరుకున్న ఆమెకు గవతర్నర్ సత్యనారా యణ్ ఆర్య, సిఎం మాణిక్ సాహా, కేంద్ర సహాయ మంత్రి ప్రతిమ భౌమిక్ తదితరులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి నేరుగా నర్సింగర్ చేరుకున్న రాష్ట్రపతి ముర్ము హైకోర్టు సిజె జస్టిస్ ఇంద్రజిత్ మహంతితో కలిసి జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె దుర్గాబారి తేయాకు ఎస్టేట్‌ను సందర్శించారు. అక్కడి తేయాకు కార్మికులతో కాసేపు ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారిని రాష్ట్రపతి పలు ప్రశ్నలు అడిగారు. మీ పిల్లల్ని పాఠశాలలకు పంపిస్తున్నారా? మీకు ఉచిత బియ్యం, ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? అని అష్టమి ముండా అనే మహిళను రాష్ట్రపతి అడిగారు. ఈ పర్యటనలో తన వెంట ఉన్న సిఎం మాణిక్ సాహా, స్థానిక ఎమ్మెల్యే కృష్ణధాన్ దాస్‌లను గుర్తుపట్టగలరా? అని కార్మికుల్ని అడగ్గా వారంతా తెలుసు అన్నట్లుగా స్పందించారు. వీళ్లు ఇక్కడివారే మీకు ఏ సమస్య ఉన్నా వారిని సంప్రదించండి అని తేయాకు కార్మికులకు రాష్ట్రపతి సూచించారు. అంతకుముందు విమానాశ్రయంలో రాష్ట్రపతి త్రిపుర స్టేట్ రైఫిల్స్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తేయాకు కార్మికులతో రాష్ట్రపతి మాట్లాడిన అనంతరం ఎమ్మెల్యే దాస్ మీడియాతో మాట్లాడారు. తొలిసారి ఒక రాష్ట్రపతి తమ తేయాకు ఎస్టేట్‌ను సందర్శించారని ఎంతో గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి రాక సందర్భంగా తేయాకు గార్డెన్ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2135, మృతులు 9

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,18,533

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2135 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,18,533కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,63,406 మంది కోలుకోగా 26,292మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

## సైనిక శక్తితో సెమీకండక్టర్ సంస్థలను స్వాధీనం చేసుకోలేరు

## స్పష్టం చేసిన తైవాన్ ఆర్థిక మంత్రి వాంగ్ మెయి హువా

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** తమ దేశం క్షేమంగా ఉంటేనే ప్రపంచానికి సెమీకండక్టర్ల సరఫరాలు సురక్షితంగా ఉంటాయని తైవాన్ ఆర్థిక మంత్రి వాంగ్ మెయి హువా పేర్కొన్నారు. ఆమె అమెరికాలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా చిప్స్ సరఫరాపై కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా ఏ మాత్రం దుందుడుకుగా వ్యవహరించినా దానికి మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సైనిక శక్తితో తమ సెమీకండక్టర్ సంస్థలను స్వాధీనం చేసుకోలేరన్నారు. వాంగ్ తన పర్యటనలో భాగంగా సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌లో మాట్లాడారు. తైవాన్ విషయంలో జోక్యం చేసుకొంటే చైనాపై ఆ ప్రతికూల ప్రభావం పడుతుందని ఆమె పరోక్షంగా హెచ్చరించారు. ప్రపంచంలోనే అతిపెద్దదైన చిప్స్ తయారీ కాంట్రాక్టర్ అయిన తైవాన్ సెమీకండక్టర్ మానిఫ్యాక్చరింగ్ కంపెనీని సైనిక శక్తితో స్వాధీనం చేసుకుంటే అది కార్యకలాపాలను నిలిపివేస్తుందని పేర్కొన్నారు.

తైవాన్‌కు ఏమి జరిగినా దాని ప్రతికూల ప్రభావం ప్రపంచంపై పడుతుంది అని గతంలో ఆమెరికా మంత్రి ఆంటోనీ బ్లింకెన్ చేసిన వ్యాఖ్యలను వాంగ్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇదే విషయాన్ని తాను మరోరకంగా చెప్పాలనుకుంటున్నట్లు వెల్లడించారు. తైవాన్ క్షేమంగా ఉంటే ప్రపంచ సెమీకండక్టర్ల సరఫరా వ్యవస్థ సురక్షితంగా ఉంటుంది. అమెరికా దాని మిత్రదేశాలతో కలిసి అత్యంత సమర్థంగా చిప్స్ ఉత్పత్తి చేయడానికి తైవాన్ అత్యంత ఆసక్తిగా ఉంది అని పేర్కొన్నారు. అమెరికా, తైవాన్ సంబంధాలు బలోపేతం చేయడంపై అమెరికా కాంగ్రెస్‌లోని రెండు వర్గాలు మద్దతునివ్వడాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. అమెరికా దేశీయంగా చిప్స్ తయారీ పరిశ్రమను ప్రోత్సహించడంపై తాము ఆందోళన చెందడం లేదని



వాంగ్ పేర్కొన్నారు. తైవాన్‌లో దాదాపు 40 ఏళ్లుగా నిర్మించుకొంటూ వచ్చిన సెమీకండక్టర్ పరిశ్రమ చాలా బలంగా ఉందని పేర్కొన్నారు. తైవాన్ వంటి మరో సరఫరా వ్యవస్థను సృష్టించడంగానీ, భర్తీ చేయడంకానీ చాలా కష్టమని వాంగ్ పేర్కొన్నారు.



## వివిటి,ఎపి, ఐబిఎస్ గ్లోబల్ మధ్య అవగాహనా ఒప్పందం

**చెన్నై, అక్టోబరు 12 ప్రభాతవార్త :** విఐటి-ఎపి విశ్వవిద్యాలయం మరియు ఐబిఎస్ గ్లోబల్ మధ్య అవగాహనా ఒప్పందం జరిగింది. మంగళవారం జరిగిన కార్యక్రమంలో అవగాహనా ఒప్పందాని న్ని ఇరు సంస్థల ప్రతినిధులు కుదుర్చుకున్నారు. ఐబిఎస్ గ్లోబల్ ఒక పోలండ్ ఆధారిత సంస్థ. సాంకేతిక ఉత్పత్తి అభివృద్ధికి సహకరించడానికి మరియు ప్రపంచ స్థాయిలో విఐటి-ఎపి విశ్వవిద్యాలయం ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, వివిధ కార్యక్రమాలు మరియు ఈవెంట్‌లను అమలు చేయడానికి ఐబిఎస్ గ్లోబల్ తన మద్దతును అందిస్తుంది. ఇన్నోవేటర్లు మరియు స్టార్టప్‌లకు నిధులు మంజూరు అవకాశాలను అన్వేషించడానికి అవాహనా ఒప్పందం ఉపయోగపడుతుందని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి తెలిపారు. ఐబిఎస్ గ్లోబల్‌తో అవగాహనా ఒప్పందం ద్వారా విఐటి-ఎపి విశ్వవిద్యాలయ విద్యార్థులు, ఆచార్యులు అంకుర సంస్థల ఏర్పాటు మరియు నూతన ఆవిష్కరణలకు అవసరమైన గ్రాంట్ పొందేందుకు ఐబిఎస్ గ్లోబల్ సహాయపడుతుందని ఆ సంస్థ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ రామన్ తేజ వెనిగళ్ల తెలియజేశారు.

## మనీలాండరింగ్‌కేసుల్లో పాక్‌ప్రధానికి ఊరట ఆధారాలు లేవని కొట్టివేసిన ఫెడరల్‌కోర్టు

**ఇస్లామాబాద్, అక్టోబరు 12:** మనీలాండరింగ్‌కేసులో పాకిస్తాన్‌ప్రధానితోపాటు ఆయన కుమారుడిని నిర్దోషిగా తేలుస్తూ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి చెందిన ప్రత్యేక న్యాయస్థానం బుధవారం తీర్పుచెప్పింది. ఈకేసులోప్రధాన మంత్రి షెహబాజ్ ఆయన కుమారుడు పంజాబ్ మాజీ సిఎం హంజా షెహబాజ్‌లకు వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లభించలేదని పేర్కొంటూ న్యాయమూర్తి ఇజాజ్ హసన్ తీర్పు వెల్లడించారు. అయితే ఈకేసులో ప్రధానమంత్రి చిన్నకుమారుడు సులేమాన్‌ను మాత్రం కోర్టు ఇప్పటికే నేరస్థుడిగాప్రకటించింది. 2019నుంచి పరారీలో ఉన్న ఆతడు యుకెలో ఉన్నట్లు సమాచారం. రూ.1600 కోట్ల పాకిస్థాన్ కరెన్సీకి సంబంధించి షెహబాజ్‌తోపాటు ఆయన కుమారులపై అవినీతినిరోధక చట్టం, యాంటి మనీలాండరింగ్‌చట్టంలోని పలుసెక్షన్లకింద 2020 నవంబరులో కేసులునమోదయ్యాయి.

వీటిలో ఇప్పటికే షెహబాజ్ చిన్నకుమారుడు నేరస్థుడిగా నిర్ధారణకాగా ప్రధానిపై విచారణకొనసాగింది. ఇందులోభాగంగా తుదివాదనలు అక్టోబరు రెండోవారంలో మొదలయ్యాయి. ప్రధాని తరపున వాదనలు వినిపించిన న్యాయవాది అమ్జద్ పర్వేజ్ ఎఫ్ఐఎ చేసిన ఆరోపణలకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవని తెలిపింది.

## 62.78 కోట్లకుపెరిగిన ప్రపంచ వైరస్‌కేసులు

## 65.64 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, అక్టోబరు 12:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు ఎక్కడా తగ్గుతున్న దాఖలాలులేవు. కొత్తకేసులు స్వల్పస్థాయిలోనే ఉన్నా నమోదవుతూనే ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి మొత్తం 62.78 కోట్లమందికికరోనాసోకి 65.64 లక్షలమంది చనిపోయారు. మరో 38,677 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 60.73కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 23.03 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.27 లక్షలమంది చనిపోయారు. మరో 10,023 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 22.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 54.35 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.69 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.44 లక్షలమంది చనిపోయారు.



# లక్ష్మణరేఖ ఎక్కడ ఉందో మాకు తెలుసు

## నోట్ల రద్దు కేసులో కేంద్రానికి సుప్రీం చురకలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** ప్రభుత్వ విధాన నిర్ణయాల సమీక్షపై లక్ష్మణరేఖగురించి తమకు తెలుసునని అయితే ఈసమస్య కేవలం విద్యాపరమైన కసరత్తుగా మారిందా లేదా అనే నిర్ధారణకు రావాలంటే 2016 నోట్లరద్దునిర్ణయాన్ని పరిశీలించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. రాజ్యాంగ ధర్మాసనం ముందు ఏదైనా సమస్య తలెత్తినపుడు సమాధానం చెప్పడం తన విధి అని గమనించిన జస్టిస్ ఎస్ఎ నజీర్‌నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తులధర్మాసనం కేంద్రాన్ని భారతీయ రిజర్వుబ్యాంకులను తమ వివరణ ఇవ్వాలని ఆదేశించింది. 500 నోట్లరద్దును సవాల్‌చేస్తూ దాఖలైన పిటిషన్లపై సమగ్ర అఫిడవిట్లు ఇవ్వాలని సుప్రీం ఆదేశించింది. వెయ్యినోట్ల రద్దుపై చట్టాన్ని సరైన కోణంలో సవాలుచేయనిపక్షంలో సమస్య తప్పనిసరిగా విద్యాపరంగానే ఉంటుందని అటార్నిజనరల్ ఆర్ వెంకటరమణి పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థకు హానికలిగించే అక్రమ నగదు బదిలీని అరికట్టేందుకు అధిక విలువకలిగిన బ్యాంకునోట్లను ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధిక విలువకలిగిన బ్యాంకునోట్లచట్టం 1978లో ఆమోదించామని అడ్వకేట్‌జనరల్ తెలిపారు. ఈ కసరత్తు విద్యాపరంగా ఉందా లేక అసంబంధంగా మారిందా అన్నది ప్రకటించాలంటే ఇరుపక్షాలు అంగీకరించనందున సమగ్రపరిశీలన అవసరమని పేర్కొన్నారు. లక్ష్మణరేఖ ఎక్కడ ఉందో మాకు ఎల్లప్పుడూ తెలుసని కానీ అదిచేసిన విధానాన్నే పరిశీలించాలని జస్టిస్‌లు బిఆర్ గవాయి, ఎఎస్‌బోపన్న, వి. రామ సుబ్రహ్మణియన్, బివి నాగరత్నలతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా విద్యారంగ సమస్యలపై కోర్టుసమయాన్ని వృధా చేయకూడదని అన్నారు. పిటిషనర్ వివేక్ నారాయణ శర్మ తరపున సీనియర్ న్యాయవాది శ్యామ్‌దివాన్ మాట్లాడుతూ ఈకేసులను రాజ్యాంగ ధర్మాసనం ముందు ఉంచాలని మునుపటి బెంచ్ చెప్పినందున రాజ్యాంగ ధర్మాసనం సమయం వృధా అనే పదాలు తనను ఆశ్చర్యపరిచాయన్నారు. సీనియర్ న్యాయవాది చిదంబరం తన వాదనలు వినిపిస్తూ ఈసమస్య అకడమిక్‌గా మారలేదని, అత్యున్నత న్యాయస్థానం నిర్ణయించాల్సి ఉందన్నారు. ఈ తరహా నోట్లరద్దుకు పార్లమెంటుప్రత్యేక చట్టం అవసరయిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇపుడు ఈకేసును నవంబరు తొమ్మిదవ తేదీకి విచారణ చేస్తామని వాయిదావేసింది. 2016 డిసెంబరు 16న అప్పటి చీఫ్‌జస్టిస్ టిఎస్ ఠాకూర్ నేతృత్వంలోని ధర్మాసనం నిర్ణయం చెల్లుబాటు ఇతర సంబంధిత అంశాలను అధికారిక ప్రకటనకోసం ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనానికి సూచించింది. బ్యాంకు ఖాతాలలో జమచేసిన నిధులనుంచి నగదు ఉపసంహరణపై పరిమితి చట్టంలో ఎటువంటి ఆధారంలేదని, మరియు ఆర్టికల్ 14,19, 21ని ఉల్లంఘించినట్లుందా అన్నది ధర్మాసనం పరిశీలనలో ఉండాలన్నారు. 14వ అధికరణం చట్టంముందు సమానత్వాన్ని అందిస్తుందని, 19వ అధికరణం వాక్, భావప్రకటనాస్వేచ్ఛకు సంబంధించినదని, 21వ అధికరణం జీవితం వ్యక్తిగత స్వేచ్ఛను రక్షించే ప్రాథమిక హక్కుతో వ్యవహరిస్తుందని అన్నారు. ధర్మాసనం విచారణకోసం అనేక ప్రశ్నలను కూడా రూపొందించింది.

## రిటైల్ ద్రవ్యోల్బణం 7.41%

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** భారత్‌లో రిటైల్‌ద్రవ్యోల్బణం సెప్టెంబరులో 7.41శాతానికిపెరిగింది. గడచిన ఏప్రిల్‌నుంచి చూస్తే అత్యంత గరిష్టానికి చేరింది. ఆహారం, విద్యుత్ వ్యయాలుపెరగడంతో ఏప్రిల్‌నుంచి గరిష్టస్థాయిలోపెరిగినట్లు తెలుస్తోంది. కేంద్ర అర్థగణాంకశాఖ విడుదలచేసిన గణాంకాలనుచూస్తుంటే సిపిఐ ద్రవ్యోల్బణం ఏడాది క్రితం ధరలతరహాలోనే నమోదయింది. గత ఏడాది ఇదేనెలలో కూడా 7.41శాతంగా నమోదయింది. అదే అంతకుముందు ఆగస్టునెలలో ఏడుశాతంగా ఉంది. ధరలపెరుగుదలకారణంగా ఆర్‌బిఐ తన మానిటరీ పాలసీ కమిటీలో ద్రవ్యోల్బణం ప్రామాణికంగా వడ్డీరేట్లను మరోసారి సరవించే అవకాశాలున్నాయని నిపుణులుచెపుతున్నారు. కీలక రెపోరేట్లను మూడేళ్ల గరిష్టానికి అంటే 5.9శాతానికి పెంచింది. నాలుగుసార్లు రెపోరేట్లను పెంచింది. కేంద్ర బ్యాంకు మరింతగా పాలసీ సిరవణలకు వచ్చే అవకాశాలను ఈ ద్రవ్యోల్బణ పెరుగుదల స్పష్టంచేస్తోంది. ఆర్‌బిఐ గవర్నర్‌శక్తికాంతదాస్ గతంలోనే ద్రవ్యోల్బణం కట్టడికిచర్యలుచేపట్టాల్సి ఉందని, ఆర్థికవృద్ధిపై ఈ ప్రభావం పడకుండాచూడాలని తెలిపిన సంగతి తెలిసిందే. రిటైల్‌ద్రవ్యోల్బణంలో ఎక్కువగా ఆహార విభాగంలోనే ధరలుపెరిగాయి. నిత్యావసర పంటలు గోధుమలు, బియ్యం, పప్పుదినుసులు వంటివి గృహావసరాల బడ్జెట్‌ను పెంచుతూ పోయాయి. ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఫలితంగాకూడా కొన్ని పరిణామాలు ధరలపై ప్రభావంచూపించాయి. నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు ఇప్పటికే కొవిడ్ సంబంధిత ఆర్థిక షాకులు ఎదుర్కొంటున్నది.ఆహారం, ఇంధన ధరలుపెరగడంతో సామాన్యమధ్యతరగతి ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 79 నుంచి 82 రూపాయలకు చేరింది. ఇప్పటివరకూ డాలరుతో చెలామణిచూస్తే పదిశాతం వరకూ తగ్గింది. దీనితో రిజర్వుబ్యాంకు డాలర్లకొనుగోలుపై దృష్టిపెట్టింది. 100 బిలియన్ డాలర్లుతో డాలర్లకొనుగోలుకు మార్కెట్ జోక్యంతో కొంతమేర కట్టడి అయింది. డాలర్‌చెలామణి పెరగడంవల్లనే భారత్ విదేశీ మారకద్రవ్యనిల్వలు అడుగంటిపోతున్నాయి.





### శాశ్వత అధ్యక్ష పదవి కోసం

## జిన్‌పింగ్ కలలు

### కమ్యూనిస్టు సమావేశాలే ఇందుకు వేదిక

**బీజింగ్, అక్టోబరు12:** ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశం అయిన చైనా అధ్యక్షుడిగా జీజిన్‌పింగ్ మూడోసారి ఆదేశ అధ్యక్షుడగా వచ్చేందుకు తన శక్తియుక్తులన్నీ ప్రయోగిస్తున్నారు. ఈనెల 16వ తేదీ జరిగే 20వ చైనా కమ్యూనిస్టుపార్టీ మావేశాల్లో మరోసారి అధ్యక్షుడిగా కొనసాగేందుకు అవసరమైన కసరత్తులు వేగవంతంచేసారు. మావో జెడాంగ్ తర్వాత జిన్‌పింగ్ అత్యంత శక్తివంతమైన సమర్థనేతగా చైనాలోకనిపిస్తున్నట్లు రాజకీయ నిపుణుల విశ్లేషణ. ఎనిమిదవ కమ్యూనిస్టు కాంగ్రెస్‌లో కమ్యూనిస్టు ప్రధాన కార్యదర్శి, సెంట్రల్ మిలిటరీ కమిషన్‌ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జిన్‌పింగ్ కాలక్రమేణా పార్టీపై పట్టు బిగించారు. చైనాను సమిష్టి నాయకత్వ సాంప్రదాయ నుంచి బైటికి తెచ్చేందుకు కృషిచేసాడు. కొన్నిసార్లు నిస్పందేహంగా, కొన్నిసార్లు సంయమనం పాటించి అన్ని వ్యూహాలద్వారా తన ప్లాన్ చాపకిందనీరులా అమలుచేసాడు. అయితే వాటిని అమలుచేడం అంత తేలికకాదని తేలిపోయింది. 2013లో చైనా అధ్యక్ష బాధ్యతలు తర్వాత జిన్‌పింగ్ ద్రోహులు, అవినీతిపరులు, అసమర్థులని భావించే అధికారులను తొలగించాలనే నిర్ణయించారు. ఆ ఖాళీ స్థానాలను తనమిత్రపక్షాలతో భర్తీచేయడంతో జిన్‌పింగ్ అధికారాలు పటిష్టంచేసుకున్నారు. జిన్‌పింగ్ తన పదవీకాలంలో ఇప్పటివరకూ 47 లక్షలమంది అధికారులపై విచారణలు జరిపించారని అంచనా. 2013లో పదవికి వచ్చినా 2015 తర్వాత చైనా ఆర్మీపై తన పట్టును బలోపేతం చేసేందుకు కృషిచేసారు. చనిపోయేంతవరకూ చైనాకు శాశ్వత అధ్యక్షుడుగా కొనసాగాలనికలలు కంటున్న జిన్‌పింగ్ కలలకు ఆదేశ సైన్యం ప్రతిబంధకం కావచ్చు.

ముందే పసిగట్టిన జిన్‌పింగ్ అన్ని తిరుగుబాట్లను అరికట్టేందుకు 2015నుంచి సైన్యంలో విస్తృత సంస్కరణలు తొలగింపులను షురూ చేసారు. తనకు నమ్మకస్తులైన వారిని ఉన్నతస్థానాల్లో నియ మించుకున్నాడు.

## నరబలి కేసులో నిందితులకు జ్యుడీషియల్ కస్టడీ

కోచి, అక్టోబరు 12: కేరళలోని పతనంతిట్టలో నరబలికి పాల్పడ్డారని అరెస్టుచేసిన నిందితులు ముగ్గురికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించారు. కడవంత్ర పోలీసులు బుధవారం ఉదయం ఎర్నాకుళంలోని జ్యుడిషియల్‌ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో మహ్మద్‌షఫీ, భగవత్‌సింగ్, ఆతనిభార్య లైలాలను హాజరుపరిచారు. మృతురాలు పద్మసోదరి పళని అమ్మ ఫిర్యాదు మేరకు కేరళపోలీసులు దర్యాప్తు చేపట్టారు. లాటరీ టికెట్లు అమ్ముతూ జీవనోపాధి పొందుతున్న పద్మ ఈ ఏడాది సెప్టెంబరు 26 నుంచి కనిపించకుండాపోయిందని ఎమ్మెల్యే పళని అమ్మ ఫిర్యాదుచేసారు. గతనెల 26న షఫీ ఆమెను వాహనంలో తీసుకెళ్లినట్లు దర్యాప్తులో తేలింది. నిందితుడు బాధితురాలిని వాహనంలో తీసుకెళుతున్న దృశ్యాలు సిసిటివి విజువల్స్ నుంచి లభించాయనిపోలీసులు అందచేసిన రిమాండ్‌రిపోర్టులో వెల్లడించారు. నిందితుడిని పోలీసు శైలిలో విచారించగా ఆరోజు పతనంతిట్ట జిల్లా ఎలంతూరులోని ఓ ఇంట్లో ఆమెను ముగ్గురుకలిసి హత్యచేసినట్లు తేలింది. ఒక అడల్ట్‌మూవీలో నటించేందుకు డబ్బులు ఇస్తానని నిందితులు ఆమెకు ఎరవేసినట్లు నివేదికలో వెల్లడించారు. రిమాండ్‌రిపోర్టుప్రకారం ఈ ఏడాదిజూన్‌లో రోస్లిన్ అనే మరో మహిళను నిందితులు హత్యచేసినట్లు దర్యాప్తులో తేలింది. హత్యకు గురైన ఇద్దరు మహిళల మృతదేహాలను ఇంటి ఆవరణలో వెలికితీసారు. ముగ్గురునిందితుల్లో సింగ్ ఆతనిభార్య లైలాలు భౌతిక శ్రేయస్సుకోసం నరబడికి కుట్రపన్నారు.



నిందితులు బాధితురాలి శరీరాన్ని 56 ముక్కలుచేసి నరబలి ఇచ్చినట్లు తేలింది. ఇందుకోసం తవ్విన గుంతల్లోనే శరీరభాగాలను పూడ్చిపెట్టినట్లు రిమాండ్‌రిపోర్టులోపేర్కొన్నారు. బాధితురాలిని తీసుకెళ్లేందుకు ఉపయోగించిన వాహనం నిందితులు ఉపయోగించిన మొబైల్ ఫోన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసును మరింతగా విచారించేందుకు బాధితులకు సంబంధించిన మొత్తం వస్తువులను స్వాధీనం చేసుకునేందుకు నిందితుల కస్టడీ అవసరమని పోలీసులు కోర్టుకు నివేదించారు.

# వర్కింగ్ కమిటీకి ఎన్నికలు నిర్వహిస్తా పార్లమెంటరీబోర్డు పునరుద్ధరిస్తా

### కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి శశిథరూర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైతే తాను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి కూడా ఎన్నికలు నిర్వహిస్తానని అధ్యక రేసులో ఉన్న అభ్యర్థి శశిథరూర్ పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో అమలుచేసిన డిక్లరేషన్‌నుపూర్తిగా అమలుచేస్తానని మేథోమథనం కీలకనిర్ణయాలన్నింటినీ అమలుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తిరువనంతపురం ఎంపి పేర్కొన్నారు. అలాగే పార్లమెంటరీ బోర్డు పున రుద్ధరణ అవసరమయితే ప్రస్తుత రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీపరంగా అధి.కారాలను వికేంద్రీ కరించాలని, పార్టీలోని అట్టుడుగుస్థాయి ఆఫీస్‌బేరర్లకు నిజంగా అది .కారాలు అవసరమేనన్నారు. కాంగ్రెస్ అధ్యక్షపదవిలో తాను ఎన్నికైతే పార్టీకోసం తన ప్రణాళికలు పూర్తిస్థాయిలో అమలు చేస్తానన్నారు. మా అంతర్గతంగా పార్టీని శక్తి వంతం చేసేందుకు వర్కింగ్‌కమిటీకి ఎన్నికలను పిలవడం ఒక ముఖ్యమైన కీలక అడుగు అని అన్నారు. అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పెంచుతామన్నారు. సిడబ్ల్యుసి ఎన్నికలు 25 ఏళ్లకాలంగా నిద్రాణంగా ఉన్న పార్లమెంటరీబోర్డు పునరుద్ధరణ ఏకగ్రీవంగా ఆమోదించిన ఉదయ్‌పూర్ డిక్లరేసన్‌కు అవసరమైన ప్రస్తుత సంస్థాగత రాజ్యాంగ క్రమాన్ని పూర్తిగా అమలుచేస్తానని శశిథరూర్ అన్నారు. 2020 డిసెంబరులో సంస్థాగత సంస్కరణలు రావాలని సోనియా గాంధీకి లేఖరాసిన 23 మందినేతల్లో శశిథరూర్‌కూడా ఉన్నారు. 50 సంవత్సరాలకంటే తక్కువ వయసు ఉన్నవారికి విస్తృత ప్రాతినిధ్యం కల్పించాలని అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకోసం పార్టీని సమాయత్తంచేయడానికి విస్తృత స్థాయి సంస్థాగత సంస్కరణలున్నాయని ఒకే వ్యక్తికి ఒకే పదవి ఒకే కుటుంబం ఒక టికెట్ వంటి నియమాలు అమలుకావాల్సిందేనన్నారు. పిసిసిలు, బ్లాక్‌కాంగ్రెస్ నేతలకు అధికారాలిచ్చి రాష్ట్రాల్లో పార్టీని బలపరచాలని తాను భావిస్తున్నట్లు తెలిపారు. మనందరం అన్న నినాదాన్ని ఇష్టపడతానని క్షేత్రస్థాయి నాయకులకు అధికారాలను అప్పగించడం, కార్య కర్తలను భాగస్వాములను చేయడం కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడమే పరిపాలన కీలకాంశాలన్నారు.



# వడ్డీలతో పెరుగుతున్న బకాయిలు
# ఆటుపోటుల మధ్య శ్రీకాళహస్తి మున్సిపాలిటి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పురపాలకసంఘానికి కొందరు చెల్లించాల్సిన పన్నులు సకాలంలో చెల్లించకపోవటంతో అప్పులపై వడ్డీలకు వడ్డీలతో రానిబకాయిలు తడిసి మోపెడు లెక్కల్లో చూపుతుంది. అసలు కంటే వడ్డీల లెక్క నాలుగైదురెట్లు పెరిగింది. రాని బకాయిలు కోట్లలో చూపుతుంది. ఇక శ్రీకాళహస్తికి రావాల్సిన దేవస్థానం నుంచి మొత్తాలు వసూలు కావటం లేదు. అయితే చెల్లింపుల్లో దేవస్థానం నిర్లక్ష్యం వహించటంతో మున్సిపాలిటి అభివృద్ధిలో వెనుకబడుతుంది. అయితే అభివృద్ధి పనులు చేపట్టాలంటే పన్నులు వసూలు చేయాల్సిందే. 2016లో ఇక్కడ పని చేసిన ప్రస్తుత విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో పని చేస్తున్న ఇఓ మున్సిపాలిటికి 2004 నుంచి ఇస్తున్న పార్కింగ్ ఫీజులు రూ.30లక్షలకు ఎగనామం పెడుతూ తీర్మానం రాసారు.దాంతో మున్సిపాలిటికి ప్రతి ఏడాది వచ్చే రూ.30లక్షలు అదాయం తగ్గింది. ఈ బకాయిలు వస్తాయా? శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో 18,414 అసెస్‌మెంట్లు ఉన్నాయి. వాటి నుంచి ప్రతి ఏటా పన్నుల డిమాండ్ రూ.8కోట్ల డిమాండ్ ఉంది. అయితే ప్రతి ఏడాది సిబ్బంది పరుగులు తీసి వసూళ్లు చేస్తే 90శాతం వసూలు అవుతుంది. ఈ ఆర్థిక సంవత్సరం పరిస్థితి పరిశీలిస్తే ఇప్పటి వరకు రూ.3.60కోట్లు మాత్రమే వసూలు చేశారు. కమిషనర్ బి.బాలాజినాయక్ రోజూ కలెక్షన్ల జాబితా ముందుపెట్టుకొని తల పట్టుకుంటున్నారు. ఇక ప్రభుత్వ కార్యాలయాల నుంచి సుమారు రూ.2.5కోట్లు బకాయిలు వసూలు కావాల్సి ఉంది.అయితే ఈ మొత్తం వస్తుందా? లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇందులో ఉదాహరణకు శ్రీకాళహస్తి ఎంపిడిఓ కార్యాలయాన్ని పరిశీలిస్తే పన్ను వసూళ్ళు రూ.4లక్షలు కాగా దీనిపై వడ్డీ రూ.8లక్షలు వారు అసలు చెల్లిస్తామని చెల్లించారు. కానీ వడ్డీలపై వడ్డీలతో నడ్డి విరుస్తున్నారు. ఇదే పరిస్థితి దేవస్థానంకు అనుబంధంగా స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను పరిశీలిస్తే ఇక్కడ నుంచి కూడా సుమారు రూ.10లక్షలకు పైగా పన్నులు వసూలు కావస్తుందని తెలిసింది.ఈ కళాశాలను మూసివేసారు. దాంతో ఇక్కడ వసూళ్ళ కోసం కోర్టును ఆశ్రయించారు.ఇలా ప్రభుత్వ కార్యాలయాలకు సంబందించిన బకాయిలు వసూలు అవుతాయా? అని చర్చించుకుంటున్నారు.

దేవస్థానం పేచీతో నష్టం: 2004కు పూర్వం దేవస్థానం కార్‌పార్కింగ్‌తో పాటు మున్సిపల్ పార్కింగ్ ఫీజులను వసూలు చేసే వారు. అయితే పుణ్యక్షేత్రంలో రెండు పార్కింగ్ ఫీజులు కట్టడానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడుతున్నారని భావించి ఒకే ఫీజు వసూలు చేయాలని అప్పటి నాయకులు తీర్మానించారు. అంతేకాకుండా ఇటు మున్సిపాలిటి, అటు దేవసస్థానం టెండర్లు నిర్వహించటం కాంట్రాక్టర్లు మున్సిపాలిటికి సక్రమంగా చెల్లించక ఎగ్గొటడంతో ఒకే టెండర్ నిర్వహించాలనీ తీర్మానించారు. అయితే నిర్వహణను దేవస్థానంకు అప్పగిస్తూ ప్రతి ఏటా మున్సిపాలిటికి దేవస్థానం రూ.30లక్షలు చెల్లించాలనే ఒప్పందం చేసుకున్నారు. ఈ మేరకు దేవస్థానమే ఏటా రూ.1.2కోట్లకు టటెండర్లు నిర్వహించి వారు వసూలు చేసుకుంటూ మున్సిపాలిటికి రూ.30లక్షలు చెల్లిస్తూ వచ్చారు. 2014లో మున్సిపాలిటి తమకు ఇవ్వాల్సిన వాటాను పెంచాలని వచ్చిన మొత్తంలో 40శాతం ఇవ్వాలని లేదంటే మున్సిపల్ నిర్వహణ కష్టంగా మారిందని మొరబెట్టుకున్నారు. 2016లో ఇక్కడ ఇఓగా పని చేసిన భ్రమరాంబ మున్సిపాలిటికి మేమెందుకు ఇవ్వాలని పేచీ పెట్టారు.కాంట్రాక్టర్లు గిట్టుబాటు కాదని కోర్టుల్లో వ్యాజ్యాలు వేసారని పెండింగ్ పెట్టారు. అప్పటి నుంచి మున్సిపాలిటి దేవస్థానంతో పోరాడుతూనే ఉంది. సంవత్సరాలు గడిచి పోతున్నాయి. కానీ ఒప్పందం మాత్రం దేవస్థానం అమలు చేయటం లేదు. ప్రస్తుతం వచ్చిన కమిషనర్ బాలాజి నాయక్ ఈ అంశాన్ని స్థానిక శాసనసభ్యుని దృష్టికి కూడా తెచ్చారు. శాసనసభ్యుడు కూడా మున్సిపాలిటికి ఇవ్వాల్సిన మొత్తంను చెల్లించాలని సూచించారు.కానీ అమలు జరగలేదు. ప్రతి వారం మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలయ ఇఓ వద్దకు వెళ్ళి బాబ్బాబు అంటూ బతిమలాడుతున్నారరు.కానీ ప్రయోజనం లేదు. దాంతో కమిషనర్ మీరెందుకు ఇవ్వలేకపోతున్నారో రాతమూలకంగా ఇవ్వమంటూ కోరుతున్నారు. రాతమూలక ఒప్పందాన్ని ఎందుకు అమలు చేయటం లేదని ప్రశ్నిస్తున్నారు.ఇలా ఆదాయ వనరుల్లేక మున్సిపాలిటి ప్రగతి పడకేస్తుంది. కాలనీలు పెరుగుతున్నా అసెస్‌మెంట్లు ఎందుకు పెరగవు? శ్రీకాళహస్తి మున్సిపాలిటి గతంలో 24 చదరపు కిలో మీటర్లు ఉండేది. ప్రస్తుతం పట్టణం నాలుగువైపులా 20కిలోమీటర్లు పెరిగింది.కానీ అసెస్‌మెంట్‌లు ఎందుకు పెరగటం లేదనేది శేష ప్రశ్న.రాజీవ్‌నగర్ కాలనీలో సుమారు 10వేల ఇళ్ళు నిర్మించారు.జగనన్న కాలనీల్లో ఇళ్ల వెలుస్తున్నాయి. కానీ పన్ను విధించాలంటే సవాలక్షనిబంధనలతో పెండింగ్ పడుతుంది. అలాగే ఎస్‌డికె నగర్‌లో వేల ఇళ్ల వెలుస్తున్నాయి. మరి అసెస్ మెంట్లు ఎందుకు పెరగటం లేదు? ఇందులో లోపం ఏమిటి? అనేది అధికారులు పరిశీలించుకోవాలి.



# జల దిగ్బంధంలో గ్రామాలు

**అనంతపురం రూరల్,అక్టోబర్12ప్రభాతవార్త:** అనంతలో గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ఓ వైపు అనంత నగరంతో పాటు,రూరల్ మండలంలోని గ్రామాలల్లో జలకళ సంతరించుకుని వాగులు,వంకలు,చెరువులు నిండి పొంగి పోర్లడంతో మరో వైపు నగరంలోని లోతట్టు ప్రాంతాలు సోమనాథ్‌నగర్, రజక్‌నగర్,విశ్వశాంతినగర్,అనేక డివిజన్‌లు, రూరల్ మండలంలోని కాటిగానికాల్వ, కక్కలపల్లి, ఆలమూరు, కట్టకిందపల్లి, కక్కలపల్లికాలనీ, రుద్రంపేట, కురుకుంట, వైఎస్ఆర్‌కాలనీ, కామారుపల్లి, చిన్నంపల్లి, అక్కంపల్లి, కొడిమి, రాచానపల్లి, సదాశివనగర్ గ్రామాలు జల దిగ్బందం కావడంతో అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత,రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి,ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప,మేయర్ వశీం,డిప్యూటీ మేయర్లు,ఎంపిలు తలారి రంగయ్య,గోరంట్ల మాధవ్,జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, డిఎస్పీ శ్రీనివాసులు,సిఐలు, అగ్నిమాపక సిబ్బంది,మండల అధికారులు వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి స్థానిక సర్పంచులు, ఎంపిపిలు,డ్పిటిసిలు, ఎంపిటిసిలు, నాయకులు, సచివాలయా ఉద్యోగులు,వలంర్లీ,కార్మికులను సమన్యాం చేసుకుని జలదిగ్బందంలో ఉన్న ప్రజలను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి కావాలసిన సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది.అదే విధంగా జలదిగ్బందంలో చిక్కుకున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# సిఎం సహకారంతో గ్రంథాలయానికి సొంత భవనాలు: ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం 30 సంవత్సరాల ఏక కుటుంబపాలతో అభివృద్ధికి అమడ దూరం నిలిచిందని ఎక్కడి సమస్యలు అక్కడ తిష్టవేసి జనం సతమత మౌతున్నారని మూడేళ్ళ జగనన్న పాలనలో శ్రీకాళహస్తి అభివృద్ధికి ఏమి కోరినా లేదనకుండా, కాదనకుండా నిధులు అందిస్తున్నారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని స్వర్ణముఃి తీరాన పంచాయతీరాజ్ అతిధి గృహం పక్కనే శ్రీ సరస్వతి నిలయం గ్రంధాలయం సొంత భవనాల నిర్మాణానికి'శంకుస్థాపనకార్యక్రమానికి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి ముఖ్యఅతిధిగా వచ్చారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గానికి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని వివరించారు. ఆ సంప్రదాయాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆచరిస్తున్నారని వివరించారు. నాడు డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రైతుల్ని ఆదుకొనుటకు ఎస్ ఎస్ కెనాల్‌ను మంజూరు చేసారన్నారు.అలాగే తెలుగుగంగ ద్వారా శ్రీకాళహస్తి పట్టణానికి మంచినీరు అందించారని తెలిపారు.అంతేకాక రాష్ట్రంలో మరే ఇతర ప్రాంతాలకు ఇవ్వని ప్రాధాన్యతను డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి అందిస్తూ ఏడువేల ఇళ్ల రాజీవ్ నగర్‌ను మంజూరు చేయటమే కాకుండా ఆయనే స్వతహాగా శంకుస్థాపన చేసారన్నారు. ముఖ్యమంత్రి సేవలు అనిర్వచనీయం: డాక్టర్‌వైయస్ రాజశేఖర్‌రెడ్డి తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గం అంటే కాదనక, లేదనకనిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు.ఈ ప్రాంతంపై ఆయనకు గల గుర్తింపుకు నిదర్శనం ఇక్కడ 25వేల ఇళ్ల నిర్మాణానికి ఆయనే హాజరై శంకుస్థాపన చేసారన్నారు.ఇక ఆలయాలకు సంబంధించి ప్రత్యేక నిధులు కోరినపుడు కాదనకుండా మంజూరు చేస్తున్నారని వివరించారు. ప్రస్తు తం తాము శంకుస్థాపన చేసిన శ్రీ గ్రంథాలయానికి' నిధులు కోరిన వెంటనే రూ.1.2కోట్లు మంజూరు చేసారని వివరించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో గ్రంధాలయం 30 సంవత్సరాలు పరిపాలించిన కుటుంబం పరిపాలనలో తిరుగులేని నాయకుడుగా వెలుగొందారు. కానీ తాను ప్రాతినిధ్యం వహించే శ్రీకాళహస్తిలో గ్రంధాలయం అద్దె భవనాల్లో, ఇరుకు గదుల్లో నిర్వహిస్తుంటే పట్టించుకోలేదని కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఒక్క మాటతో రూ.1.2కోటి ప్రత్యేక నిధులు మంజూరు చేసారంటే ఈ ప్రాంతంపై ఆయనకు గల గుర్తింపుకు నిదర్శనం అన్నారు.దాంతో శాశ్వత భవనాలు నిర్మాణానికి స్థలం వివాదం ఉండేదని అందరికి అందుబాటులో ఉంటుందని విద్యార్థులకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందని పంచాయతీరాజ్ అతిధి గృహం పక్కనే ఏర్పాటు చేసామన్నారు. భావితరాలకుఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావించి ఇక్కడ అన్ని రకాల పీరియాడికల్స్ ఏర్పాటుచేస్తున్నామని వివరించారు.పుణ్యక్షేత్రంలోని గ్రంధాలయంలో శ్రీకాళహస్తి చరిత్ర, ఆలయానికి సంబంధించిన ప్రాధ్యాత కల్గిన గ్రంధాలను అందుబాటులో ఉంచుతామని వివరించారు.ఈ కార్యక్రమాల్లో ముఖ్యఅతిధిగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరుజిల్లా గ్రంధాలయ చైర్మెన్ మధుబాల పాల్గొన్నారు.కార్యక్రమాల్లో గుమ్మడి బాలకృష్ణ, పగడాల రాజు, వయ్యాల కృష్ణారెడ్డి, శెట్టిపల్లి సురేష్, తొట్టంబేడు నాయకుడు ఉన్నవాసు దేవనాయుడు, వడ్లతాంగళ్ బాలాజి ప్రసాద్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ చిట్టివేలుజయగోపాల్, గోరా తదితరులు హాజరయ్యారు.



:గ్రంధాలయానికి భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

# పలు రైళ్ల రద్దు మరికొన్ని పాక్షిక రద్దు

గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 12 ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలోని గుంటూరు డివిజన్ పరిధిలో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం అనుసంధాన, సాంకేతిక పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేయగా మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. ఈ మార్గంలోని గజ్జెలకొండ-తర్లుపాడు స్టేషన్ల మధ్య పూర్తైన 25 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గాన్ని భారతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే సాంకేతిక పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైళ్ల నిర్వహణకు ఈ నెల 19 వరకు అంతరాయం ఏర్పడింది. గుంటూరు-ద్రోణాచలం మధ్య తిరిగే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 19 వరకు ద్రోణాచలం-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17227ను ఈ నెల 20 వరకు రద్దు చేశారు.

# రాష్ట్ర సరిహద్దు గ్రామం ముక్త్యాలలో పీఠాధిపతులు శ్రీనారాయణతీర్థ స్వాముల పరమ పదోత్సవం

**జగ్గయ్యపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** ఆంధ్రా-తెలంగాణా రాష్ట్ర సరిహద్దు గ్రామమైన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామంలో బుధవారం వజినేపల్లి ధవళగిరి శ్రీబదరీనారాయణస్వామి పీఠాధిపతులు శ్రీనారాయనతీర్థ స్వాముల వారి పరమ పదోత్సవాన్ని పండితులు, అర్చకులు, భక్తులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గత నెల 30వ తేదీన శ్రీమన్నారాయణ సాయిధ్యాన్ని పొందిన సందర్భంగా శ్రీబదరినారాయణ స్వామి ఆలయ ప్రతినిధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తుబృందం గత మూడు రోజులుగా ఉత్తర క్రతువుల కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా కొనసాగించారు. తెలంగాణాలోని కోదాడ పట్టణానికి చెందిన చైతన్యస్వామి ఆధ్వర్యంలో 13 మంది పండిత బృంద పంచసూక్తులు, విష్ణు సహ స్రనామ పారాయణచేసి మహదాశీర్వచనం చేశారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు ఆలయం సమీపంలోని వారి బృందావనానికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు.



శ్రీనారాయనతీర్థ స్వాముల వారి పరమ పదోత్సవంలో పండితులు, అర్చకులు

# జీతాలు, పెన్షన్లు కూడా ఇచ్చే పరిస్థితి లేదు

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సిఎస్‌కు మెమొరాండం

## రాష్ట్ర జెఎసి అమరావతి నాయకులు బొప్పరాజు, వైవీరావు

**సచివాలయం. అక్టోబర్ 12. ప్రభాతవార్త:** ఉద్యోగులకు కనీసం జీతాలు, పెన్షన్లు కూడా ప్రతి నెల సకాలంలో కాలంలో ఇచ్చే పరిస్థితి లేదని ఏపీ జెఏసీ అమరావతి నాయుకులు బొప్పరాజు మరియు వైవీరావు అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మని సచివాలయంలోని ఆయన కార్యాలయంలో కలిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏపీ జెఏసీ నాయకులు మెమోరాండం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు రావలసిన పాత మూడు డిఏలకు ఉత్తర్వులు ఇచ్చినా నేటికి చెల్లించకపోవడం, కొత్తగా 2022 జనవరి మరియు ఏప్రిల్ డిఏలుపై నేటికి ఉత్తర్వులు ఇవ్వకపోవడం, పిఆర్‌సి ఎరియర్స్ ఇప్పటికీ చెల్లించక పోవడంతో పాటు కనీసం జీతాలు, పెన్షన్లు కూడా ప్రతి నెల సకాలంలో కాలంలో ఇచ్చే పరిస్థితి లేనందున ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఏపీ జెఏసీ అమరావతి నాయుకులు సీఎస్‌ను కోరారు. డిఏ బకాయిలు ప్రభుత్వం చెల్లించక పోగా, మాకు డిఏ ఎరియర్స్ చెల్లించినట్లే భావించి 2020-21, 2021-22 రెండు సంవత్సరాలలో వరుసగా మా నుండి ఇన్‌కంటాక్స్ వసూలు చేయడం బాధకరం అన్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు 01-04-2020 నుండి 31-12-2021 వరకు ఎన్‌క్యాష్‌మెంట్ ఎరన్డ్ లీవ్ (ఈఈఎల్) డిఫరెన్స్ అమౌంట్‌ను వెంటనే చెల్లించాలన్నారు. 11వ పిఆర్‌సి రికమండేషన్ ప్రకారం ఆయా కేడర్‌ల స్కేల్స్‌ను అనవాయితీ ప్రకారం అన్ని శాఖలకు వెంటనే పంపించాలి. ఇదే విషయాన్ని మంత్రుల కమిటీ సమావేశంలో కూడా తెలియ చేసినప్పటికి నేటికి ఏ ఒక్క శాఖకు కొత్త పిఆర్‌సి ప్రకారం వారి స్కేల్ పంపలేదు. కనుక తక్షణమే అన్నీ శాఖలకు పంపాలని కోరారు. అలవెన్స్‌లపై నేటికి ఎలాంటి ఉత్తర్వులు మంజూరు చేయనందున ఉద్యోగులు అవి కోల్పేయే పరిస్థితులు వచ్చాయన్నారు. ఉద్యోగుల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీ జెఏసీ అమరావతి నాయకులు బొప్పరాజు మరియు వైవీరావు కోరారు. సిఎస్‌ను కలిసిన వారిలో ఏపీ జేఏసి అమరావతి రాష్ట్ర కోశాధికారి వివి మురళీకృష్ణ నాయుడు, గుంటూరు జిల్లా చైర్మన్ కె.సంగీతరావు, లేబర్ ఆఫీసర్స్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కిషోర్ కుమార్, ఏపిఆర్‌ఎస్‌ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్‌వి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు ఆదర్శ ప్రాయుడు కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్

## - గ్రామ స్థాయి నుంచి కమ్యూనిస్టుల బలం పెరగాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్



నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు

**అనంతపురం, అక్టోబర్ 12 ప్రభాతవార్త బ్యూరో:** భారత స్వాతంత్ర్య సమరయోధుడు కమ్యునిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ భావితరాలకు ఆదర్శప్రాయుడని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. రాప్తాడు నియోజకవర్గం రూరల్ పరిధిలోని సమతాగ్రామం వద్ద కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ 34వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక నాయకులు నిర్వహించారు. రాప్తాడు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జావత్‌తోపాటు సీనియర్ నాయకులు ఎమ్.వి.రమణ, ప్రముఖ న్యాయవాది ఐదుకల్లు రవీంద్రనాథ్, విశాలాంధ్ర బుక్ హౌస్ మాజీ మేనేజర్ ఈశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. కామ్రేడ్ సదాశివన్ 50 ఏళ్ల క్రితం నడిపిన ఉద్యమ ఫలితంగానే అనంతలో పాతూరు రాణి నగర్ ఏర్పాటు జరిగిందని ఏకకాలంలో 500ల మందికి ఇళ్ల నివేధ పట్టాలు పంపిణీ చేయించారని గుర్తు చేశ్వారు. స్వాతంత్ర్య సమరయోధులు జాతిపిత మహాత్మాగాంధీ, పప్పూరు రామాచార్యులు, కల్లూరు సుబ్బారావు ప్రోద్బలంతో కామ్రేడ్ సదాశివన్ జాతీయోద్యమంలో పాల్గొన్నారన్నారు. ఉప్పు సత్యాగ్రహం సమయంలో పోలీసుల లాఠీలను సైతం లెక్క చేయకుండా బళ్ళారిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని జైలుకు సైతం వెళ్లారన్నారు. విజయవాడలో జరగనున్న సిపిఐ 24వ జాతీయ మహా సభలకు పార్టీ శ్రేణులు తరలి రావాలన్నారు. 13న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. 10వేల మంది రెడ్ షర్ట్ వాలెంటీర్లు కవాతు నిర్వహిస్తారని బహిరంగ సభకు లక్షలాది మంది హాజరు కానున్నారని తెలిపారు. ఈ నెల 14 నుంచి 18 వరకు జాతీయ మహా సభలు జరుగుతాయని దేశ విదేశాలు, ఇతర రాష్ట్రాల నుంచి వందల మంది కమ్యునిస్టు నేతలు హాజరు కాబోతున్నారన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమ్యునిస్టుల బలం పెరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు వైఎల్ రామాంజినేయులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వన్నారెడ ఇడ, రాప్తాడు నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎస్.నాగరాజు, శ్రీకాంత్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పద్మావతి, రాప్తాడు మండల కార్యదర్శిలు రమేష్, రవీంద్ర, నియోజకవర్గ నాయకులు చలపతి, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉమా మహేష్, వెంకట్‌నారాయణ, మండల నాయకులు శ్రీఖాములు, ఎర్రపోతన్న, జి.పి.ఓబులేస్, అక్కులప్ప, నరసింహులు, నల్లప్ప, ఆదెప్ప, పాండు, విజయ్, మౌలాలి, నారప్ప, రెడ్డప్ప, మహేంద్ర, సురేష్, అప్పిరెడ్డి, రవి, బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఆహార పంపిణీలో ప్రమాణాలు పాటించాలి

# ప్రతి చిన్నారికి పౌష్టికాహారం అందించాలి

## రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయప్రతాప్‌రెడ్డి



**ప్రభాతవార్త, విశాఖపట్నం:** జాతీయ ఆహార భద్రత చట్టాన్ని మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కెఎస్ విశ్వనాథన్‌తో కలిసి విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల సంబంధిత శాఖలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార కమిషనర్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగా పోషక విలువలు కలిగిన ఆహారం అందిస్తున్నామన్నారు. పేదలు, విద్యార్థులు, గర్భిణిలకు ఆహార భద్రత కింద అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రభుత్వం నిర్ధేశించిన ప్రమాణాల మేరకు అందాలని అన్నారు. ఈ విషయమై రెండు రోజులుగా విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, రేషన్ దుకాణాలు, ఎంఎల్ఎస్ గోదాములు తనిఖీ చేశామన్నారు. పిల్లల జ్ఞాపకశక్తి, ఆరోగ్యాన్ని మరింత పెంపొందించేందుకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఫోర్టిఫైడ్ రైస్ అందించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో ఈ బియ్యాన్ని అందిస్తున్నామని, త్వరలోనే రాష్ట్రమంతా సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం కల్పిస్తున్న హక్కును అందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. మొబైల్ రేషన్ వాహనాల ద్వారా అందిస్తున్న బియ్యంకు బదులుగా డబ్బు పంపిణీ వంటి అవకతవకలకు పాల్పడినట్టయితే సంబంధిత రేషన్ డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడీ కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ మాట్లాడుతూ ఆహారభద్రత చట్టం 2013 అమలుకు అధికారులు కృషి చేయాలని, కమిషన్ చైర్మన్ క్షేత్రస్థాయి తనిఖీలలో గుర్తించిన లోటుపాట్లను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే సరిచేసుకోవాలన్నారు. సమావేశంలో ఆహార కమిషన్ మెంబర్ కాంతారావు, స్టేట్ ఫుడ్ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ పి. సురేష్, విశాఖపట్నం డిఎస్ఓ సూర్యప్రకాష్‌రావు, అనకాపల్లి జిల్లా డిఎస్ఓ కెవిఎల్ ఎన్ ప్రసాద్, విశాఖ డీఈవో చంద్రకళ, అనకాపల్లి డీఈవో రామలింగేశ్వరరావు, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, పౌరసరఫరాల శాఖ డిఎం., విశాఖపట్నం ఐ. రాజేశ్వరి, డిఎం అనకాపల్లి శ్రీలత, ఈడీ బీసీ కార్పొరేషన్ శ్రీదేవి, ఎంఈఓ లు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను వీడని పక్షంలో ఉద్యమం ఉధృతం

## - రైల్వే మజ్దూర్ యూనియన్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** దీర్ఘకాలిక కార్మిక సమస్యల పరిష్కారం విషయంలో రైల్వే యాజమాన్యం అవలంభిస్తున్న నిర్లక్ష్యవ వ్యతిరేక ధోరణిని వీడని పక్షంలో రైల్వే కార్మిక ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య ఇచ్చినపిలుపు మేరకు బుధవారం దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ గుంతకల్లు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయం ఎదుట ఉపవాస దీక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ డివిజనల్ అధ్యక్ష, కార్యదర్శిలు సుదర్శనరాజు, విజయ్‌కుమార్, కోశాధికారి శ్రీనివాస్‌శర్మ, సహాయ కార్యదర్శిలు మస్తాన్‌వలీ, గౌస్, బాషా తదితరులు మాట్లాడుతూ.. నూతన పెన్షన్ పథకాన్ని తక్షణం రద్దు చేసి, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కోవిడ్-19 ని ఆసరా చేసుకుని స్తంభింపజేసిన కరువు భత్యాన్ని చెల్లించాలని, గుర్తింపు కలిగిన కార్మిక సంఘాల సమ్మతితో సెల్యూట్ విధానాన్ని ఖరారు చేయాలని, భద్రతా విభాగాలలో ఖాళీగా ఉన్న పోస్టలను భర్తీ చేయాలని, అలాగే డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై కారుణ్య నియామకాలు భర్తీ, ఇంటర్ రైల్వే రిక్వెస్ట్ బదిలీలు వంటి తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, యూనియన్ మహిళా ప్రతినిధులు అశ్విని, డివిజన్ పరిధిలోని అన్ని బ్రాంచిలో నుంచి అధిక సంఖ్యలో రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సభను ఉద్దేశించి మాట్లాడుతున్న యూనియన్ అధ్యక్ష కార్యదర్శిలు సుదర్శన రాజు, విజయ్‌కుమార్‌లు

## టిడిపి మీడియా కో-ఆర్డినేటర్ నరేంద్ర అరెస్టును ఖండించిన పార్టీ అధినేత చంద్రబాబు

**మంగళగిరి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ మీడియా కో-ఆర్డినేటర్ దారపనేని నరేంద్రను సిఐడి పోలీసులు అరెస్టు చేయడాన్ని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు.కోర్టు ఎన్నిసార్లు చీవాట్లు పెట్టినా సిఐడి పోలీసుల తీరు మారడంలేదని చంద్రబాబు మండిపడ్డారు.ఇదే కేసులో జర్నలిస్టు అంకబాబు అరెస్టును కోర్టు తప్పుపట్టిన విషయాన్ని చంద్రబాబు గుర్తుచేశారు.పార్టీ కార్యాలయంలో పనిచేసే వారిని అరెస్టు చేసి భయపెట్టాలనే సీఎం జగన్ వైఖరిని ఖండించారు.ఇటువంటి కేసుల్లో 41 ఏ నోటీసు ఇవ్వాలని నిబంధనలు స్పష్టంగా చెపుతున్నా...పోలీసులు అందుకు భిన్నంగా వ్యవహరించడంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు.



తనభర్తను సిఐడివారు అన్యాయంగా అరెస్టుచేశారంటూ మీడియాకు వివరిస్తున్న నరేంద్ర భార్య

నోటీసులు ఇవ్వకుండా రాత్రిపూట చేస్తున్న అరెస్టులు కోర్టులో నిలబడవని చంద్రబాబు అన్నారు.అక్రమ అరెస్టులపై పోలీసులను కోర్టు షోకాజ్ అడిగినా వారి తీరు మారకపోవడాన్ని తప్పుపట్టారు.దీనికి అధికారులు తగిన మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు.
వెంటనే పార్టీ నేత నరేంద్రను విడుదల చేయాలని పార్టీ అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు.పార్టీ మీడియా కో-ఆర్డినేటర్ నరేంద్ర అరెస్టుపై డిజిపికి లేఖ రాసిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు.

## రైతులను ముంచిన నకిలీ వరి విత్తనాలు

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ వరి విత్తనాలు పలువురు రైతులను నిండాముంచాయి. రాష్ట్రంలోని వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం తదితర జిల్లాల్లో నకిలీ వరి విత్తనాలతో పంటలు దెబ్బతిని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎంటియు రకానికి చెందిన వరి విత్తనాలు పలుజిల్లాల్లో సాగు చేయగా, ఇప్పుడు అవి దిగుబడి రావడంలేదని పలువురు రైతులు వాపోతున్నారు. ఈవిధంగానే వరంగల్ జిల్లా డోర్నకల్ మండలంలోని పలువురు రైతులు ఎంటియు 1156రకం వరి విత్తనాలను సాగు చేయగా అవి దిగుబడి రావడం లేదని రైతులు గుర్తించారు. 20 మంది రైతులు 50ఎకరాల్లో ఈరకం వరి విత్తనాలు సాగుచేసి నష్టపోయినట్లు కన్నీటి పర్యాంతమవుతున్నారు. ఇప్పటివరకూ ఎకరానికి 25వేల రూపాయల పెట్టుబడి పెట్టారు. వరి పిలక దశకు రావడంతో కంకులు రాకుండా పోయాయి. ఈ నేపథ్యంలో ఎకరానికి 10బస్తాలు కూడా ధాన్యం అయ్యే పరిస్థితి లేకుండాపోయిందని పలువురు రైతులు చెబుతున్నారు.

## లంపి స్కిన్‌తో 19 పశువులు మృతి

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణలో పశువులకు లంపి స్కిన్ వ్యాపించడంతో 19 పశువులు మృతి చెందాయి.రాష్ట్రంలోని 5 జిల్లాల్లో ఈ పశువులుచనిపోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా 537 గ్రామాల్లోకి లంపి స్కిన్ వైరస్ వ్యాపించినట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ మొత్తంగా 4,564 లంపిస్కిన్ వైరస్ కేసులు నమోదు కాగా, వీటికి సంబంధించి 288 పరీక్షలు నిర్వహించగా, 46 కేసులు పాజిటివ్‌గా తేలాయి. వీటిలో భువనగిరి జిల్లాలో 8కేసులు, నాగర్‌కర్నూల్లో 6, గద్వాలలో 3, నల్గొండలో 1 కేసు,జనగామ జిల్లాలో 1 కేసు నిర్ధారణ అయింది. మరోవైపు స్కిన్ వైరస్‌ను ఎదుర్కొనేందుకు 3.90 లక్షల గోట్‌పాక్స్ వ్యాక్సిన్‌ను పశువులకు వేశారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను సమర్ధవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో టీఎస్‌పీఎస్సీ చైర్మన్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షను సమర్ధవంతంగా నిర్వహించడానికి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) అన్ని చర్యలు తీసుకుంటోంది. ఈ నెల 16న నిర్వహించనున్న ప్రిలిమినరీ పరీక్ష నేపథ్యంలో మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలతో కలిసి టీఎస్‌పీఎస్సీ చైర్మన్ బి జనార్దన్‌రెడ్డి టెలికాన్ఫరెన్స్ నిర్వహించగా బుధవారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతోపాటు రాష్ట్రంలో ప్రిలిమినరీ పరీక్షను నిర్వహిస్తున్న 1019 పరీక్షా కేంద్రాల చీఫ్‌సూపరింటెండెంట్లతో టీఎస్‌పీఎస్సీ చైర్మన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. టీఎస్‌పీఎస్సీ చేపట్టే నియామకాల్లో గ్రూప్-1నియామకాలు ఎంతో ప్రతిష్ఠాత్మకమైనవన్నారు. ఇందుకు సంబంధించిన నియామకాల్లో భాగంగా ఈ నెల 16న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను రాష్ట్రవ్యాప్తంగా 1019 కేంద్రాల్లో నిర్వహిస్తున్నందున అధికారులు ఎటువంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ ఆదేశించారు. పరీక్షకు ముందు చేపట్టాల్సిన పనులతోపాటు పరీక్ష నిర్వహణ రోజు ఎలాంటి చర్యలు తీసుకోవాలి.. పరీక్ష ముగిసిన అనంతరం చేపట్టవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతోపాటు రెవెన్యూ అధికారులకు సూచించారు. కమిషనర్ కార్యదర్శి అనిత రామచంద్రన్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడుతూ వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషన్ సభ్యులు రమావత్ ధన్‌సింగ్, కారం రవీందర్‌రెడ్డి, ప్రొఫెసర్ బి లింగారెడ్డి, కోట్ల అరుణ కుమారి, సుమిత్ర ఆనంద్ తనోబా, డాక్టర్ ఆరవెల్లి చంద్రశేఖరరావు, ఆర్ సత్యనారాయణ పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ యతిరాజులు, వర్రె వెంకటేశ్వర్లు, దుశ్శర్ల సత్యనారాయణ తదితరులు

## సమాచార హక్కు చట్టం సామాన్యుల చేతిలో వజ్రాయుధం

### అవగాహన సదస్సులో వక్తలు

**హైదరాబాద్, అక్టోబరు 12,ప్రభాతవార్త:** సమాచార హక్కుచట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం సమాచార హక్కుచట్టం ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో అవగాహన సదస్సును నిర్వహించారు. దీనికి హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గుండగుర్తి యతిరాజులు, ఆర్టీఐ మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఐఏఎస్ దాసరి శ్రీనివాసులు, జలసాధన సమితి అధ్యక్షులు దుశ్శర్ల సత్యనారాయణ తదితరులు హాజరై సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యతను వివరించారు. ఈసందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని అది అధికారులను సామాన్యుడికి మధ్య వారధిగా పనిచేస్తుందన్నారు. ఈచట్టం వచ్చిన తర్వాత సమాచార సేకరణతోపాటు అధికారుల అలసత్వాన్ని నిరోధించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు పూర్తిస్థాయిలో ఈచట్టాన్ని వినియోగించుకున్నట్లయితే అవినీతి రహిత పాలన అందించిన వారవుతామన్నారు. ఈకార్యక్రమంలో రమణ కోదండ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తు గడువు 28 వరకు పెంపు

### ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్‌లో ఈ విద్యాసంవత్సరంలో 8వ తరగతి చదివే విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ ఎగ్జామినేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచినట్లు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఎకృష్ణారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కాలర్‌షిప్ కోసం ఈ నెల 28 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అవకాశం కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## జోడో యాత్రకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు: ఎస్పీ

**డి.హిరేహాళ్ అక్టోబరు 12 ప్రభాతవార్త:** జాతీయ రైతు సేవా విభాగం అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జాతీయనేత రాహుల్‌గాంధీ చేపట్టిన కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర ఈ నెల 14న ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లాలో కర్నాటక సరిహద్దుననున్న డి.హిరేహాళ్ మండలంకు చేరుకోనుంది. ఈ నేపథ్యంలో బుధవార ం జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి కర్నాటక బళ్ళారి జిల్లా సిఆర్‌పిఎఫ్ ఎస్పీ అరవింద్‌ఆనంద్, అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. విశ్వనాథయ్య, అడిషినల్ ఎస్పీ ఇ.నాంగేంద్రుడు, కల్యాణదుర్గం ఇన్‌ఛార్జ్ డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి, కల్యాణదుర్గం రెవెన్యూ డివిజినల్ అధికారి నిశాంత్‌రెడ్డిలతో కలిసి డ్రి.హిరేహాళ్ పోలీస్‌స్టేషన్లో భద్రతా ఏర్పాట్లుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ ఆయన భద్రతకు ఎలాంటి దోకాలేకుండా జెడ్‌ప్లస్, సిఆర్‌పిఎఫ్, ఆలిండియా ఈఎస్ఎల్ పరిధిలోనున్న విఐపీలకు సరిపడే విదంగా బందోబస్తు ఏర్పాటు చేయువిషయమై ఇరు రాష్ట్రాల అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లా పోలీసులే కాకుండా శ్రీ సత్యసాయి జిల్లా ప్రత్యేక పోలీసులు బలగాలు, ఆర్మీరిజర్వ్డ్ పోలీసులతో ఈ విఐపీలకు పటిష్టమైన బందోబస్తు కోసం ఒక ఎస్పీ, నలుగురు డీఎస్పీలు, సిఐలు, ఎస్.ఐ.లతో కలిపి దాదాపు 600ల మందిని నియమించడమైనదని ఎస్పీ తెలిపారు. చిత్రదుర్గం జిల్లా రాంపుర నుండి అనంతపురం జిల్లా డి.హిరేహాళ్ మీదుగా 12 కిలోమీటర్ల పాదయాత్ర అనంతరం తిరిగి సరహద్దున ఉన్న బళ్ళారి జిల్లాలోకి ఈ జోడో పాదయాత్ర చేరుకుంటుందని అక్కడిదాకా ఈ పాదయాత్రకు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లులో బాగంగా ఈ చర్యలు చేపట్టడం జరిగిందని ఎస్పీ చెప్పారు. పబ్లిక్‌కు ఇబ్బంది కలుగకుండ ప్రత్యేక ఏర్పాట్లు, వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని, ఎమర్జెన్సీకి తీసుకోవాల్సిన జాగ్రత్తులు, అత్యవసర వాహనాలు 108 లాంటివి కూడా ఏర్పాటుచేసామని, అక్కడక్కడ అత్యవసర డైవర్షన్ రహదారుల సౌకర్యం కల్పించడం జరిగిందని ఎస్పీ చెప్పారు. విలేకరుల సమావేశం అనంతరం కర్నాటక చిత్రదుర్గం జిల్లా సరిహద్దు నుండి బళ్ళారి జిల్లా సరిహద్దు వరకు ఆంధ్రప్రదేశ్‌లోని 12 కిలోమీటర్ల రహదారిని ఆయా శాఖల అధికారులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఫైర్ సి.ఐ. జిల్లా ఎపిడమిక్ సెల్ అధికారి ఆదినారాయణ, డి.హిరేహాళ్ ఎస్.ఐ.రామకృష్ణారెడ్డి, వైద్యాధికారి శ్రవణ్‌కుమార్, ఏపిఎస్‌పిడిసిఎల్ ఏఈ హనుమంతరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు దాదాగాంధీ, అనంతపురం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.



భద్రతా ఏర్పాట్ల సమావేశంలో ఎస్పీ కాగినెల్లి పక్కీరప్ప

## ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తు గడువు 28 వరకు పెంపు

### ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్‌లో ఈ విద్యాసంవత్సరంలో 8వ తరగతి చదివే విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ ఎగ్జామినేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచినట్లు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఎకృష్ణారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కల్మషంలేని మహోన్నత వ్యక్తి మహమూద్ అలీ : పోచారం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 12 ప్రభాతవార్త :** తాను ఎంత ఎదిగినా ఒదిగివుంటే గొప్ప మనస్తత్వం, మనస్సులో ఎలాంటి కల్మషంలేని మహోన్నతవ్యక్తి మహ్మూద్‌అలీ అని, తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర హోంశాఖమంత్రి మహ్మూద్‌అలీకి మహాత్మాగాంధీ శాంతిస్ఫూర్తి పురస్కారమందించడం ఎంతో సబబుగా ఉందని యావత్ తెలంగాణ రాష్ట్రప్రజలు గర్వించదగ్గ మహోన్నతమైనదని స్పష్టం చేస్తూ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జాతిపిత పూజ్య బాపూజీ కన్నకలలు నిజంచేసేందుకు గాంధీజీ సత్యధర్మ శాంతి అహింస మార్గాలలో పయనిస్తూ తెలంగాణ శాంతి భద్రతలను కాపాడుతూ తెలంగాణ రాష్ట్రానికి మణికిరీటంగా వెలుగొందుతున్న అజా తశత్రువు, స్నేహశీలి రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి మహ్మద్ మహ్మూద్ అలీని శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్, తిరుమల బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధానమందిరంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ శాసనసభ తొలిసభాపతి సిరికొండ మధుసూదనాచారి సభాధ్యక్షతన బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ శాసనసభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి విశిష్ట అతిథులు కోలేటి దామోదర్‌గుప్తా, సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండి బండారు సుబ్బారావు, శృతిలయ ఛైర్మన్ డా. బి.భీమ్‌రెడ్డి, తిరుమల బ్యాంక్ ఛైర్మన్ నంగునూరి చంద్రశేఖర్, శిరోమణి వంశీరామరాజు, వసీముల్లాఖాన్, ఎంఎ రహీమ్, సీనియర్ పాత్రికేయుడు మహ్మద్‌రఫీ, డా. కుసుమ భోగరాజు, ఎం.శివకుమార్, ప్రముఖ గాయని, శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని తదితరులతో కలిసి రాష్ట్ర హోంమంత్రి మహ్మూద్ అలీని ఘనంగా సత్కరించి మహాత్మాగాంధీ శాంతి స్ఫూర్తి పురస్కారం ప్రదానం చేశారు. అనంతరం సీల్‌వెల్ సినీసుస్వరాలు 2సంవత్స రాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా పది రోజుల్లో 100 నవరసగీతాలను రికార్డు చేయించి వివిధసంస్థల ద్వారా 11 ప్రపంచరికార్డులు సాధిం చిన సోమ విజయప్రకాష్‌కు శృతిలయ సీల్‌వెల్ సంస్థలు ప్రత్యేక అభినందన సత్కారం గావించి కళాసేవా ప్రపూర్ణ బిరుదు ప్రదానం చేశారు.



మహాత్మాగాంధీ శాంతిస్ఫూర్తి పురస్కారంతో మహ్మూద్‌అలీని సత్కరిస్తున్న శ్రీనివాసరెడ్డి, మధుసూదనాచారి, బండారు సుబ్బారావు, ఆమని, దామోదర్ గుప్తా, మహ్మద్‌రఫీ, భీంరెడ్డి తదితర అతిథులు

ముందుగా సీల్‌వెల్ బండారు సుబ్బారావు స్వాగతోపన్యాసంలో పురస్కారాల నేపథ్యాన్ని వివ రించారు.
మహ్మూద్‌అలీ మాట్లాడుతూ తన స్పందనలో తెలంగాణ మహాత్మ సిఎం కెసిఆర్ అని, ఆయన శిష్యుడైన నేను అహింసామార్గంలో శాంతియుతంగా పోరాడి భారతదేశానికి స్వాతం త్ర్యం తీసుకొచ్చిన భారత జాతిపిత మహాత్మా గాంధీ శాంతి స్ఫూర్తి పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని, అందించిన సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.
జీవితాంతం మహాత్మా గాంధీ ఆశయాలకు, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తానని వాగ్దానం చేశారు.

## భారత్ జోడోయాత్రపై కామెంట్ చేసే స్థాయి మంత్రి కెటిఆర్‌కు లేదు

### ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్రపై కామెంట్ చేసే స్థాయి మంత్రి కెటిఆర్‌కు లేదని ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లోఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెటిఆర్‌కు, టిఆర్ఎస్ నేతలకు పదవులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ బిక్ష అన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు దేశ వ్యాప్తంగా అనూహ్య స్పందన వస్తుం దన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర భారత్ దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోతుంది. ఈనెల 24న తెలంగాణలో భారత జోడో యాత్ర ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ నుంచి రంగారెడ్డి జిల్లా శంషాబాద్, షాద్‌నగర్, జోగిపేట, మద్నూర్ మీదుగా మహారాష్ట్రలోకి ఎంట్రీ అవుతుందన్నారు. తెలంగాణలో 13 నుంచి 15 రోజులు పాటు 330 నుంచి 350కిలోమీటర్ల మేర సాగుతుం దన్నారు. రాహుల్‌యాత్రకు భారీ స్పందన ఉంటుందన్నారు. ప్రజలంతా యాత్రకోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఏఐసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణుగోపాల్, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్ తెలంగాణలో భారత్ జోడో యాత్రపై గాంధీభవన్‌లో గురువారం సమీక్షి స్తారన్నారు.



## పోచారం, గత్తా రాజ్యాంగ పదవుల్లో ఉంటూ టిఆర్ఎస్‌కు కొమ్ముకాస్తున్నారు

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి టిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని చెప్పడం బాధకరం అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గుత్తా రాజ్యాంగపరమైన పదవిలో ఉన్న విషయాన్ని మరిచిపోయారా అంటూ ప్రశ్నించారు. గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రచారం చేయాలంటే ముందు చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లోకసభ, రాజ్యసభ చైర్మన్ పదవులు, శాసనసభ స్పీకర్ పదవులు, గవర్నర్ పదవులు రాజ్యాంగ పరమైన పదవులుఅన్నారు. పార్టీ సభ్యత్వాలకు రాజీనామా చేసిన తరువాత ఈ పదవులు చేపడతారు అన్నారు. అలాంటి రాజ్యాంగ పదవుల్లో కూర్చుని ఒక పార్టీకికొమ్ముకాయడం ఏమిటన్నారు. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎంపికయ్యే ముందు పార్టీకి రాజీనామా చేశారన్నారు. కానీ రాష్ట్రంలో టిఆర్ఎస్, బిజెపి పాలన వచ్చిన తరువాత రాజ్యాంగ పదవులకు విలువ లేకుండా పోయిందన్నారు. పోచారం, గుత్తా రాజ్యాంగ పదవుల్లో ఉంటూ టిఆర్ఎస్‌కు కొమ్ముకాస్తున్నారన్నారు. రాజ్యాంగ పదవుల విలువలు కాపాడాలని, వెంటనే గుత్తా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి రాంచంద్రారెడ్డిలు పాల్గొన్నారు.

## నిజాం షుగర్స్ తక్షణమే తెరవాలి, పసుపు బోర్డును ఏర్పాటు చేయాలి

### తెలంగాణ రైతు వేదిక అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని టిపిసిసి సెక్రటరీ, రైతు ఐక్యవేదిక అధ్యక్షులు శేర్‌నర్సా రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు,ప్రజాప్రతినిధులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకునివెళ్లి వాటి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా ఉద్యమ కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో మూసివేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని వెంటనే పునరుద్ధరణ చేయాలని, పసుపు బోర్డును ఏర్పాటుచేసి, పసుపు పంటను కేంద్ర మద్దతు ధరల జాబితాలో చేర్చి రూ.15వేల రూపాయల మద్దతు ధరను కల్పిం చాలని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ అమలు చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో అకాల వర్షాల కారణంగా పంటలను నష్టపోయిన రైతులందరికి వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు.

## చెరువులోకి దూకి విద్యార్థి ఆత్మహత్య

**హైదరాబాద్(దుండిగల్), అక్టోబర్12 ప్రభాతవార్త:** తల్లిదండ్రులు మందలించారని మనస్థాపానికి గురై ఓ కుమారుడు చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కండ్లకోయ మల్లన్న కాలనీకి చెందిన బాలమాశన్న, అరుణల కుమారుడు ప్రభాజన్(21) బీటెక్ ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నాడు. గత కొంతకాలంగా ప్రభాజన్ రాత్రి వేళలో చాలా లేటుగా ఇంటికి రావడం, ఉదయం పొద్దపోయిన తరువాత లేవడం గమనించిన తల్లిదండ్రులు పద్దతి మార్చుకొని బద్దిగా ఉండాలని మందలించారు. తల్లిదండ్రులు తిట్టారని కోపంతో తన ద్విచక్రవాహనంపై బయటకు వెళ్ళి తిరిగిరాలేదు. ప్రభాజన్‌కు తల్లిదండ్రులు పలు మార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో కోపం తగ్గాక ఇంటికి తిరిగి వస్తాడని తల్లిదండ్రులు భావించారు. అర్ధరాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో బంధువులు, చుట్టపక్కల గాలించినా ఫలితం లభించలేదు. తమ కుమారుడు కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం ఉదయం దుండిగల్ చెరువు సమీపంలో బైకు, చెప్పులు గమనించిన పోలీసులు ప్రభాజన్ తల్లిదండ్రులకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకొని ఆ వస్తువులు తమ కుమారుడివేనని నిర్ధారించారు. వెంటనే పోలీసులు ఈతగాళ్ళ సహాయంతో చెరువులో గాలించగా ప్రభాజన్ మృతదేహంలభించింది. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## కరీంనగర్‌లోనూ నుమాయిష్!

### హైదరాబాద్ తరహాలో నిర్వహణకు సన్నాహాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్12:** తెలంగాణతో పాటు యావత్ దేశంలో పేరెన్నికగన్న హైదరాబాద్ నుమాయిష్ కరీంనగర్‌లో తొలి సారిగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. బుధవారం ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు, రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్,రాష్ట్ర ప్రణాళికా బోర్డ్ వైస్ చైర్మన్‌బోయినపల్లి వినోద్‌కుమార్ మినిస్టర్ క్వార్టర్స్‌లో కలిసి నుమాయిష్ ఏర్పాటుపై చర్చించారు. చరిత్రలో తొలిసారిగా హైదరాబాద్ వెలుపల ఈ ఎగ్జిబిషన్‌ను కరీంనగర్‌లో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. తీగల వంతెన,మానేరు రివర్ ఫ్రంట్, ఐటీ టవర్స్ వంటి అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కరీంనగర్‌లో నిర్వహించాలని గతంలో నుమాయిష్ సభ్యులను మంత్రి గంగుల కోరారు. ఈ మేరకు బుధవారం నుమాయిష్ సభ్యులు మంత్రిని,ప్రణాళిక బోర్డు వైఎస్ చైర్మన్ కలిసి కరీంనగర్‌లో ఎగ్జిబిషన్ నిర్వహణపై చర్చించారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ వైఎస్ ప్రెసిడెంట్ అశ్విన్ మార్గం, ఫార్మర్ వైఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభాశంకర్, సెక్రటరీ సాయినాథ్ దయాకర్,సభ్యులు వి.జయరాజ్ పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయం వద్ద ఎడతెగని వర్షాలతో ఘాట్‌రోడ్డు మూసివేత



ఆలయ ఇవోకు వీల్ చైర్‌లు బహుకరిస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులు దుర్గమ్మకు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను బుధవారం లెక్కింపు ప్రారంభించారు. మొదటి రోజు లెక్కింపుల్లో రూ.3,95,06,500/లు నగదుగా, 532 గ్రాములు బంగారం రూపకంగా, 13 కేజీల 680 గ్రాములు వెండి రూపకంగాను భక్తులు కానుకలుగా సమర్పించగా, రెండవ రోజు లెక్కింపుల్లో రు.1కోటి 96లక్షల 61వేల 317ల నగదుతో పాటు బంగారం 245 గ్రాములు, వెండి 8కేజీల 375 గ్రాములు వున్నట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ ధర్భముళ్ళ భ్రమరాంబ తెలిపారు. రక్షణాధికారుల సమక్షంలో హుండీల లెకి ్కంపును ఇఓ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ 13వ తేదీ కూడా హుండీ లెక్కింపులు జరుపుతామన్నారు. దేవస్థానానికి 4 వీల్‌ఛైర్ల విరాళం : విజయవాడకు చెందిన టాప్‌స్టార్స్ సంస్థకు చెందిన తాతినేని శ్రీనివాస్ దంపతులు ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబకు 4 వీల్ ఛైర్లను విరాళముగా అందచేశారు. వీరికి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనానంతరం, వేద పండితుల ఆశీర్వచనం, అమ్మవారి ప్రసాదము అందచేయడం జరిగినది. - ఎడతెగని వర్షాలవల్ల ఘాట్‌రోడ్డు మూసివేత : ఎడతెగని వర్షాలవల్ల ఘాట్‌రోడ్డులో రాళ్లు దొర్లిపడే అవకాశము ఉన్నందున, వర్షాభావం తగ్గిపోయే వరకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యగా ఘాట్‌రోడ్డును మూసివేస్తున్నట్లు ఇఓ డి భ్రమరాంబ తెలిపారు. అమ్మవారి దర్శనమునకు భక్తులు కనకదుర్గా నగర్ మార్గమును వినియోగించుకోవలసినదిగా ఈవో తెలిపారు.

## బంజారాహిల్స్‌లో రూ.2కోట్ల హవాలా సొమ్ము స్వాధీనం



**హైదరాబాద్, అక్టోబరు 12,ప్రభాతవార్త:** హైదరాబాద్ భారీలో మొత్తంలో హవాలా సొమ్ము పట్టుబడింది. బుధవారం ఉదయం టాస్క్‌ఫోర్స్ పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 12లో ఓవాహనంలో తరలిస్తున్న రూ.2కోట్ల నగదు బయటపడింది. డబ్బును తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అందుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు నగదును సీజ్ చేశారు.డబ్బుతోపాటు నింధితులను బంజారాహిల్స్ పోలీసులకు అప్పగించారు. డబ్బుతో పట్టుబడ్డ కారు గుజరాత్‌కు చెందిన వ్యాపారి వ్యాస్ నవీచంద్ర భోగిలాల్‌దిగా గుర్తించారు. మార్వేల్ మెడోస్ అపార్ట్‌మెంట్, రామ్‌కోఠివ అడ్రస్‌తో కారు రిజిస్ట్రర్ అయ్యినట్లు పోలీసులు చెప్పారు. నిందితులు బిజినెస్ నిమిత్తం ఈడబ్బును తీసుకెళ్తున్నట్లు చెప్పినా అందుకు తగ్గ సాక్ష్యాధారాలు చూకపోవడంతో నగదు స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నగరంతో గత 10రోజుల వ్యవధిలో భారీ మొత్తంలో హవాలా సొమ్మును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం పట్టుబడుతున్న నగదు మునుగోడు ఉప ఎన్నికకోసమే చేతులు మారుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈనేపథ్యంలో టాస్కు ఫోర్సు పోలీసులు మరింత నిఘా పెంచారు.

## ముగ్గురు ఉగ్రవాదులకు ఆరు రోజుల కస్టడీకి నాంపల్లి కోర్టు ఆదేశం

**హైదరాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** దసరా పండగ సందర్భంగా జంట నగరాలలో వరుస బాంబు పేలుళ్లకు కుట్ర పన్నిన కేసులో అరెస్టయిన జాహెద్, సమీయు ద్దీన్, మజాన్‌లను మరింతగా విచారించేందుకు ఆరు రోజుల పాటు పోలీసు కస్టడీకి ఇచ్చేందుకు నాంపల్లి కోర్టు ఆదేశించింది. ఈ ఉగ్రవాదులను పది రోజుల కస్టడీకి ఇవ్వాలని సిట్ పోలీసులు కోర్టులో గత సోమవారం నాడు పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. దీనిపై బుధవారం వాదనలు ముగిసిన తరువాత ముగ్గురు ఉగ్రవాదులను పది రోజులు కాకుండా ఆరు రోజుల కస్టడీ ఇచ్చేందుకు కోర్టు అంగీకరించింది. గురువారం నుంచి ఆరు రోజుల పాటు వీరి విచారణ జరగనుంది. అనంతరం తిరిగి వీరి ని చంచల్‌గూడ జైలుకు తరలించనున్నారు. కాగా ఈ ఉగ్రవాదులకు పాకిస్తాన్‌లో తలదాచుకున్న నలుగురు హైదరాబాద్ ఉగ్రవాదులతో పాటు ఆ దేశానికి చెందిన ఐఎ స్ఐ తీవ్రవాదులతో సంబంధాలున్నాయని, ఈ క్రమంలో ముగ్గురిని మరింతగా విచారించేంకు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరడం తెలిసిందే. తమ వినతికి కోర్టు అంగీకరించడంతో వీరిని విచారించి హైదరాబాద్‌లో ఉగ్ర కుట్ర కేసుల్లో మరిన్నివిషయాలు వెలికితీయాలని పోలీసులు భావిస్తున్నారు.

## పోడు భూములపై కమిటీ పేరుతో మరోసారి సిఎం మోసగిస్తున్నాడు

### మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** పోడు భూముల పరిష్కారం కోసం మరో కమిటీ అని సిఎం కెసిఆర్‌మోసం చేస్తున్నాడని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ధ్వజమెత్తారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈనెల 15వ తేదిన గాంధీభవన్‌లో పోడు భూములపై అన్ని పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. మునుగోడు ఎన్నిక, రాహుల్ టూర్ అయిపోయిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా బస్‌యాత్ర ఉంటుందన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు యాత్ర చేపడతామన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దున్నుకున్న వాడిని భూ యజమానిగా గుర్తించాలన్నారు. అటవీ భూములను సాగుచేసుకుంటున్న వారికి పట్టాలిచ్చి రైతు బంధుకల్పించాలన్నారు. సర్కార్ స్పందించకుంటే బస్‌యాత్రతో ఆగదని తరువాత ఛలో హైదరాబాద్ ఉంటుందన్నారు.

ఆట



## మన్కడింగ్ ఇకపై రనౌట్
# నిర్లక్ష్యంచూపిస్తే పెనాల్టీలు
## టి20 వరల్డ్‌కప్‌కు ఐసిసి రూల్స్

**కాన్‌బెర్రా:** ఆస్ట్రేలియాలో ఈనెల 16నుంచి టి20 ప్రపంచకప్ ప్రారంభం అవుతున్న తరునంలో ఐసిసి అన్ని జట్లకూ హెచ్చరికలుజారీచేసింది. క్రికెట్‌ప్లేయింగ్ నిబంధనల్లో ఇటీవల మార్పులుజరిపినట్లు గుర్తుచేసింది. మ్యాచ్‌లు ఆడే సమయంలో జట్లు ఆ రూల్స్‌ను గుర్తుంచుకోవాలనిసూచించింది. భారత మహిళాక్రికెటర్ దీప్తిశర్మ చేసిన మన్కడింగ్ వివాదమే ఇందుకు కారణం. రూల్స్‌కు అనుగునంగానే ఇంగ్లండ్ బ్యాటర్‌ను దీప్తి మన్కడింగ్ చేసినా క్రికెటర్లు అసహనం వ్యక్తంచేసారు. దీప్తికి ఐసిసితోపాటు భారత క్రికెటర్లుకూడా అండగానిలిచారు. మన్కడింగ్‌లో బౌలర్ బంతిని విసరకముందే నాన్‌స్ట్రైక్ ఎండ్‌లోని బ్యాటర్‌క్రీజును వదిలితే బ్యాటర్‌ను రనౌట్‌చేసేందుక బౌలర్‌కు అధికారం ఉంది. ఇదేమి రూల్స్ క్రీడాస్ఫూర్తికి విరుద్ధం కానేకాదని ఐసిసి స్పష్టంచేసింది. ఇప్పటివరకూ మన్కడింగ్‌గా పరిగణించిన ఈ ఔట్‌చేయడాన్ని ఇకపై రనౌట్‌గా పరిగణిస్తారు. బౌలింగ్‌టీమ్ కేటాయించిన సమయంలోపు నిర్ణీత ఓవర్లను పూర్తిచేయాలి. కానీ బౌలర్లతో చర్చలు, ఫీల్డింగ్ కూర్పుకోసం కెప్టెన్లు ఎక్కువసమయం తీసుకుంటున్నారు. దాంతో మ్యాచ్ టైమ్ వేస్ట్ అవుతోంది. ఈనేపథ్యంలో స్లో ఓవర్‌రేట్ తప్పిదాలకింద జరిమానాలు ఎక్కువయ్యాయి. కానీ జట్లు మారడంలేదు. దాంతోకొత్తరూల్ తెచ్చింది. మ్యాచ్‌ముగిసిన తర్వాత స్లోఓవర్‌రేట్ తప్పిదాన్ని గుర్తించి శిక్షవేసేవారు. ఇపుడు మ్యాచ్‌ని చివరి ఓవర్‌టైమ్‌కే టీమ్ స్లో ఓవర్‌రేట్ తప్పిదానికి పాల్పడినట్లు తేలితే 30 యార్డ్ సిర్కల్ వెలుపల లాస్ట్ ఓవర్‌లో ఒక ఫీల్డర్‌ను తగ్గిస్తారు. ఇది ఫీల్డింగ్ టీమ్‌కి చివరిలో ఇబ్బంది అవుతుంది. మ్యాచ్ ఏసమయంలో అయినా ఏపరిస్థితుల్లో అయినా కొత్తగా క్రీజులోకి వచ్చే బ్యాటర్‌స్ట్రైక్ తీసుకోవాలి. ఫీల్డర్ క్యాచ్‌పట్టకముందే నాన్‌స్ట్రైక్ ఎండ్‌లోని బ్యాటర్ స్ట్రైక్ ఎండ్ బ్యాటర్‌ని పిచ్‌మధ్యలోక్రాస్‌చేసినా సరే కొత్తగా వచ్చే బ్యాటరే స్ట్రైక్‌తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే ఫీల్డర్ అసందర్భంగా కదిలితే జరిమానా వేస్తారు. బంతినివిసిరేందుకు రన్నప్‌తో వస్తే మైదానంలో ఏఫీల్డర్‌కూడా కదలకూడదు. అలా కదిలినట్లు తేలితే ఫీల్డింగ్ టీమ్‌కు ఐదు పరుగుల పెనాల్టీ విధించి ఆ పరుగులు బ్యాటింగ్ టీమ్ స్కోరుకు కలుపుతారు. బ్యాటర్ ఏవైపునైనా షాట్ ఆడేందుకు బంతిరాకముందే ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తే దానికి తగినట్లుగా ఫీల్డర్ కదలవచ్చు. స్పిన్నర్ బౌలింగ్‌లో బ్యాటర్ స్వీప్ ఆడేందుకు ఆఫ్‌స్టంప్‌లైన్‌పై వెళితే అప్పుడు ఫైన్‌లెగ్‌లోని ఫీల్డర్‌కదిలే వెసులుబాటు ఉంటుంది. అంతే తప్ప అసందర్భంగా కదిలితేమాత్రం పెనాల్టీతప్పదు.

# ఆస్ట్రేలియా టి20 వరల్డ్‌కప్‌కు ముగ్గురుపేసర్లు!



**ముంబయి:** టి20 ప్రపంచకప్‌కు ముందు టీమిండియాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. గాయం కారణంగా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇప్పటికే మేజర్ టోర్నీకి దూరం కాగా రిజర్వు బౌలర్ దీపక్ చాహర్‌సైతం పొట్టిఫార్మాట్‌లో జరగనున్న ప్రపంచకప్‌కు దూరం అయ్యాడు. భారత్ దక్షిణాఫ్రికా మధ్య వన్డేసిరీస్‌కు ముందు చాహర్ గాయపడ్డాడు. దీనితో ఆతడిస్థానంలో వన్డేసిరీస్‌కు వాషింగ్టన్ సుందర్‌ను ఎంపికచేసారు. చాహర్ గాయపడటంతో ఆతనిస్థానంలో శార్దూల్‌ఠాకూర్‌ను రిజర్వు ఆటగాడిగా ఎంపికచేసారు. బుమ్రాస్థానంలో మహ్మద్‌సిరాజ్, మహ్మద్ షమీల్లో ఒకరుచోటు దక్కించుకోవచ్చని భావిస్తుండగా ఠాకూర్‌తోపాటు వారిద్దరూ గురువారం ఆస్ట్రేలియా బయలుదేరి వెళుతున్నారు. బుమ్రా స్థానంలో షమీని ఎంపిక చేయడం దాదాపుగా ఖాయమైందనిభావించారు. కొవిడ్‌కారణంగా షమీ ఆస్ట్రేలియాతో టి20 సిరీస్‌కు దూరం కాగా దక్షిణాఫ్రికాతో వన్డేసిరీస్‌లో అద్భుత ప్రనదర్శనతో ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా నిలిచిన హైదరాబాద్‌పేసర్ సిరాజ్ అనూహ్యంగా రేసులోకి వచ్చాడు. దీనితో వీరిద్దరిలో ఒకరిని టి20 ప్రపంచకప్‌కోసం ఎంపికచేయడం కష్టంగా మారింది. ఈనెల 23న పాకిస్థాన్‌తో పోటీపడటంద్వారా టీమిండియా తన టి20 ప్రపంచకప్ జర్నీని ప్రారంభిస్తోంది. అంతకుముందు వెస్టన్ ఆస్ట్రేలియాతో మరోప్రాక్టీస్‌మ్యాచ్‌తోపాటు న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో వామప్‌మ్యాచ్‌లు కూడా ఆడుతుంది.



## 11మందితో బౌలింగ్ చేయించిన జింబాబ్వే కెప్టెన్

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌ముంగిట బుమ్రా గాయపడటంతో ఆతని స్థానంలో ఎవరిని ఆడించాలో భారత్ మల్లగుల్లాలుపడుతుంటే టి20 ప్రపంచకప్ కు ముందు జింబాబ్వే జట్టు 11 మంది ఆటగాళ్లతో బౌలింగ్‌చేయించి అందరినీ విస్తుపోయేలాచేసింది. మంగళవారం శ్రీలంకతోజరిగిన వార్మప్‌మ్యాచ్‌లో జింబాబ్వే కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. అంతర్జాతీయ మ్యాచ్‌లకు భిన్నంగా ప్రాక్టీస్ మ్యాచ్‌లు సాగుతాయి. వార్మప్ మ్యాచ్‌ల్లో అవసరమైతే బెంచ్‌మీదున్న ఆటగాళ్లుసైతం బ్యాటింగ్ లేదా బౌలింగ్ చేయవచ్చు. ఈ వెసులుబాటును ఉపయోగించుకున్న ఇర్విన్ 11 మందితో బౌలింగ్‌చేయించాడు. శ్రీలంకతో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో జింబాబ్వే కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్, వికెట్‌కీపర్ రెజిస్ చకబవ, టోనీ మున్యోగ, క్లైవ్ మదండే మాత్రమే బౌలింగ్‌చేయలేదు.

మరోవైపు శ్రీలంక జట్టుమాత్రం తమ అత్యుత్తమ ఆటగాళ్లను వార్మప్‌మ్యాచ్‌లో ఆడించింది. 11మందితో బౌలింగ్‌చేయించినా శ్రీలంక బ్యాట్స్‌మాన్‌ను కట్టడిచేయడానికి జింబాబ్వే కష్టపడింది. అంతర్జాతీయ టి20ల్లో అత్యధికమందితో బౌలింగ్‌చేయించిన రికార్డు పపువాన్యూగునియా పేరిట ఉంది. 2019లో బెర్ముడాతోజరిగిన మ్యాచ్‌లో ఆజట్టు 9 మందితో బౌలర్లను ఉపయోగించింది. మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్‌లోజరిగిన ఈ వార్మప్‌మ్యాచ్‌లో శ్రీలంకజట్టు 20 ఓవర్లలో ఐదు వికెట్లనష్టానికి 188 పరుగులుచేసింది. ఆరుఫోర్లు, మూడు సిక్సులు బాదిన కుశాల్‌మెండిస్ 29 బంతుల్లోనే 54 పరుగులుచేయగా దసన్ షనక 16 నాటౌట్‌గా నిలిచింది. వనిందు హసరంగ 37 నాటౌట్‌గానిలిచాడు. జింబాబ్వేజట్టు గురువారం నమీబియాతోమరోప్రాక్టీస్‌మ్యాచ్ ఆడుతుంది. 17న ఐర్లాండ్‌తో తొలి క్వాలిఫయర్‌మ్యాచ్‌లో ఆఫ్రికన్‌జట్టు తలపడనుంది.

## వీసా సమస్యలతో ఇద్దరు పేసర్లు దూరం?



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాలోజరిగే టి20 ప్రపంచకప్‌కు టీమిండియాకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. గాయాలతో స్టార్‌పేసర్లు జస్‌ప్రీత్‌బుమ్రా, దీపక్‌చాహర్‌లు మెగా టోర్నీకి దూరం కాగా మహ్మద్‌షమీ రాణింపుపై సందేహాలున్నాయి. తాజాగా నెట్‌బౌలర్లుగా ఎంపికైన కశ్మీర్ డైనమైట్ ఉమ్రాన్ మాల్లిక్, కుల్దీప్‌సేన్‌కూడా జట్టుకు దూరం అయ్యారు. వీసా సమస్యలతో ఈ ఇద్దరు బౌలర్లు ఆస్ట్రేలియా విమానం మిస్సయ్యారు. అయితే వారు మళ్లీ వెళతారా లేదా అనేదానిపై స్పష్టతలేదు. ఇప్పటికే ముకేష్ చౌదరి, చేతన్ సకారియాలు నెట్‌బైలర్లుగా భారత జట్టుకు సేవలందిస్తున్నారు. దీపక్ చాహర్‌జట్టునుంచి వైదొలిగినట్లు బిసిసిఐ వెల్లడించింది. ఆతనిస్థానంలో స్పీడ్‌స్టర్ శార్దూల్‌ఠాకూర్‌ను ఎంపికచేసింది. శార్దూల్ త్వరలో విమానం ఎక్కుతాడు. ప్రస్తుతం పెర్త్‌లో ఉన్న జట్టును కలుస్తాడు. శార్దూల్‌తోపాటు వెటరన్‌సేస్‌బౌలర్ షమీకూడా ఆసీస్ వెళ్లడం ఖాయమే.

## ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ అదరహో!



**పెర్త్:** ఆస్ట్రేలియా ఇంగ్లండ్‌జట్లమధ్య జరిగిన రెండో టి20లో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ బౌండరీ లైన్‌వద్ద సూపర్‌మ్యాన్‌లా గాల్లోకి ఎగిరి తన జట్టుకు నాలుగు పరుగులు ఆదాచేసాడు. బెన్‌స్టోక్స్ విన్యాసం ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. సిక్సర్‌సేవ్‌చేయాలన్న స్టోక్స్ అంకితభావానికి నెటిజన్లు ఫిదాఅయ్యారు. వారెవా స్టోక్స్ అంటూ కితాబునిస్తున్నారు. స్టోక్స్‌పై ప్రశంసలతో సోషల్‌మీడియా హోరెత్తిపోతోంది. నేటితరం క్రికెటర్లలో అత్యుత్తమ ఆల్‌రౌండర్‌గా చెలామణి అవుతున్న బెన్‌స్టోక్స్ బ్యాటింగ్, బౌలింగ్‌లోనే కాకుండా పీల్డింగ్‌లోనూ తానే బెస్ట్ అని మరోసారి నిరూపించుకున్నాడు. ఈరోజు ఆసీస్‌తోజరిగిన మ్యాచ్‌లో బ్యాట్‌తోమెప్పించలేకపోయిన స్టోక్స్ 11 బంతుల్లో ఏడు పరుగులు, బౌలింగ్‌లో పది పరుగులకు 1 వికెట్ తీసి అదరగొట్టాడు. స్టోక్స్ ఫీల్డ్‌లో పాదరసంలా కదిలాడు. తానుచేసినపరుగులకంటే ఎక్కువగా సేవ్‌చేసాడు. శామ్‌కరన్‌వేసిన ఇన్నింగ్స్ 12వ ఓవర్‌లో మిచేల్‌మార్ష్‌భారీ షాట్ ఆడాడు. ఆ షాట్ తప్పక బౌండరీ ఆవల పడుతుందని బౌలర్‌తోపాటు అంతా ఫిక్స్ అయ్యారు. క్రీజులో ఉన్న బ్యాటర్లుసైతం ఇలాగే అనుకుని పరుగులుతీసారు. ఈలోపు బౌండరీలైన్‌వద్ద స్టోక్స్ పక్షిలా గాల్లోకి ఎగిరి రోప్‌బయటపడాల్సిన బంతిని లోపలికి నెట్టేసాడు. కళ్లుచెదిరే ఈ విన్యాసంచూసి గ్రౌండ్‌లోని వారంతా నోరెళ్లబెట్టారు.

## రక్తంచిందిన ఫుట్‌బాల్‌మ్యాచ్



**లండన్:** ఫుట్‌బాల్‌మ్యాచ్‌లో ఒక గోల్ ఆటగాడికి రక్తం కారేపరిస్థితి తీవ్రఉత్కంఠకు దారితీసింది. వార్సాలో జరుగుతున్న చాంపియన్‌లీగ్‌లో గ్రూప్ ఎఫ్‌లో రియల్‌మాడ్రిడ్, షాక్తర్ దొనేత్సక్‌లమధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. షాక్తర్‌జట్టు 1:0తో ఆధిక్యంలోనిలిచింది. మరో ఐదునిమిషాలు అదనపు టైమ్ ఇవ్వడంతో రియల్‌మాడ్రిడ్‌గోల్‌కొట్టడానికి ట్రైచేసింది. ఈక్రమంలో 95వ నిమిషంలో రియల్‌మాడ్రిడ్ డిఫెండర్ ఆంటోనియో రూడిగర్ హెడర్‌గోల్‌చేసాడు. అక్కడే ఊహించనిపరిణామం జరిగింది. బంతిని తలతో బలంగా కొట్టేక్రమంలో రూడిగర్ పైకి ఎగరగా అదేసమయంలో షాక్తర్ గోల్‌కీపర్ అనటోలీ ట్రూబిన్ అడ్డుకునే ప్రయత్నంచేసాడు. ఈ ప్రయత్నంలో ట్రూబిన్ తలబాగం రూడిగర్ నుదుటన గట్టిగా గుద్దుకుంది. అయితే అప్పటికే బంతి గోల్‌పోస్ట్‌లోకి వెళ్లిపోవడంతో రియల్‌మాడ్రిడ్ షాక్తర్ దొనేత్సక్‌మ్యాచ్‌డ్రాగాముగిసింది. క్వార్టర్స్‌కుచేరామన్న సంతోషంతో రియల్‌మాడ్రిడ్‌సంబరాల్లో ఉంటే జట్టు ఆటగాడు రూడిగర్ మాత్రం తలపగిలి రక్తం కళ్లచూసాడు. అలాగే ట్రూబిన్ తలకి కూడా బలంగానే తగిలింది. దీనితోగ్రౌండ్‌లోనే ఇద్దరూ కాసేపు పడుకున్నారు. తర్వాత రూడిగర్, ట్రూబిన్‌లను ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సచేసారు. ట్రూబిన్ తలచుట్టూ బ్యాండేజి వేసుకోగా రూడిగర్‌మొహానికి 20 కుట్లు పడే ప్రమాదం లేకపోలేదని వైద్యులుతెలిపారు.

# వాణిజ్యం

## డిసెంబర్‌లోనే ఐఫోన్ 5జి సాఫ్ట్‌వేర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** దేశీయ 5జి సేవలు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీలు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయాలనే ఒత్తిడి ఎక్కువైంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని గ్లోబల్ దిగ్గజం ఆపిల్ డిసెంబర్ నాటికి వినియోగదారులకు కావాల్సిన సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను అందించనున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇటీవల విడుదలైన ఐఫోన్ 14తో పాటు ఇప్పటికే ఉన్న అన్ని 5జి ఆపిల్ స్మార్ట్‌ఫోన్‌లకు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ అందించనున్నట్లు కంపెనీ పేర్కొంది. ప్రస్తుతం జరుగుతున్న 5జి సేవల నాణ్యత, పనితీరు ప్రయోగాలు పూర్తవగానే అప్‌డేట్ చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే బుధవారం ప్రభుత్వం టెలికం కంపెనీలతో పాటు మొబైల్ తయారీ కంపెనీలతో సమావేశం నిర్వహించింది. ఈసమావేశంలో 5జి సేవల కోసం అవసరమైన అప్‌డేట్‌లను వీలైనంత త్వరగా విడుదల చేయాలని



మొబైల్ తయారీ కంపెనీలను ప్రభుత్వం కోరింది. ఇప్పటి వరకు ఆపిల్‌కు చెందిన ఐఫోన్ 12, ఐఫోన్ 13, ఐఫోన్ 14 సిరీస్‌లు, ఐఫోన్ ఎస్ఇ ఫోన్‌లు 5జి సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఆపిల్ కంపెనీ ఈ ఫోన్‌లను ఎయిర్‌టెల్, జియో 5జి నెట్‌వర్క్ ద్వారా పరీక్షిస్తోంది. టెలికం కంపెనీలు 5జి సేవలను అధికారికంగా ప్రకటించినప్పటికీ, స్మార్ట్‌ఫోన్ తయారీదారులు దేశీయంగా అందుబాటులో ఉన్నటువంటి స్పెక్ట్రమ్ బ్యాండ్‌లలోని తమ పరికరాలు ఎలా పనిచేస్తున్నాయో పరీక్షించాల్సి ఉంటుంది. వినియోగదారులకు అందించే 5జి నెట్‌వర్క్ సేవల్లో ఎలాంటి అంతరాయాలు ఉండవని నిర్ధారించుకోవడానికి సాఫ్ట్‌వేర్‌లలో బగ్‌లను తనిఖీ చేయాల్సి ఉంటుంది. అనంతరం సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లో పరిష్కారాలను అందించాలి.

## తగ్గిన ఫేస్‌బుక్ ఫాలోయర్లు

**వాషింగ్టన్, అక్టోబరు 12:** ప్రముఖ సామాజిక మాధ్యమం ఫేస్‌బుక్‌లో ఏం జరుగుతోందో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. ఎన్నడూ లేని విధంగా పలువురు యూజర్లు లక్షలాది మంది ఫాలోయర్లను కోల్పోతున్నారు. సాక్షాత్తు ఫేస్‌బుక్ సిఇఒ ఏకంగా 1.19 కోట్ల ఫాలోయర్లను కోల్పోయారు. ప్రస్తుతం ఆయన ఫాలోయర్ల సంఖ్య 10 వేల కంటే దిగువకు పడిపోయింది. ప్రముఖ బంగ్లాదేశ్ రచయిత్రి తస్లీమా నస్రీన్ కూడా ఇదే అంశంపై ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది. ఫేక్‌బుక్ సృష్టించిన సునామీలో తనకు చెందిన దాదాపు 9 లక్షల మంది ఫాలోయర్లు కనుమరుగయ్యారని ఆమె అన్నారు. ఒడ్డున



కేవలం 9వేల మంది ఫాలోయర్లు మాత్రమే మిగిలి పోయారని వ్యాఖ్యానించారు. తనకు ఫేస్‌బుక్ కామెడీ అంటే ఇష్టమని అన్నారు. మరోవైపు ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా అధికార ప్రతినిధి దీనిపై స్పందిస్తూ, తమ ఫేస్‌బుక్ ప్రొఫైల్స్‌లో ఫాలోయర్లకు సంబంధించి కొందరు అస్థిరమైన కౌంట్‌ను చవిచూస్తున్నారని చెప్పారు. తాము ఈ సమస్యపై పని చేస్తున్నామని, త్వరలోనే పరిస్థితి సాధారణ స్థితికి వస్తుందని తెలిపారు. జరుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నామని అన్నారు.

## ఇంటెల్‌లో ఉద్యోగాల కోత



**ముంబై, అక్టోబరు 12:** ప్రముఖ సెమీ కండక్టర్ తయారీ సంస్థ ఇంటెల్ ఊహించని నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యాప్తంగా పర్సనల్ కంప్యూటర్ మార్కెట్ డిమాండ్ తగ్గడంతో ఆ సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగుల్ని విధుల నుంచి తొలగించనున్నట్లు తెలుస్తోంది. బ్లూం బెర్గ్ విడుదల చేసిన జులై రిపోర్ట్‌లో ఇంటెల్ మొత్తం ఉద్యోగులు 1,13,700 మంది పనిచేస్తున్నారు. అయితే తాజాగా పిసి మార్కెట్లో నెలకొన్న ఒడుదుడుకుల కారణంగా ఇంటెల్ 20శాతం మంది ఉద్యోగుల్ని తొలగించనున్నట్లు, వారిలో సేల్స్, మార్కెటింగ్ బృంద సభ్యులున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఉద్యోగుల తొలగింపుపై ఇంటెల్ నుంచి ఎలాంటి ప్రకటన రాకున్నా, జులై నెలలో ఆ సంస్థ ప్రకటించిన సేల్స్ గణాంకాలే కారణమని మార్కెట్‌నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ దశాబ్ద కాలంలో ఎన్నడూలేని విధంగా ప్రపంచ దేశాల ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్న ద్రవ్యోల్బణం, దీనికితోడు కొనుగోలు సామర్థ్యం తగ్గిపోవడం, స్కూల్స్ ఓపెన్ కావడం, ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోం నుంచి కార్యాలయాల నుంచి విధులు నిర్వహించడం వంటి ఇతర కారణాల వల్ల పిసిల వినియోగం తగ్గిపోయింది.

## టెలికం రంగంలోకి అదానీ..



**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** భారత కుబేరుడు గౌతమ్ అదానీ మరో రంగంలోకి అడుగు పెడుతున్నారు. దేశంలో పూర్తి స్థాయి టెలికం సర్వీసులు అందించేందుకు అదానీ గ్రూప్ లైసెన్స్ పొందినట్లు తెలుస్తోంది. ఈ సమాచారంతో జియో, ఎయిర్‌టెల్ కంపెనీల్లో వణుకు పుట్టిస్తోంది. గౌతమ్ అదానీ గ్రూప్ ఇటీవల నిర్వహించిన 5జి స్పెక్ట్రమ్ వేలంలో పాల్గొంది. అదానీ డేటా నెట్‌వర్క్‌లకు యుఎల్ మంజూరు అయిందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ సోమవారమే అనుమతి లభించినట్లు వెల్లడించాయి. అయితే జియో, ఎయిర్‌టెల్‌లకు పోటీగా తమ టెలికం నెట్‌వర్క్‌ను పరిచయం చేసే విషయంపై అదానీ గ్రూప్ ఇప్పటివరకూ ఎలాంటి ప్రకటన చేయకపోవడం విశేషం. తాము రిటైల్ టెలికం సేవలను అందించాలని భావించడం లేదని, తమ ప్రైవేట్ 5జి నెట్‌వర్క్‌ను సెటప్ చేయడానికి స్పెక్ట్రమ్‌ను కొనుగోలు చేసినట్లు ఇది వరకు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, రాజస్థాన్, తమిళనాడు, ముంబై వంటి ఆరు సర్కిళ్లలో మాత్రమే అదానీ డేటా నెట్‌వర్క్స్, భారత టెలికమ్యూనికేషన్స్ శాఖ నుంచి లైసెన్స్‌ను పొందిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. దాని వల్ల అదానీ కంపెనీ తన నెట్‌వర్క్‌లో సుదూర కాల్స్ చేయడంతో పాటు, ఇంటర్నెట్ సేవలను కూడా అందించడానికి అర్హత పొందింది. అదానీ డేటా నెట్‌వర్క్‌లు యుఎల్ లైసెన్స్ పొందినట్లు టెలికం అధికారి ఒకరు వెల్లడించారు. ఇటీవలి 5జి స్పెక్ట్రమ్ వేలంలో ఎడిఎన్ఎల్ 20 యేళ్లకుగాను 400 ఎంహెచ్‌జెడ్ స్పెక్ట్రమ్‌ను రూ.212 కోట్లకు కొనుగోలు చేసింది. వీటిని కమర్షియల్ యాక్టివిటీస్ కోసం వాడుకుంటామని కంపెనీ అంటోంది. ఇదే సమయంలో రిలయన్స్ జియో 22 సర్కిల్‌ల కోసం 700 ఎంహెచ్‌జెడ్ స్పెక్ట్రమ్‌ను కొనుగోలు చేసింది. ఎయిర్‌టెల్ 900 ఎంహెచ్‌జెడ్, 1800 ఎంహెచ్‌జెడ్, 2100 ఎంహెచ్‌జెడ్, 3300 ఎంహెచ్‌జెడ్, 26 జిహెచ్‌జెడ్ ఫ్రీక్వెన్సీలలో వేలంలో 19867.8 ఎంహెచ్‌జెడ్ స్పెక్ట్రమ్‌ను రూ.88,078 కోట్లకు కొనుగోలు చేసింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై అక్టోబరు 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. మాంద్యం అంచనాలు బలపడుతున్న నేపథ్యంలో చమురుకు గిరాకీ తగ్గవచ్చన్న అంచనాలతో బ్రెంట్ బ్యారెల్ క్రూడాయిల్ ధర 94డాలర్లకు దిగివచ్చింది. సెన్సెక్స్ ఉదయం 57,312.49 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 478.59 పాయింట్లు లాభపడి 57,625.91 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 140.05 పాయింట్లు పెరిగి 17,123.60 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఏసియన్ పెయింట్స్, డాక్టర్ రెడ్డీస్, భారతీఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్ కంపెనీ, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డి ఎఫ్‌సి, ఎల్అండ్‌టి వంటి షేర్లు పుంజుకున్నాయి. అపోలో మైక్రో సిస్టమ్స్ షేరు ధర ఇంట్రాడేలో 15శాతానికిపైగా పెరిగి 202.95 రూపాయల వద్ద యేడాది గరిష్టానికి చేరింది. భవిష్యత్తులో బలమైన వృద్ధి అంచనాల నేపథ్యంలోనే ఈ స్టాక్ పుంజుకుంది. చివరకు 12.96శాతం పెరిగి రూ.200 వద్ద ముగిసింది. ఐడిఎఫ్‌సి లిమిటెడ్, ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంకు షేర్లు ఇంట్రాడేలో ఐదుశాతానికి పైగాపుంజుకుంది. ఐడిఎఫ్‌సి రూ.76.35 వద్ద యేడాది గరిష్టానికి చేరింది. గత మూడు నెలల్లో ఈ స్టాక్ 45 శాతం పెరిగింది. మరోవైపు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు కూడా రూ.55.45 వద్ద యేడాది గరిష్టానికి చేరాయి.



## చైనా నుంచి తయారీ తరలింపుపై ఐఎంఎఫ్ హెచ్చరిక

**చైనా, అక్టోబరు 12:** చైనా నుంచి తయారీని ఇతర దేశాలకు కంపెనీలు తరలిస్తుండాన్ని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) తప్పుబట్టింది. అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలో చైనా ముఖ్యమైన దేశమని గుర్తుచేసింది. ఇందుకు ఎన్నో సానుకూల కారణాలున్నట్లు తెలిపింది. చైనా సామర్థ్యం, ఉత్పాదకతను తగ్గించే ప్రయత్నాలు ఏవైనా, మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఐఎంఎఫ్‌లో ఆసియా, పసిఫిక్ విభాగం డైరెక్టర్‌గా ఉన్న కృష్ణ శ్రీనివాసన్ పేర్కొన్నారు. చైనాలోని తమ తయారీ వసతులను అమెరికా, యూరప్ దేశాలు ఇతర దేశాలకు తరలిస్తుండడంపై ఎదురైన ప్రశ్నకు శ్రీనివాసన్ ఇలా స్పందించారు. వృద్ధికి వాణిజ్యం అన్నది పెద్ద చోదకం కావచ్చు. కానీ కొంతమంది ప్రజలు వెనకబడి ఉన్నారు. కనుక ప్రజలకు సంబంధించి విధానాల్లో ప్రతి ఒక్కరికీ విజయం అందేలా చేయడం ఎలా? అని ఆలోచించాలి అని సూచించారు. చైనా అనుసరిస్తున్న జీరో కొవిడ్-19 విధానం ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపించిందని శ్రీనివాసన్ చెప్పారు. ఈ విధానం నుంచి సురక్షితంగా బయటపడే మార్గాన్ని చైనా గుర్తించాల్సి ఉంటుందన్నారు. అప్పుడే చైనా ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగాన్ని సంతరించుకుంటుందన్నారు. కరోనా వచ్చిన తర్వాత 2020 నుంచి చైనాలో కఠిన లాక్‌డౌన్‌లు అమలు చేస్తుండడం విదితమే.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 124 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 146 |
| విత్ స్కిన్ | (with skin) | 212 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 241 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy. No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 ,Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14